Pubilshed from Tirupathi
PRGI NO : APTEL/25/A2316

# ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




| తిరుపతి TIRUPATHI | సంపుటి : 01 | సంచిక : 123 | మంగళవారం | జనవరి 13, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|---|
| | Vol.No : 01 | Issue No :123 | Tuesday | 13 JANUARY 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/- |

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



# కోడి రక్తాన్ని చల్లితే కేసుల్లో పెట్టారు..!

(రామమోహన రెడ్డి)

ఆచారాలు, సంప్రదాయాలు అంటే ఒక సమూహం లేదా సమాజం తరతరాలుగా పాటిస్తున్న జీవన విధానాలు, నమ్మకాలు, కర్మకాండలు, వేడుకలు, అలవాట్లు, ఇవి సంస్కృతిలో భాగం, తరచూ ఆధ్యాత్మికత, పూర్వీకుల వారసత్వంతో ముడిపడి ఉంటాయి, సామాజిక బంధాలను పెంచుతాయి. ఇవి ఒక ప్రాంతానికి, తెగకు, మతానికి ప్రత్యేకమైనవిగా ఉంటాయి, జీవితంలో క్రమశిక్షణ, అర్థాన్ని, ఐక్యతను తెస్తాయి. ఆచారంలో అపచారం అంటే, సంప్రదాయాలు, మర్యాదలు, లేదా పవిత్రమైన పద్ధతులు పాటించాల్సిన చోట వాటికి విరుద్ధంగా, అగౌరవంగా, లేదా తప్పుగా వ్యవహరించడం; ముఖ్యంగా దేవాలయాలు, పూజలు, దీక్షలు వంటి పవిత్ర స్థలాల్లో లేదా సందర్భాల్లో జరిగే తప్పులు, అక్రమాలు, అసభ్యకరమైన చేష్టలను సూచిస్తుంది. దీనివల్ల భక్తుల మనోభావాలు దెబ్బతింటాయి, పవిత్రతకు భంగం కలుగుతుంది.

- కోడికే కత్తులు కట్టి పొట్లాటకే దింపితే..
- బరికి లక్షల్లో పెట్టి బెట్టింగులు సిద్ధమువుతుంటే..



- జంతుబలి చట్టం అమలు జరిగి తీరుతుందా..
- హైకోర్టు ఆదేశాల ఆమలుకు అందరూ సహకరిస్తారా...
- ప్రజాప్రతినిధులే పరదాల చాటున పందేలు చూస్తుంటే..
- శాసనాలు చేసే వారే చెలగాటం అడుతుంటుంటే..
- ఇక జుల్లా అధికారులు ఈ జల్సాలు ఆపుతార..
- పోలీసులకు తెలియకుండానే కోడి పందేలా నిర్వహణ జరుగుతుందా...
- గోదావరి జిల్లాలలో జరిగే తంతు ఆపేదెవరు..
- కోడికి కత్తి ...కాసుల కక్కుర్తి కట్టడి చేసే దమ్ముందా...
- కోట్ల రూపాయల పందేరా లకు కళ్లెం వేసేవారున్నారా..
- పేరుకు సాంప్రదాయం.. జరిగేది చావు బ్రతుకుల ఆటలా..?
- కోడి పందాలపై కొరడా ఝులిపిస్తారా...!

2 లో..



## పిఎస్ఎల్వి-సి62 ప్రయోగంలో
# అంతరాయం

న్యూఢిల్లీ : పిఎస్ఎల్వి-సి62 ప్రయోగంలో అంతరాయం ఏర్పడినట్లు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) సోమవారం ప్రకటించింది. మొత్తం నాలుగు దశల ప్రయోగంలో.. మూడవ దశలో సమస్య తలెత్తినట్లు ఇస్రో చైర్మన్ డా.వి.నారాయణన్ తెలిపారు. డేటాను విశ్లేషిస్తున్నామని, వీలైనంత త్వరగా వివరాలు వెల్లడిస్తామని అన్నారు. శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి సోమవారం ఉదయం 10.18 గంటలకు పిఎస్ఎల్వి-సి62 రాకెట్ నింగిలోకి దూసుకువెళ్లింది. సి62 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది.

2 పేజీలో..




## సమాచార శాఖ కార్యాలయంలో ఘనంగా
# సంక్రాంతి సంబరాలు



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ : సంక్రాంతి పండుగ కుటుంబ సభ్యుల మధ్య ఆత్మీయత, అనురాగాలను పెంచి నూతనోత్సాహం తో ముందుకు సాగుతూ, వ్యక్తిగతంగా, వృత్తిపరంగా మరిన్ని విజయాలను సాధించాలని సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు ఎల్. స్వర్ణలత ఆకాంక్షించారు..సమాచార పౌర సంబంధాల శాఖ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎన్టీఆర్ పరిపాలనా భవనం రెండో అంతస్థు డైరెక్టరేట్ కార్యాలయంలో ఉద్యోగులు సాంప్రదాయ దుస్తులతో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు.

2 పేజీలో..



## 2026లోనూ ఉత్తమ ఫలితాలే
# సాధిద్దాం

### స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సుతో బెస్ట్ రిజల్ట్స్

- పెట్టుబడులకు అత్యుత్తమ గమ్యస్థానం ఏపీ
- 16 శాతం వృద్ధి రేటు లక్ష్యంగా కార్యాచరణ
- విద్యుత్ కొనుగోలు ధరను యూనిట్‌కు రూ.1.19 తగ్గించటం లక్ష్యం
- ఈ ఏడాదిలోనే ల్యాండ్ రికార్డుల పూర్తి ప్రక్షాళన
- వీబీ జీ రామ్‌జీ ఉపాధి హామీ సమర్ధ వినియోగంతో కమ్యూనిటీ ఆస్తుల పెరుగుదల
- గత పాలకులది తిరుమల పవిత్రను దెబ్బతీసే కుట్ర
- తిరుమలలో మద్యం బాటిళ్లు పెట్టి దుర్మార్గానికి పాల్పడ్డారు
- మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్లతో సమీక్షా సమావేశంలో సీఎం చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: సవాళ్లను అధిగమించి 2025లో సాధించిన ఫలితాలకు మించి ఈ ఏడాది అత్యుత్తమ ఫలితాలు సాధించేలా మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విధ్వంసమైన వ్యవస్థలను గాడిన పెట్టి సుపరిపాలన అందిస్తున్నామని అన్నారు.

2 లో

## కూటమి ప్రభుత్వం
# యువతను మోసం చేస్తోంది

### చంద్రబాబుపై జగన్ ఫైర్

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి : నేడు స్వామి వివేకానంద జయంతి. ఈ సందర్భంగా యువతనుద్దేశించి ఎక్స్ లో మాజీ సీఎం వైఎస్ జగన్ ఆసక్తికర పోస్ట్ పెట్టారు. యువతకు కూటమి ప్రభుత్వం ఏం చేసిందంటూ ఆయన ఫైర్ అయ్యారు. యువత లక్ష్యంతో, ఏకాగ్రతతో పనిచేస్తే దేశం బలపడుతుందని స్వామి వివేకానంద నమ్మారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఆయన ఇచ్చిన పిలుపును మనం స్మరిస్తున్నాం..



- మిగతా 2లో..

## వివాదాలు వద్దు..
# ఐక్యతే ముద్దు

### పరస్పర సహకారంతోనే ప్రగతి సాధ్యం

- పోలవరం-నల్లమల సాగర్ వల్ల ఎవరికీ నష్టం ఉండదు
- జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి: గోదావరి నదికి సంబంధించి ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన పోలవరం - నల్లమల సాగర్ ప్రాజెక్ట్ వల్ల ఎవరికీ నష్టం లేదని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మరోసారి స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు సిజేఐ సూచనల మేరకు ఈ ప్రతిపాదిత ప్రాజెక్టుకు సంబంధించి తెలంగాణ వేసిన పిటిషన్ ను వెనక్కి తీసుకున్న నేపథ్యంలో సోమవారం రామానాయుడు ఈ విషయమై స్పందించారు.



- మిగతా 2లో..



## శివరాత్రికి సిద్ధమా
# శ్రీకాళహస్తి?

- లోబావిలో మౌలిక వసతుల లేమిపై యాత్రికుల ఆగ్రహం
- మహా శివరాత్రి యాత్రికులకు లోబావి కష్టాలు

అభివృద్ధి కోరుతున్న స్థానికులు

### శ్రీకాళహస్తి ఆర్సి ఇంచార్జ్ పెరిమిడి రఘు

శివరాత్రి దగ్గరపడుతోంది. దేశ నలుమూలల నుంచి భక్తులు శ్రీకాళహస్తికి కదిలివస్తున్నారు. కుటుంబాలతో, చిన్నారులతో కలిసి వచ్చిన యాత్రికులౌ దర్శనం అనంతరం కొంతసేపు విశ్రాంతి తీసుకోవడానికి చేరేది లోబావి ప్రాంతమే. పిల్లలు ఆడుకుంటూ, పెద్దలు అన్నదానాల్లో పాల్గొంటూ, శివనామస్మరణతో సమయం గడపాల్సిన ఈ ప్రాంతరౌ ఇప్పుడు మాత్రం అసౌకర్యాల కథకు నిలయంగా మారిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.





### పూర్తి వివరాలకు వెళ్తే..

మహాశివరాత్రి సందర్భంగా వేలాదిగా తరలివచ్చే యాత్రికులు, స్థానికులు శ్రీకాళహస్తిలోని లోబావి ప్రాంతంలో పిల్లలతో సహా విశ్రాంతి తీసుకుంటూ, అన్నదానాలు నిర్వహిస్తూ సమయం గడుపుతుంటారు. అయితే ఇక్కడ ఏళ్ల తరబడి ఎటువంటి అభివృద్ధి పనులు జరగకపోవడంతో, పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా మారాయని యాత్రికులు, స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

- తరువాయి 2లో..

## సంపాదకీయం

# జల రాజకీయాలను తిప్పికొట్టాలి !

నదీజలాల విషయంలో ఇరు తెలుగు రాష్ట్రాలు సంయమనంతో ముందుకు సాగాల్సిన తరుణమిది. జల జగడాలు మంచిది కాదు. ఈ రగడతో ప్రజలను సెంటిమెట్‌తో ముంచాలని చూస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు. ఎందుకంటే నీళ్ల కోసమే తెలంగాణ పోరాటం సాగింది. ఇందులో అనుమానాలు లేవు. అందువల్ల నీటి కోసం ప్రతిపక్షాలు చేసే విమర్శలకు లోను కావద్దు. వారి రాజకీయాలకు బలి కావద్దు. ఎపిలో జగన్, తెలంగానలో బిఆర్‌ఎస్ జలజగడాలతో రాజకీయం చేయచూస్తున్నాయి. వీరి మాటలను తిప్పికొట్టాలి. సమస్యలను గుర్తించి పరిష్కరించుకోవాలి. ఇకపోతే తెలుగు రాష్ట్రాల సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు కూడా జలజగడాలకన్నా పరిష్కారాలే ముఖ్యమని అంటున్నారు. అందువల్ల వాటిని అనుసరించడమే శ్రేయస్కరం. వృధాగా పోతున్న జలాలను పరిరక్షించుకోవడంలో వ్యూహాత్మకంగా అడుగులు వేయాలి. నదీజలాలలను ఎంతగా ఒడిసిపడితే అంత మంచిది. ఎండిన బీళ్లను తడపాలి. నదుల్లో నీరంతరాయంగా నీరు పారేలా ప్రణాళికలు సిద్దం చేయాలి. అయితే తెలుగునాట జల రాజకీయాలు మరింత వికృతంగా మారుతున్నాయి. ఏ స్థాయిలో దుష్ప్రచారం చేయబోతున్నారో అర్థం చేసుకోవచ్చు. ఎవరి రాజకీయం వారిది. ప్రజల్లో భావోద్వేగాలను రెచ్చగొట్టగలిగి నప్పడే రాజకీయ నాయకులు తమ పబ్బం సాధ్యమవు తుంది. తెలంగాణ ప్రజలు నీళ్లతో త్వరగా కనెక్టవుతారు. అందుకే కేసీఆర్ అండ్ కో జల వివాదాన్ని తెర మీదకు తెచ్చారు. అలాగే జగన్ కూడా తన హయాంలో నిలిచిపోయిన రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని చంద్రబాబు ఆపారని ప్రచారం చేస్తున్నారు. ఎప్పడో నిలిచిపోయిన ఈ పథకం గురించి బిఆరెస్ నేతలు పెడబొబ్బలు పెడుతున్నారు. తెలంగాణకు అన్యాయం జరుగుతోందని కెటిఆర్,హరీష్ రావులు విమర్శించడం హాస్యాస్పదం. సమాజంలో విద్వేషాలు రగిలించడానికి పెద్దగా శ్రమ పడాల్సిన అవసరం లేదు. తెలుగు రాష్ట్రాల మధ్య ప్రస్తుతం నడుస్తున్న జల వివాదంలో ప్రతిపక్షాలు తమవంతు పాత్రను పోషిస్తున్నాయి.. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై విపక్ష జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు రాజకీయం మొదలు పెట్టారు. ఈ పథకాన్ని చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఆపేశారని జగన్ ఆరోపించారు. జగన్ మీడియాలో ఆంధ్రప్రదేశ్ ద్రోహిగా చంద్రబాబును చిత్రీకరిస్తుండగా, కేసీఆర్ సొంత మీడియాలో చంద్రబాబును నీటి దొంగగా, తెలంగాణ ద్రోహిగా చిత్రీకరిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు అక్రమంగా నీటిని తరలించుకుపోవడం ద్వారా చంద్రబాబు తెలంగాణకు ద్రోహం చేస్తున్నారని ప్రచురిస్తున్నారు. ఈ ఇరువురు నాయకుల సొంత మీడియాలో చేస్తున్న ప్రచారంలో నిజానిజాలఅఉ ఎలా ఉన్నా కవాలని చేస్తున్న ఈ ప్రచారం కారణంగా ప్రజల్లో విద్వేషం రెచ్చొగొటటే ప్రయత్నాలు మొదలయ్యాయి. బిఆర్‌ఎస్ మీడియా ప్రకారం స్వరాష్ట్రం కోసం చంద్రబాబు జల చౌర్యానికి పాల్పడుతున్నారు. జగన్ మీడియా ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు ద్రోహం చేస్తూ తెలంగాణకు చంద్రబాబు మేలు చేస్తున్నారు. తమ రాజకీయ ప్రయోజనాల కోసమే వారు అలాంటి కథనాలను వండి వారుస్తున్నారన్నది వేరుగా చెప్పనక్కరలేదు. పాలకులు ఎవరైనా తమ స్వరాష్ట్రాల ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించలేరు. ఎంతటి జటిలమైన సమస్యనైనా చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చు. జలవివాదాలపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఎపి సీఎం చంద్రబాబు నాయుడు చేసిన ప్రకటనలు హుందాగా ఉన్నాయి. వివాదం పరిష్కారం కాకూడదన్న కోరిక కేసీఆర్, జగన్ రెడ్డిలకు ఉండవచ్చునుగానీ వారికి ఆ అవకాశం ఇవ్వకుండా సంయమనంతో వ్యవహరించవలసిన బాధ్యత ఇరు రాష్ట్రాల సిఎంలపై ఉంది. స్థానిక ఎన్నికలు సమీపించే కొద్దీ ఇలాంటివి మరికొన్నింటిని తెరమీదకు తెస్తారు. ఈ విషయంలో కేంద్రం కూడా చోద్యం చూడడం సరికాదు. కోర్టు గడపలు ఎక్కడం కూడా మంచిది కాదు. ఇరు రాష్ట్రాల జలవివాదాలపై ఉన్నతస్థాయి కమిటీకి పర్యవేక్షణ అప్పగించాలి. సముద్రంలోకి వృథాగా పోతున్న నీటిని రాయలసీమకు తరలించి ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే పోలవరం- నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్ట్ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ చెబుతోంది. గోదావరి బేసిన్‌లో ఆంధ్రప్రదేశ్ దిగువ ప్రవాహ రాష్ట్రం కావడంతో, ఇతర రాష్ట్రాల హక్కులకు భంగం కలగకుండా మిగిలిన వరద నీటిని వాడుకోవచ్చునని పేర్కొంన్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ సాధ్యాసాధ్యాలపై కేంద్రానికి నివేదిక సమర్పించారు. వారి సూచనల మేరకే మార్పులు చేస్తున్నారు. డీపీఆర్‌కు సంబంధించిన టెండర్లు కేవలం ముందస్తు సన్నాహక చర్య మాత్రమేనని పేర్కొన్నారు. చట్టపరమైన అన్ని అనుమతులు వచ్చాకే పోలవరం- నల్లమలసాగర్ ప్రాజెక్టు చేపడతామని ప్రభుత్వం ప్రకటించింది. గోదావరిపై పోలవరం- నల్లమల్ల సాగర్ లింక్ ప్రాజెక్ట్ చేపట్టేందుకు ఏపీ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. గోదావరి నది ప్రవహించే చివరి రాష్ట్రం ఏపీ. తెలంగాణ నుంచి ఏపీలోకి ప్రవేశించే ఈ నీరు.. అంతర్వేది వద్ద సముద్రంలో కలుస్తుంది. ఈ నీటిని వృథాగా సముద్రంలో కలిసే కంటే.. ఆ మిగులు జలాలను పోలవరం- నల్లమల్ల లింక్ ప్రాజెక్ట్ ద్వారా రాయలసీమ పంపడం.. ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు ఏపీ ప్రభుత్వం సన్నాహకాలు చేస్తోంది. అయితే ఈ లింక్ ప్రాజెక్ట్‌ను తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. దాంతో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై సుప్రీంకోర్టును తెలంగాణ ప్రభుత్వం ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో కేసు విచారణ సుప్రీంకోర్టులో కొనసాగుతోంది. అయితే ఎలాంటి పొరపాట్లు లేకుండా ముందుకు సాగాల్సి ఉంది. ఇరు రాష్ట్రాలు కూర్చుని సమస్యలు పరిష్కరించాలి. ప్రజల్లో విద్వేషాలను రగిల్చేవారిపట్ల జాగ్రత్త వహించాలి.

# కోడి రక్తాన్ని చల్లితే కేసుల్లో పెట్టారు...!

మొదటి పేజీ తరువాయి

ఇక్కడ ప్రదానంగా చెప్పుకోవాల్సిన విషయం ఏమిటంటే అనాదిగా సాగుతూ వస్తున్న ఆచార వ్యవహారాలు ఎన్నో రకాల సమస్యలకు కారణమవుతున్నాయి సంప్రదాయం పేరుతో ఆడే ఏ జూదం కూడా అది ఎన్నో సంసారాలను రోడ్డున పడేస్తాయని చెప్పనక్కర్లేదు. ఒక నాడు సామంతులు,కోటేశ్వరులు,బాగా బలిసిన కుటుంబాల వారు తమ ఆనందం కోసం ఆడే వినోదమైన జూదం నేడు సామాన్య ప్రజల వరకు చేరి అనేక కుటుంబాలు చిన్నాభిన్నం అవ్వడం లేదా అంటే అందుకు సమాధానం దొరకని పరిస్థితి. ముఖ్యంగా కృష్ణా, గోదావరి జిల్లాలలో సంక్రాంతి పండుగకు ప్రతి చోట ఒక ప్రత్యేక ప్రదేశాన్ని ఏర్పాటు చేసి పెద్ద పెద్ద పరదాలు, పెద్ద ఎల్ ఈడీలు ఏర్పాటు చేసి పదునైన కత్తులు కోడి పుంజులకు కట్టి బరిలో దింపి పైసల పందేరం లో మునిగి పోతుంటారు. ఇలాంటి పందేరం లో పాల్గొని పైసలు పోగొట్టుకుని ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటనలు లేక పోలేదు. ప్రతి ఏడాది పండుగ రావడం పండుగ ముందు ప్రకటనలు చేయడం పోలీసులు ఉత్తుత్తి ప్రసంగాలు ,పికెటింగ్ ఇవన్నీ కూడా పత్రికా కథనాలకు అందంగా ఉంటాయే తప్ప అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయకుండా అపగలిగేది కూడా అత్యున్నత స్థాయిలో ఉన్న అధికార యంత్రాంగం, ఆ యంత్రాంగాన్ని నడిపించే పెద్దలన్న మాట అటు అందరికీ తెలిసిన విషయం అయినా కూడా ఈ హడావుడి మాత్రం తప్పదు.

జల్లికట్టు, కోడిపందేలవంటివి కోర్టులు ప్రభుత్వాలు నిబంధనలు విధించినా ఆపగలిగేరా. తరతరాలుగా ప్రజల్లో పాదుకుపోయిన వేడుకలను, ఆచారాలను, జాతరలను రూల్స్, నిబంధనల లాంటివి మార్చలేవు అని ఋజువైపోయినట్లే. ఆ మాటకొస్తే కఠిన నిబంధనలు ఉన్నా అవినీతి, జూదం, పేకాట వంటివి మాయం అయ్యేయా లేదుగదా. చెడ్డవే పోనప్పుడు ప్రజలు పవిత్రంగ ఆచారాలుగా సెంటిమెంట్లుగా పాటిస్తున్నవి ఎందుకు వదులుకుంటారు.

కానీ కొన్ని ఉత్సవాలు, పూజలలాగే మరికొన్ని జాతరలు అందులో జంతుబలులు కొంతమంది ప్రజల సామాజిక ఆచారంగా కొన్ని ఒక పిరియాడికల్ పూజా ఆచారాలుగా కూడా మారిపోయాయి. వారిలో వ్యక్తిగతమైన పెద్ద సెంటిమెంట్లుగా మారిపోయాయి. ఇప్పుడు చూడండి ఒక స్థితిమంతుడైన పెద్దమనిషి వినాయకచవితి రోజున తన వీధిలో మంచి స్టేజి, పెద్ద సైజులో విగ్రహంతో మైకు, హంగామాతో ఘనంగా గణేశ నవరాత్రులు జరిపిస్తాడు. ఆయనకు ఏరియాలో విశేష గుర్తింపు వస్తుంది. సపోజ్ ఆ ఏడు ఆయనకు వ్యాపారంలోనో, కుటుంబరీత్యానో ఎప్పటినుండో పెండింగు ఉన్నవి ఒక్కసారి కలిసివచ్చాయనుకోండి ఇంక ఆయనకు, ఆ కుటుంబానికి అది ఒక సెంటిమెంటుగా మారిపోతుంది. తోటివారితో కమిటీ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం నిర్వహించడం ఒక ఆనవాయితీగా మారిపోతుంది. అలాగే లడ్డు వేలంలో ఎంత ఖరీదుకయినా పాడటం వంటివి వింటున్నాం గదా.

సరిగ్గా అదే సెంటిమెంట్లు మరి జాతరలు, జంతుబలి వంటి విషయాల్లో కూడా ఎన్నో కుటుంబాలలో తరతరాలుగా కొనసాగుతున్నవి ఉంటాయి. అందుచేత మతాచారాలు, సెంటిమెంట్ల విషయాల్లో ప్రభుత్వ నిబంధనలు, అధికారదర్పాలు పనిచెయ్యవు. పైగా ప్రాంతీయ రాజకీయనాయకులుకూడా ఒక చెయ్యి వేసి ఆ జాతరల్లో ఉత్సవాల్లో వాళ్ల బ్యానర్లు ఏర్పాటుచేయించుకుని వారుకూడా పాల్గొని పూజలు అవీచేసి జనంలో తమ గుర్తింపును ప్రాచుర్యాన్నీ పెంచుకోవాలని పడే తాపత్రయాన్ని చూస్తున్నాం. ఇంక ప్రభుత్వం, పోలీసులు మౌనం వహించడంలో విచిత్రం ఏముంది.అలా కాకపోతే భీమవరం డిఎస్పీ పేకాట శిబిరాలపై తగిన చర్యలు తీసుకోలేదని ఒక వర్గం..అక్కడ అన్యాయం జరుగుతుందని సాక్షాత్తు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఉప సభాపతి రఘురామ కృష్ణంరాజు ల మధ్యలో డీఎస్పీ జయసూర్య బలి అయ్యారని చెప్పక తప్పదు. ఉప సభాపతి పేకాట సంప్రదాయం అంటే ఉపముఖ్యమంత్రి అది చట్టవ్యతిరేకమైన చర్యని డీఎస్పీ పై విచారణ జరిపించాలని అదేశాలు ఇవ్వడం చివరికి కూటమి లోని ఉప నేతల మధ్య ఒక ఉద్యోగి నలిగి పోయారు. మరి అదే సంప్రదాయం ముసుగులో జరిగే ఈ కోడి పందేములపై కూటమి ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టనుందో వేచిచూడాలి మరి.

### సమాచార శాఖ కార్యాలయంలో

# ఘనంగా సంక్రాంతి సంబరాలు


మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో భాగంగా సంప్రదాయబద్ధంగా రంగోలీ ముగ్గులు, రంగవల్లులు, చెరకు గడలు, బొమ్మల కొలువు, భోగిపళ్లు, గాలిపటాలు, సాంప్రదాయ బంతిపూలతో కార్యాలయాన్ని పండుగ వాతావరణాన్ని ప్రతిబింబించేలా అలంకరించారు. ఈ సందర్భంగా సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు స్వర్ణలత మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ ఉత్సాహం ప్రతి ఉద్యోగి కుటుంబంలోనూ ఆనందంతో వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. తన చిన్ననాటి సంక్రాంతి జ్ఞాపకాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఇంటి ముందు ముగ్గులు, గొబ్బెమ్మలు పెట్టడం, తెల్లవారుజామున భోగి మంటలు వేసుకుని చలి కాచుకుంటూ సంబరాలు చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉండేదని అదనపు సంచాలకులు ఎల్. స్వర్ణలత తెలియజేశారు.

**జాయింట్ డైరెక్టర్ కె. కిరణ్ కుమార్ మాట్లాడుతూ...** సంక్రాంతి అంటే సూర్యుడు ధనుస్సు రాశి నుంచి మకర రాశికి ప్రవేశించే శుభ సందర్భమని, దీనివల్ల ఋతువుల్లో మార్పులు, కొత్త పంటలు, కుటుంబ సభ్యుల కలయిక జరుగుతాయని వివరించారు. సంక్రాంతి పండుగకు మన తెలుగు సంప్రదాయంలో ప్రత్యేక స్థానం ఉందని, ఎక్కడ ఉన్నా ప్రతి ఒక్కరూ తమ జన్మభూమిని చేరుకుని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపే పండుగ సంక్రాంతేనని పేర్కొన్నారు. వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రారంభించిన ఈ కొత్త సంప్రదాయం భవిష్యత్తులోనూ కొనసాగాలని జాయింట్ డైరెక్టర్ కె. కిరణ్ కుమార్ ఆకాంక్షిస్తూ ఉద్యోగులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

**ఛీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఓ. మధుసూధన్ మాట్లాడుతూ..** సంక్రాంతి నుండి సూర్యుడు ఉత్తరం వైపు మళ్లడం (ఉత్తరాయణం) ఒక శుభ సూచకమని అన్నారు. కుటుంబ సభ్యులు, బంధువుల కలయికతో ఈ పండుగను ఎంతో ఆనందంగా జరుపుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ ఐ. సూర్యచంద్రరావు, ఆర్ఐఈ డాక్టర్. టి. నాగరాజ, డిప్యూటీ డైరెక్టర్లు బి. పూర్ణచంద్రరావు, పి. వెంకట్రాజ్ గౌడ్, డి. రమేష్, అసిస్టెంట్ డైరెక్టర్లు పి. రాజశేఖర్, ఏఎస్ వీరభద్రరావు, కే. నారాయణ రెడ్డి, ఎస్వీ మోహన్ రావు, ఏవో పి. సుదర్శనరావు, జేఈవో నాగరాజు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 2026లోనూ ఉత్తమ ఫలితాలే సాధిద్దాం



2025 ఏడాదిలో మంచి ఫలితాలతో ప్రజల ఆశల్ని నిలబెట్టి విశ్వాసాన్ని మళ్లీ నింపామని తెలిపారు. ఈ ఏడాది కూడా మరింత కష్టించి పని చేద్దామని పిలుపునిచ్చారు. రాష్ట్ర సచివాలయంలోని 5వ బ్లాకులో మంత్రులు, సెక్రటరీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్లు వర్చువల్‌గా హాజరయ్యారు.

**సంక్షేమ పాలనకు మరొక మైలురాయి**

గత ప్రభుత్వ విధానాలతో కనీసం అప్పు తీసుకునే వెసులుబాటు కూడా లేని పరిస్థితి నుంచి సూపర్ సిక్స్ ద్వారా సంక్షేమం, అభివృద్ధిని వేగంగా చేయగలిగామని సీఎం చంద్రబాబు అన్నారు. ‘తల్లికి వందనం ద్వారా రూ.10,090 కోట్లను 67 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాలకు వేశాం. స్త్రీశక్తి ద్వారా 3.5 కోట్ల ప్రయాణాలు మహిళలు చేశారు. దీని కోసం ఇప్పటి వరకూ రూ.1114 కోట్లు వ్యయం చేశాం. అన్నదాత సుఖీభవ ద్వారా 46 లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు జమ చేశాం. దీపం 2.0 ద్వారా 2 కోట్ల సిలిండర్లను ఇప్పటికి పంపిణీ చేయగలిగాం. దీనికి రూ.2684 కోట్లు వ్యయం చేశాం. ఏడాదిన్నరలో రూ.50 వేల కోట్ల మేర సామాజిక పెన్షన్లను అందించటంలో సంక్షేమంలో కొత్తమైలు రాయిని సాధించాం. 70 వరకూ పెద్ద పథకాలు, కార్యక్రమాలు, పనులు చేశాం. సంక్షేమ పాలనలో మరో మైలురాయిని దాటాం’ అని సీఎం అన్నారు.

**పోలవరం పూర్తైతే ఏ రాష్ట్రమూ పోటీ పడలేదు**

గత పాలకులు అమరావతిని స్మశానం, ఎడారని ఎగతాళి చేశారని, కానీ ఇదొక స్ఫూర్తిదాయక ప్రాజెక్టు అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాజధాని అభివృద్ధిలో రైతులను భాగస్వాములను చేస్తున్నాం అని అన్నారు. ‘పోలవరం అత్యద్భుతమైన ప్రాజెక్టు, ఈ ప్రాజెక్టు పూర్తి అయితే దక్షిణ భారత్‌లో ఏ రాష్ట్రమూ మనతో పోటీ పడలేదు. ప్రతీ ఏటా 3 వేల టీఎంసీల మేర నీరు వృధాగా సముద్రంలోకి వెళ్తోంది. పట్టి సీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీరు ఇవ్వటం ద్వారా శ్రీశైలంలోని నీటిని పొదుపు చేసి రాయలసీమకు ఇస్తున్నాం. నల్లమల సాగర్ ద్వారా రాయలసీమ, ప్రకాశం తదితర ప్రాంతాలకు నీరు ఇచ్చే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టు ద్వారా ఎవరికీ నష్టం లేదు. ఎగువ నుంచి వదిలిన నీళ్లు పోలవరం నుంచి నల్లమల సాగర్ కు తీసుకెళ్లి వాడుకుంటే తప్పేంటి. పోలవరంలో మిగిలిన నీళ్లు తెలంగాణా రాష్ట్రం కూడా వినియోగించుకునే అవకాశం ఉంటుంది. తెలంగాణ ప్రాజెక్టులు కట్టినప్పుడు నేనెప్పుడు అడ్డు చెప్పలేదు. రెండు తెలుగు రాష్ట్రాలూ గోదావరి జలాలను సమర్ధంగా వినియోగించుకోవచ్చు. పుష్కరాల్లోగా పోలవరం ప్రాజెక్టును నిర్మించి జాతికి అంకితం చేస్తాం’ అని అన్నారు.

**త్వరలో భోగాపురం విమానాశ్రయం జాతికి అంకితం**

విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్మిస్తున్న ఎయిర్ పోర్టును త్వరలోనే జాతికి అంకితం చేస్తామని సీఎం స్పష్టం చేశారు. కేంద్ర సాయంతో విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.12 వేల కోట్ల రాబట్టి కాపాడుకున్నామని అన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల సెంటిమెంట్ ఆ ప్లాంట్ ను నిలబెట్టి తీరుతామని ఉద్ఘాటించారు. ‘దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం పెట్టుబడులు ఏపీకే వచ్చాయి. పెట్టుబడులకు డెస్టినేషన్ గా ఆంధ్రప్రదేశ్ మారింది. సీఐఐ ద్వారా చేసుకున్న ఒప్పందాలు అన్నీ సాకారం అయితే 16 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. ఎస్ఐపీబీ ద్వారా 8.74 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం కూడా ఇచ్చాం. వీటి ద్వారా కూడా పెద్ద ఎత్తున ఉద్యోగాలు వస్తాయి. గూగుల్ కూడా 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులతో ఏఐ డేటా సెంటర్ ను విశాఖలో ఏర్పాటు చేస్తోంది. రాష్ట్రానికి పెట్టుబడులు రావటంలో కృషి చేసిన అధికారులు, ప్రభుత్వ విభాగాలను అభినందిస్తున్నాను. అమరావతిలో క్వాంటం వ్యాలీకి త్వరలో ఫౌండేషన్ వేస్తాం. ఆరు నెలల్లో క్వాంటం కంప్యూటర్ ఇక్కడి నుంచి పనిచేస్తుంది. విద్యుత్ కొనుగోలు ధరను గణనీయంగా తగ్గించగలిగాం. భవిష్యత్తులో రూ.1.19 పైసల మేర యూనిట్ కొనుగోలు ధర తగ్గించటం లక్ష్యంగా పనిచేస్తున్నాం. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా అన్ని రిజర్వాయర్లలోనూ 970 టీఎంసీలను నింపగలిగాం. రాయలసీమలోనూ పెద్ద ఎత్తున నీటిని నిలిపాం’ అని అన్నారు.

**కమ్యూనిటీ ఆస్తులు పెరుగుతాయి**

12 శాతానికి పైగా గత ఏడాది వృద్ధి సాధించామని, ఈసారి రెండో త్రైమాసికంలోనే 11.28 గ్రోత్ రేట్ సాధించామని సీఎం చంద్రబాబు అన్నారు. మన లక్ష్యం 16 శాతం వృద్ధి రేటు. దానికి అనుగుణంగా పనిచేయాలని కోరుతున్నాను. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గేర్ మార్చి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం తీసుకువచ్చాం. అలాగే పౌర సేవల్లో కూడా స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సు సాధించగలిగితే 2026లో మరింత మంచి ఫలితాలు సాధించవచ్చు. పట్టా దారు పాస్ పుస్తకాలను రాజ ముద్రతో జారీ చేస్తున్నాం. గతంలో ఫోటోలు వేసుకుని ఇష్టానుసారంగా వ్యవహరించారు. రెవెన్యూ రికార్డులను ప్రక్షాళన చేస్తున్నాం. అలాగే రీసర్వే ప్రక్రియను కూడా వేగంగా చేపడుతున్నాం. గతంలో ఎన్టీఆర్ మునసబు, కరణాల వ్యవస్థను రద్దు చేసి రెవెన్యూ విభాగాన్ని ప్రక్షాళన చేశారు. ఈ 2026 ఏడాదిలో ల్యాండ్ రికార్డులను పూర్తిగా ప్రక్షాళన చేస్తాం. రిజిస్ట్రేషన్ విభాగంలోనూ పూర్తి పారదర్శకంగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నాం. టెక్నాలజీ వినియోగించుకుని పూర్తి పారదర్శకంగా ఈ వ్యవస్థను మారుస్తాం. ప్రభుత్వ కార్యాలయాల్లో వేగంగా దస్త్రాలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. వీబీ జీ రామ్ జీ ఉపాధి హామీ చట్టాన్ని సమర్ధంగా వినియోగించుకోవాలి. తద్వారా కమ్యూనిటీ ఆస్తులు మరింతగా పెరిగే అవకాశం ఉంటుంది’ అని సీఎం అభిప్రాయపడ్డారు.

**దేవుడితో రాజకీయాలు బాధాకరం**

దేశంలో 25 ఏళ్ల క్రితమే పీపీపీ విధానంలో జాతీయ రహదారుల నిర్మాణం ప్రారంభమైందని, ఇవాళ గిన్నీస్ రికార్డును సాధించే దిశగా రహదారుల నిర్మాణం జరుగుతోందని చంద్రబాబు అన్నారు. చేసిన పనులు సమర్ధంగా ప్రజలకు చెప్పుకోవటం ముఖ్యమన్నారు. ‘కలియుగ వైకుంఠం తిరుమల తిరుపతి దేవస్థానం. శ్రీ వేంకటేశ్వరస్వామిపై ప్రజలకు అంత నమ్మకం. అలాంటి క్షేత్రాన్ని అపవిత్రం చేసే ప్రయత్నాలు జరిగాయి. పరకామణిలో దొంగతనం జరిగితే సమర్ధించే ప్రయత్నం చేశారు. కల్తీ నెయ్యితో ప్రసాదం తయారీ, ఖాళీ మద్యం బాటిళ్లను తిరుమలలో పెట్టడం లాంటి దుర్మార్గపు పనులకు పాల్పడ్డారు. దేవుడితో కూడా రాజకీయం చేస్తున్నారు. ఇది చాలా బాధాకరం.దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నా’ అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

# శివరాత్రికి సిద్ధమా శ్రీకాళహస్తి?



**అభివృద్ధి లేమే విమర్శలకు కారణం :** లోబావి ప్రాంతంలో తాగునీరు, మరుగుదొడ్లు, చెత్త తొలగింపు వంటి కనీస సదుపాయాలు కూడా సరైన స్థాయిలో లేవని యాత్రికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శివరాత్రి వంటి మహాపర్వదినంలో లక్షల సంఖ్యలో భక్తులు వచ్చే సమయంలో ఇలాంటి పరిస్థితులు ప్రమాదకరంగా మారతాయన్న ఆందోళన కూడా వ్యక్తమవుతోంది.

**శివరాత్రికి ముందు చర్యలు తీసుకోవాలి..**

ఈ మహాశివరాత్రికి ముందే లోబావి పార్కు మొత్తం క్లీనింగ్ చేసి, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందని వారు డిమాండ్ చేస్తున్నారు. తాత్కాలిక చర్యలకే పరిమితం కాకుండా, శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టాలని స్పష్టం చేస్తున్నారు. శివభక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, శ్రీకాళహస్తి ప్రతిష్ఠకు తగిన ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది.

**ఎమ్మెల్యే జోక్యం అవసరం..**

ఈ సమస్యపై ఇప్పటివరకు ఎమ్మెల్యే నుంచి ఎలాంటి స్పందన రాలేదని స్థానికులు చెబుతున్నారు. అయితే, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి జోక్యం చేసుకొని లోబావి ప్రాంతంలోని శుభ్రత, అభివృద్ధి పనులు తక్షణమే పూర్తి చేయాలని యాత్రికులు, స్థానికులు కోరుతున్నారు.



### పిఎస్‌ఎల్‌వి-సి62 ప్రయోగంలో

# అంతరాయం

ఇఒఎస్–ఎన్1తో పాటు భారత్, బ్రిటన్, థయిల్యాండ్, బ్రెజిల్, స్పెయిన్, నేపాల్ దేశాలకు చెందిన మరో 14 ఉపగ్రహాలను కూడా మోసుకెళ్లింది. అయితే ఈ ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టే సమయంలో అంతరాయం ఏర్పడిందని అన్నారు. 2026లో ఇస్రో చేపట్టిన మొదటి ప్రయోగం ఇదే.

# కూటమి ప్రభుత్వం యువతను మోసం చేస్తోంది

రాష్ట్ర ప్రభుత్వం నిజంగా యువత తమ లక్ష్యాలను సాధించేలా సహకరిస్తుందా? అని ఆయన ఎక్స్ పోస్టులో ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వాస్తవంగా ఏపీ యువత పరిస్థితి ఆందోళనకరంగా ఉంది.. ఫీజు రీయింబర్స్‌మెంట్ 8 త్రైమాసికాలుగా పెండింగ్ లో ఉందని వైఎస్ జగన్ పేర్కొన్నారు. విద్యా దీవెన కింద ఇవ్వాల్సిన సుమారు రూ. 4,900 కోట్లు ఇంకా చెల్లించలేదు. వసతి దీవెన బకాయిలు సుమారు రూ. 2,200 కోట్లు పెండింగ్ లో ఉన్నాయి. మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన నెలకు రూ. 3,000 నిరుద్యోగ భృతి గత 2 ఏళ్లుగా చెల్లించలేదు. యువత కోసం ప్రారంభించిన ఆన్‌లైన్ సర్టిఫికేషన్ కోర్సులు నిలిపివేశారు. మేనిఫెస్టో హామీలను ఉల్లంఘిస్తూ, యువతను మోసం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోంది. ఈ చర్యల వల్ల యువత భవిష్యత్తు మాత్రమే కాదు.. రాష్ట్ర భవిష్యత్తు కూడా ప్రమాదంలో పడుతోంది. కాబట్టి, నేను చంద్రబాబు ప్రభుత్వాన్ని ఒక్కటే కోరుతున్నా.. లేవండి, మేల్కొనండి.. యువత తమ లక్ష్యాలను సాధించేలా అవసరమైన సహకారం అందించండి అని మాజీ సీఎం జగన్ సూచించారు.




# వివాదాలు వద్దు.. ఐక్యతే ముద్దు

**పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టు పై తెలంగాణా అభ్యం తరాలను సుప్రీం కోర్ట్ డిస్పోజ్ చేయడంపై మంత్రి నిమ్మల మాట్లాడుతూ, ఉభయ తెలుగు రాష్ట్రాలు బాగుండాలని మొదటి నుంచీ, కోరుకుంటున్నామని చెప్పారు. ఏటా వృధాగా సముద్రంలో కలుస్తున్న 3వేల టిఎంసిల నీటిలో 200 టిఎంసిలు మాత్రమే వాడుకుంటామని స్పష్టంగా చెబుతున్నాం. అపోహలు విడనాడి ఇప్పటికైనా సహకరించమని రామానాయుడు కోరారు.**

ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణాకు ఎటువంటి నష్టం లేదని ముందునుండి మేం చెబుతూనే ఉన్నామన్నారు. తెలుగు రాష్ట్రాలు సోదరభావంతో కలసి అభివృద్ధి చెందాలనే సిఎం చంద్రబాబు ఆకాంక్షను ఈ సందర్భంగా రామానాయుడు మరోసారి గుర్తు చేశారు. గత 50 ఏళ్ళలో గోదావరి వరదనీరు 1,53,000 టిఎంసిల నీరు వృధాగా సముద్రంలో కలిసి పోయిన సంగతి గుర్తు చేసుకుంటూ ఆవేదన చెందారు. ఈ సంవత్సరం కూడా 4600 టిఎంసిల నీరు వృధాగా సముద్రంలోకి పోయిందని తెలిపారు. రాష్ట్ర విభజన జరిగిన తరువాత గోదావరి ఎగువన కాళేశ్వరం కు ఏమాదిరిగా అనుమతి ఇచ్చారో, ఆవిధంగా దిగువన పోలవరం-నల్లమలసాగర్ కు అనుమతి ఇవ్వమంటున్నాం. మా కోరిక సమంజసమైనది, సహేతుకమైనది. సహజ న్యాయ సూత్రాలకు లోబడినదని ఆయన అన్నారు. పోలవరం దగ్గర వరద నీరును ఉపయోగించుకుంటే, ఆంధ్రప్రదేశ్ ఉపయోగించుకోవాలి, లేదంటే సముద్రంలో ఉప్పునీటిలో కలిసిపోతుంది. అలాంటప్పుడు తెలంగాణకు నష్టం జరిగే ప్రశ్నే లేదన్నారు. గోదావరిలో పుష్కలంగా నీరు ఉందనే ఆనాడు రాష్ట్ర విభజన తర్వాత కాళేశ్వరాన్ని తెలంగాణ నిర్మాణం చేస్తున్నా, మేము అడ్డుకోకుండా సహకరించామన్నారు. పోలవరం-నల్లమలసాగర్ పూర్తైతే మనరాష్ట్ర ప్రయోజనాలు తీరిన తరువాత తెలంగాణకు సైతం ఉపయోగం ఉంటుందన్నారు.

# జాతీయ రహదారులు.. వృద్ధికి జీవనాడులు

❖ బెంగళూరు-విజయవాడ ఆర్థిక కారిడార్ పనుల్లోగిన్నిస్ రికార్డులు గర్వకారణం
❖ రికార్డుల సాధనలో భాగస్వాములైన ప్రతిఒక్కరికీ అభినందనలు
❖ ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
జాతీయ రహదారులు (ఎన్‌హెచ్) సమగ్ర ఆర్థిక వృద్ధికి జీవనాడులు అని, బెంగళూరు-కడప-విజ య వాడ ఆర్థిక కారిడార్ పనుల్లో నాలుగు గిన్ని స్ రికార్డులు నమోదు కావడం రాష్ట్రానికి, దేశానికి గర్వకారణమని, రికార్డుల సాధనలో భాగస్వాములైన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.

సత్యసాయి జిల్లాలో సోమవారం జరిగిన బెంగళూరు-కడప-విజయవాడ ఆర్థిక కారిడార్‌కు సంబంధించి జాతీయ రహదారి పనుల్లో నాలుగు గిన్నిస్ రికార్డులు నమోదు కార్యక్రమానికి కేంద్ర రహదారుల రవాణా మంత్రి త్వ శాఖ మంత్రివర్యులు నితిన్ గడ్కరీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా హాజరుకాగా ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టరేట్ ఏవీఎస్ రెడ్డి హాల్ నుంచి కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు కూడా వర్చువ ల్‌గా హాజరయ్యారు. కార్యక్రమం అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఆర్థిక కారిడార్ పరిధిలో జాతీయ రహదారుల అభివృద్ధి వల్ల ఆయా ప్రాంతాల్లో ఆర్థిక రంగం బలోపేతమవుతుందని, సత్వర రవాణా సేవలు ఆర్థిక కార్యకలాపాలను వేగవంతం చేస్తాయ న్నారు.

జాతీయ రహదారుల అభివృద్ధితో పరిశ్రమ లకు ముడిసరుకు సరఫరా సులభతర మవుతుందని, ఉత్పత్తులను మార్కెట్లకు వేగంగా తరలించేందుకు వీలవుతుందన్నారు. ఇలా పారిశ్రామిక రంగం వృద్ధి చెందితే పెట్టుబడులు పెరగడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు విస్తృతమవుతాయన్నారు. గౌరవ ముఖ్యమంత్రి స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాన్ని స్ఫూర్తిగా తీసుకొని వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో సమగ్రాభివృద్ధికి కృషిచేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు మాట్లాడుతూ వినూత్న కార్యాచరణకు గుర్తింపుగా గిన్నిస్ రికార్డులు లభించడం ఆనందదాయకమని పేర్కొన్నారు.



## కళ్ళే లలిత వీధిలో 50నెలలు నుండి ప్రతి నెల నిత్యాన్నదానం..

### అన్నార్తులకు అండగాకళ్ళే లలిత ట్రస్ట్.... పేదలకు అన్నదానం చేస్తున్న ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు...

ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ
పాయకాపురంఅన్నార్తులకు అండగాకళ్ళే లలిత ట్రస్ట్ ఉందని ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు అన్నారు .అజిత్ సింగ్ నగర్కళ్ళే లలిత వీధిలో గత 50నెలలు నుండి ప్రతి నెల పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే సోమవారం పేదలకు అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా కళ్ళే లలిత ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు పాల్గొని స్వర్గీయ కళ్ళే లలిత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం నిర్వహించారు.సింగ్ నగర్ ప్రాంతంలో స్వర్గీయ కళ్ళే లలిత జ్ఞాపకార్థం, కళ్ళే లలిత వీధిలో అన్నార్తులకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,ట్రస్ట్ డైరెక్టర్లు ప్రతి నెల క్రమం తప్పకుండా పేదలకు అన్నదానం నిర్వహిస్తున్నారని అన్నారు.స్వర్గీయ కళ్ళే లలిత భౌతికంగా దూరమైన నాటి నుండి ప్రతి నెల 12వ తేదిన క్రమం తప్పకుండా గత 50నెలలు నుండి పేదలకు సింగ్ నగర్ ప్రాంతంలోని కళ్ళే లలిత వీధి వద్ద అన్నస మారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నా మని అన్నారు. తమకు కలిగిన ఆర్థిక స్థోమత బట్టి పేదలకు ఆహారాన్ని అందజేయడం జరుగుతుందని అన్నారు. కళ్ళే లలిత బ్రతికి ఉన్న రోజులలో అన్నార్తుల



ఆకలి తీర్చాలని తెలపడం జరిగిందని అందుకే ప్రతి నెల వారికి బోజనాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని కళ్ళే నాగేశ్వరరావు అన్నారు.రానున్న రోజులలో కళ్ళే లలిత ట్రస్ట్ సేవలు ద్వారా పేదలకు మరింత సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.ఈకార్యక్రమంలో డైరెక్టర్లు కళ్ళే సీతా మహాలక్ష్మిముప్పూరి హరీష్, ఎమ్.జశ్విన్,జి. ధ్రువన్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వృద్ధులు.. విద్యార్థులు మధ్య డాక్టర్ వాండ్రాశి శ్రావణ్ కుమార్ జన్మదిన వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ
విజయవాడ:ప్రజావైద్యశాల ఎం.డీ డాక్టర్ వాండ్రాశి శ్రావణ్ కుమార్ జన్మది నాన్ని పురస్కరించుకుని విజయవాడ నగరంలో పలు సామాజిక, సేవా సంస్థల ఆధ్వ ర్యంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు.రిటైర్డ్ రైల్వే



ఎంప్లాయిస్ పెన్షనర్స్ అసోసియేషన్ సెక్రటరీ చాంద్ బాషా ఆధ్వర్యంలో వెంకట సాయి చారిటబుల్ ట్రస్ట్‌లో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి, వృద్ధులకు మూడు రకాల పండ్లను డాక్టర్ శ్రావణ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.



అనంతరం పశ్చిమ నియోజకవర్గ రిపోర్టర్ల ఆధ్వర్యంలో వాగు సెంటర్ అలంకార్ బేకరీలో జన్మదిన వేడుకలు నిర్వహించారు.శ్రీ రవీంద్ర కాన్సెప్ట్ స్కూల్‌లో డాక్టర్ శ్రావణ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని సంక్రాంతి సంబరాలు, కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విద్యకు అవసరమైన పెన్సిల్, పెన్, ఎరైసర్, షార్పనర్, స్కేల్ వంటి స్టేషనరీ వస్తువులను శ్రావణ్ కుమార్ చేతుల మీదుగా పాఠశాల యాజమాన్యం పంపిణీ చేసింది. లయన్స్ క్లబ్ ఆఫ్ సుప్రీమ్ ఆధ్వర్యంలో కుందా వారి కండ్రికలోని శబ రి వృద్ధాశ్రమంలో కేక్ కటింగ్ నిర్వహించి, అనాథ వృద్ధు ల కు మధ్యాహ్న భోజనాన్ని డాక్టర్ శ్రావ ణ్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో, సంస్థ సెక్రటరీ నారాయణరావు నేతృత్వంలో అసోసియేషన్ కార్యాలయంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహిం చారు. అలాగే కన్స్యూమర్ ప్రొటెక్షన్ టీం ఆధ్వర్యంలో సీతారాంపురం లోని సంస్థ కార్యాలయంలో జన్మదిన వేడుకలు జరిగాయి. నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వ ర్యంలో, సంస్థ నేషనల్ చీఫ్ వైస్ ప్రెసిడెంట్ నేతృత్వంలో బందరు రోడ్‌లోని ఇందిరా టవర్స్ వద్ద కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు.న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ జనరల్ సెక్రటరీ సాయి వినయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు విద్యా అవసరాలైన స్టేషనరీ వస్తువు ల ను డాక్టర్ శ్రావణ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమాల్లో పలువురు సంఘ నాయకులు, సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొని డాక్టర్ శ్రావణ్ కుమార్ సేవా దృక్పథాన్ని కొనియాడారు.



## సేవల పంపిణీలో స్పీడ్ ఆఫ్ డూయింగ్

❖ ప్రజల సంతృప్తి స్థాయి గీటురాయిగా ముందడుగు
❖ పేదరిక నిర్మూలన దగ్గరి నుంచి డీప్ టెక్ వరకు పది సూత్రాలపై ప్రత్యేక దృష్టి ❖ సమష్టి కృషితో జీడీడీపీ, తలసరి ఆదాయ వృద్ధికి కార్యాచరణ ❖ ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:
ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా పాలనలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ స్ఫూర్తితో జిల్లాలో ప్రభుత్వ సేవల పంపిణీలో వేగాన్ని అందిపుచ్చుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.సోమవారం గౌరవ ముఖ్యమంత్రి సచివాలయంలో మంత్రులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు వర్చువల్‌గా హాజరయ్యారు. జీఎస్‌డీపీ, కీలక ప్రగతి సూచికలు (కేపీఐ), స్వర్ణాంధ్ర విజన్ - పది సూత్రాలు, కేంద్ర ప్రాయోజిత కార్యక్రమాలు, పీపీపీ ప్రాజెక్టులు, పెట్టుబడుల ప్రతిపాదనలు, రియల్‌టైమ్ గవర్నెన్స్, రెవెన్యూ సేవలు, వీబీ- జీ రామ్ జీ యాక్ట్ తదితర అంశాలపై గౌరవ ముఖ్యమంత్రి సమీక్షించి ఆయా అంశాల్లో ప్రగతికి తీసుకోవాల్సిన చర్యలపై మార్గనిర్దేశనం చేశారు. వీసీ అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలుతో పాటు అన్ని రంగాల్లోనూ 18 శాతం సుస్థిర వృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. పేదరిక నిర్మూలన-పీ4 మొదలు డీప్ టెక్ వరకు స్వర్ణాంధ్ర విజన్ పది సూత్రాలపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే కీలక ప్రగతి సూచికల్లో జిల్లా ముందంజలో ఉందని, పేదరిక నిర్మూలనకు సంబంధించిన కార్యక్రమాల అమల్లో సమష్టి కృషితో పనిచేస్తున్నామన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ సేవల్లో ప్రజల సంతృప్తి పరంగానూ ముందంజలో ఉన్నామని.. ఇదేవిధంగా రెవెన్యూ క్లినిక్ ఏర్పాటుచేసి రెవెన్యూ సేవలను సత్వరం అందించేందుకు, సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. జీడీడీపీ, తలసరి ఆదాయ వృద్ధి లక్ష్యాలపైనా దృష్టిసారిస్తున్నామని, ఎంఎస్ఎంఈల కార్యకలాపాలను విస్తృతం చేసేందుకు కూడా కృషిచేస్తున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.

## పేద, బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి

### మంత్రి డా.డోలా బాల వీరాంజనేయ స్వామి

### వెలగపూడి సచివాలయంలో సామాజిక సంక్షేమ బోర్డు క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

అమరావతి ప్రజా భూమి ప్రతినిధి
పేద, బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషిచేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం వెలగపూడి సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ... రాష్ట్రంలో పేద, బలహీన వర్గాల



అభ్యున్నతి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. రాష్ట్రంలోని బలహీన వర్గాలకు పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో తొలిసారిగా ముస్తాబు కార్యక్రమం ద్వారా హాస్టల్ విద్యార్థులకు ఆరోగ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. సంక్షేమ బోర్డు ద్వారా అన్ని హాస్టల్స్ లో వసతుల మెరుగుకు కృషి చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో సామాజిక బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య తదితరులు

## వివేకానంద ఫౌండేషన్ అధ్వర్యంలో ఘనంగా జాతీయ యువజన దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి పోరుమామిళ్ళ :
స్వామి వివేకానందుడి 164 వ జయంతి సందర్భంగా కడప జిల్లా పోరుమామిళ్ళ పట్టణంలో వివేకానంద ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. హేమ సుందర్ రావు, మరియు సబ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి స్వామి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. వివేకానందుడి జీవితాన్ని గురించి ప్రస్తావిస్తూ అందరూ ఆయనను ఆదర్శంగా తీసుకొని సక్రమంగా నడుచుకోవాలన్నారు. అక్కడి నుంచి విగ్రహాన్ని ఊరేగింపుగా పోరుమామిళ్ళ పట్టణ వీధుల గుండా ఆర్టీసీ బస్టాండ్ వరకు తీసుకొచ్చి అక్కడ స్వామి బోధనల గురించి, ఆయన ఆశయాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా వివేకానంద ఫౌండేషన్ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి, సంస్థ ప్రతినిధులు పి. రమణారెడ్డి, కె. గురుమూర్తి, పి. వెంకట సుబ్బారెడ్డి, బి. కిషోర్ వినయ్ దాస్ లు మాట్లాడుతూ స్వామి ఆశయాన్ని స్ఫూర్తిగా తీసుకొని సేవా మార్గాన్ని ఎంచుకున్నామన్నారు. యువత స్వామి బోధనలను అర్థం చేసుకొని ఆదర్శవంతమైన జీవితాన్ని గడపాలని చెప్పారు.



అనంతరం బస్టాండ్ ఆవరణంలో బద్వేలు డిపో మేనేజర్ నిరంజన్ చేతుల మీదుగా మూడువందల మందికి పైగా ప్రజలకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు సుబ్బారెడ్డి, తుపాకుల శ్రీనివాసులు, చంద్రశేఖర్ ఆచారి తదితరులు పాల్గొన్నారు..





## స్వామి వివేకానంద బోధనలు యువతకు ఆదర్శం

❖ భవిష్యత్ లో ప్రపంచాన్ని శాసించే శక్తి దేశ యువతదే
❖ లక్ష్య సాధనలో యువత తమ సంకల్పబలాన్ని పెంపెందించుకోవాలి ❖ రామకృష్ణ మఠం సహాయ కార్యదర్శి స్వామి స్థితి కంఠానంద

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:
స్వామి వివేకానంద బోధనలను యువత రోల్ మోడల్‌గా తీసుకుని, తమ నైపుణ్యాలను, వ్యక్తిత్వాన్ని పెంపెందించుకోవాలని రామకృష్ణ మఠం సహాయ కార్యదర్శి స్వామి స్థితి కంఠానంద పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద 163 వ జయంతిని పురస్కరించుకొని యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తుమ్మలపల్లి కళా క్షేత్రంలో జాతీయ యువజనోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ యువజనోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన రామకృష్ణ మఠం సహాయ కార్యదర్శి స్వామి స్థితి కంఠానంద మాట్లాడుతూ.. వివేకానందుని బోధనలను యువత ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. వివేకానందుడు 33 సంవత్సాలు జీవించి 150 సంవత్సరాల చరిత్రను ప్రపంచానికి అందించారన్నారు. నేటి యువత మెడిటేషన్ ను అలవాటుగా చేసుకుని సంకల్ప బలాన్ని పెంపెందించుకోవాలన్నారు. నేటి ఇంటర్నెట్ యుగంలో నైపుణ్యాలను పెంచుకోవడానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు. యువత తమ విలువైన సమయాన్ని వినోదానికి కాకుండా, కొత్త విషయాలు నేర్చుకోవడానికి కేటాయించాలన్నారు.

జీవితంలో అతిపెద్ద సవాలు తమ మనస్సును నియంత్రించుకోవడమేనని, మనస్సు అదుపులో ఉంటేనే ఏకాగ్రత పెరుగుతుందని తద్వారా సానుకూల ఆలోచనలు వస్తాయన్నారు. స్వామి వివేకానంద జీవితం, ఆయన చికాగో ప్రసంగం, ఆయన బోధనలు యువతకు గొప్ప స్ఫూర్తినిస్తాయన్నారు. ఆయన రచించిన పుస్తకాలను విద్యార్థులు చదవడం వల్ల మానసిక స్థైర్యం పెరుగుతుందన్నారు. కాశీలో కోతుల గుంపు వివేకానందుడిని వెంటాడినప్పుడు ఆయన పారిపోకుండా వాటిని ఎదుర్కొన్న సంఘటనను స్వామీజీ ఉదహరించారు. మన జీవితంలోని కష్టాలు కూడా కోతుల వంటివేనని, వాటిని చూసి పారిపోతే అవి మనల్ని ఇంకా భయపెడతాయని కానీ ధైర్యంగా ఎదుర్కొంటే అవి తొలగిపోతాయన్నారు.

మన దేశ ఆధ్యాత్మికతను విదేశాలైన కొరియా, జపాన్ లాంటి దేశాలు నేటికీ విరివిగా ఆచరిస్తున్నాయన్నారు. ధృడమైన సంకల్ప శక్తితో ముందుకెళితే యువతకు విజయం సాధ్యపడుతుందని స్వామి స్థితి కంఠానంద తెలియజేశారు.యువజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎస్వీడీఎస్ రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఏటా జనవరి 12 న స్వామి వివేకానంద జయంతిని జాతీయ యువజనోత్సవంగా నిర్వహించుకుంటున్నామన్నారు. దేశ భవిష్యత్ యువతపైనే ఆధారపడి ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లో వ్యాస రచన, క్విజ్, డిబేట్, తదితర విభాగాల్లో పోటీలను నిర్వహించి విజేతలకు మెమొంటోలు, సర్టిఫికెట్లు అందించామన్నారు.

యువతకు స్వామి వివేకానంద అందించిన బోధనలు నేటికీ ఆచరణీయమన్నారు. ఢిల్లీలో నిర్వహిస్తున్న జాతీయ యువజనోత్సవాల్లో రాష్ట్రానికి చెందిన 80 మంది పాల్గొనడం శుభ పరిణామమన్నారు. కృష్ణా జిల్లా సెట్ప్, కృషి సీఈవో యూ. శ్రీనివాసరావు మాట్లాడుతూ వివేకానందుని జీవితం యువతకు ఆదర్శనీయమని, ఆయన ఆదర్శాలను ఆచరణలో పెట్టి దేశ నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. జాతీయ యువజనోత్సవాల్లో పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారన్నారు. అనంతరం వ్యాస రచన, క్విజ్, డిబేట్ తదితర పోటీల్లో గెలుపొందిన కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన విజేతలకు ప్రశంసా పత్రాలు, షీల్డ్ లు అందించారు.కార్యక్రమంలో స్కిల్ డెవలప్ మెంట్ అధికారి శ్రీనివాసరావు, యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ డాక్టర్ హరిప్రసాద్, ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కే. రమేష్, జిల్లా విద్యా శాఖ అధికారి మధుభూషణ్, సామాజికవేత్త గోళ్ల నారాయణరావు, చెస్ ఛాంపియన్ ప్రియాంక, వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు, ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలు నడపాలి

ప్రజాభూమి,పులివెందుల
ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అర్బన్ సీఐ సీతారామిరెడ్డి అన్నారు.సోమవారం మండలంలోని నల్లపు రెడ్డి పల్లి గ్రామంలో జాతీయ భద్రత వారోత్సవాలలో భాగంగా ఆయన సిబ్బందితో కలిసి ప్రజలకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీపు, కారు వాహనాలు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకో వాలని,అలాగే సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలు వేరే ఊర్లకు వెళ్ళేటప్పుడు ఇంటిలో డబ్బు బంగారు విలువగల వస్తువులు జాగ్రత్తగా ఉంచు కోవాలన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాలలో కోడిపందాలకు జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



# ప్రజాభూమి

## ఏలూరు, పశ్చిమగోదావరి

4

మంగళవారం 13, జనవరి 2026


# హద్దులు లేని సేవలకు శాశ్వత చిరునామా" లయన్స్ క్లబ్

### కెనడాలో గుర్తింపు పొందుతున్న భారతీయ లయన్స్ సేవా తత్పరత

**ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం**

కెనడాలో భారతీయ లయన్స్ సేవా తత్పరత ఎనలేని గుర్తింపు పొందుతుందని, ఈ స్ఫూర్తితో విశ్వవ్యాప్తంగా లయన్స్ అందించే సేవలకు సరిహద్దులే ఉండవని విజయవాడకు చెందిన గీతాంజలి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ పురాణం రాజేశ్వర శర్మ అన్నారు. కెనడాలోని టోరాంటో డాక్టర్స్ లయన్స్ క్లబ్ నిర్వహించిన సమావేశాల్లో డాక్టర్. పురాణం రాజేశ్వర శర్మ, విజయవాడకు చెందిన దుర్గ తేజ లయన్స్ క్లబ్ కోశాధికారి సిహెచ్. లక్ష్మి ప్రత్యేక అతిథి వక్తలుగా హాజరై తమ సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ పురాణం రాజేశ్వర శర్మ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా తాము అందించిన సేవా అనుభవాలను ఇతర సభ్యులతో పంచుకున్నారు. భారతదేశంలోని గిరిజన ప్రాంతాల్లో లయన్స్ క్లబ్ ద్వారా తాము అందించిన విద్యా, వైద్య సేవలు, ఉచిత వైద్య శిబిరాలు, నేత్ర వైద్యం అన్నదానం, వన మహోత్సవాలు వంటి కార్యక్రమాలు గిరిజనుల జీవితాల్లో తీసుకువచ్చిన అభివృద్ధికర మార్పులను సోదాహరణంగా తెలిపారు. అదే సమయంలో టొరాంటో డాక్టర్స్ లయన్స్ క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు తమలో కలిగించిన ప్రేరణ, స్ఫూర్తితో భారతదేశంలో వాటిని అమలు చేయాలన్న లక్ష్యంతో ఉన్నట్లు చెప్పారు. మరో వక్త లక్ష్మి మాట్లాడుతూ తన ఉద్యోగ విరమణ తర్వాత లయన్స్ క్లబ్ తన జీవితానికి అమూల్యమైన దిశా నిర్దేశం చేసిందని అన్నారు. మహిళా సాధికారత, వృద్ధుల సేవ, పేదలకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో లయన్స్ పాత్ర వివరించారు. కెనడాలో లయన్స్ సేవా విధానాలు ప్రపంచవ్యాప్తంగా లయన్స్ ఐక్యతకు అద్దం పడుతున్నాయన్నారు. లయన్స్ గా తమ సేవా ప్రయాణంలో లయన్స్ జిల్లా గవర్నర్



వివిఎస్. ఆంజనేయులు, డిస్ట్రిక్ట్ కాబినెట్ సెక్రటరీ మద్దినేని చక్రధర్,రీజనల్ ఛైర్పర్సన్ డాక్టర్ ఎక్కటి సుధాకర్ బాబు, జోనల్ ఛైర్పర్సన్ డాక్టర్ పావని, వసంత్ కుమార్ ల నాయకత్వం, మార్గదర్శకత్వం ఎంతో సహకరించాయన్నారు. ఇతరులకు చేయగలిగిన సేవ చేయడమే ప్రతి ఒక్కరి జీవిత లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టోరాంటో డాక్టర్స్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నరేష్ జోషి, కార్యదర్శి మైకేల్ సారిన్ ఆధ్వర్యంలో సభ్యులు డాక్టర్. పురాణం రాజేశ్వర శర్మను, లక్ష్మిని ఘనంగా సన్మానించారు. ఈ సన్మానం పట్ల డాక్టర్ పురాణం కుటుంబ సభ్యులు పివిఎస్ఆ ర్. శాస్త్రి, ప్రసాద్, డాక్టర్ కిషోర్, రఘురాం, మనస్విని, మీవాన్, వెంకటేష్, కృష్ణ శ్రీవర్ష, వియాన్, పూర్ణ లక్ష్మి,సుధ, హార్షం వ్యక్తం చేశారు.

### గాలి వారి గుంపులో గృహం దగ్ధం.

# సర్వం కోల్పోయిన కుటుంబం.



**ప్రజాభూమి ప్రతినిధి-వేలేరుపాడు**

వేలేరుపాడు మండలంలోని గాలి వారి గుంపు గ్రామంలో సోమవారం జరిగిన అగ్ని ప్రమాదంలో గాలి చంద్రావు అనే అతని గృహం దగ్ధం కాగా గృహ ఉకరణ సామాగ్రి, నగదు, బంగారు ఆభరణాలు సర్వం కోల్పోయి నిరాశ్రయులుగా మిగిలారు. విద్యుత్ షార్ట్ సర్క్యూటివ్ కారణంగానే ఈ ప్రమాదం సంభవించు ఉంటుందని ఆ సమయములో గ్రామస్తులంతా వ్యవసాయ పనులలో నిమగ్నం కావడంతో గృహం మొత్తం దగ్ధమైందని, విషయం తెలుసుకొని చుట్టుపక్కల వారు మంటలను అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పినట్లు అయిందన్నారు.

**అగ్ని బాధితులకు జనసేన చేయూత**

అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన గాలి వారి గుంపు గ్రామానికి చెందిన గాలి చంద్రయ్య కుటుంబాన్ని జనసేన మండల అధ్యక్షుడు గణేష్ ల ఆదినారాయణ పార్టీ కార్యకర్తలతో కలిసి సంఘటన స్థలానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, తమ వంతు సాయంగా 4500 నగదును అందించడం జరిగింది. విషయాన్ని రెవిన్యూ అధికారులకు తెలియపరచి ప్రభుత్వ సహాయాలను తక్షణం అందించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే బాలరాజుకు ఫోన్ ద్వారా అగ్నిప్రమాద విషయం తెలిపి కుటుంబాన్ని ప్రభుత్వపరంగా అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దేవిరెడ్డి సుధాకర్ ,కొవ్వాల క్రాంత్ కుమార్, షాను తదితరులంతా ఉన్నారు.

## ఘనంగా స్వామివివేకానంద 163వ జయంతి ఉత్సవాలు.



**ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం**

స్వామి వివేకానంద 163 వ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బుట్టాయగూడెంలో యువజన ఉత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి పోలవరం నియోజకవర్గం మాట్లాడుతూ స్వామి వివేకానంద యొక్క స్ఫూర్తిని వివరించారు. స్వామి వివేకానంద ప్రబోధించినట్టుగా ఈ జాతి యొక్క దశ దిశ మార్చడానికి ఉక్కు నరాలు, సింహ సాహసం కలిగిన 100 మంది యువకులు ఉంటే చాలు ఈ దేశం యొక్క చరిత్రను మార్చగలుగుతాం అని నినదించిన వివేకానంద స్వామి యువతకు స్ఫూర్తిదాయకం అన్నారు. ప్రపంచం మతసభల్లో పాల్గొని ప్రసంగించి భారతదేశాన్ని స్వాతంత్ర పోరాట సంగ్రామంలోకి ఉప్పెనెల ప్రవహించేలా చేసిన మహోన్నత వ్యక్తి శ్రీ స్వామి వివేకా నంద అన్నారు.జీవిత కాలంలో తనను తాను ప్రపంచ పౌరుడుగా ప్రకటించుకున్న వ్యక్తి, సర్వ మత సామరస్యాన్ని పాటించిన వ్యక్తి యువతలో స్ఫూర్తిని నింపిన వ్యక్తి అని కొనియాడారు. అం దుకనే ఆయన యొక్క జయంతిని జాతీయ యువజన ఉత్సవ దినంగా ప్రకటించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి వంకా కాంచన మాల, ఓబీసీ మోర్చా జిల్లా వైస్ ప్రెసిడెంట్ పిల్లి అరవాలరాజు, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి గూట్ల ధర్మరాజు, తదితరులు పాల్గొన్నారు.

### సామరస్యపూరిత వాతావరణంలో

# జాతర మహోత్సవాలు నిర్వహించాలి

### టిడిపి అధ్యక్షులు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి

**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సామరస్యపూరిత వాతావరణంలో జాతర మహోత్సవాలను నిర్వహించాలని,అమ్మవార్లను ఘనంగా సాగనంపాలని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి సూచించారు. అందుకు అవసరమైన సహాయ సహకారాలను అందించే విషయంలో తానెప్పుడూ ముందుంటానని భరోసా కల్పించిన ఆయన దానిలో భాగంగానే ఏలూరు నగరంలోని అన్ని జాతర కమిటీలకు ఒక్కొక్కరికి 50వేల రూపాయల చొప్పున మొత్తం 4లక్షల రూపాయల సొంత నిధులను ఎమ్మెల్యే అందించారు. ఏలూరులోని తన క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన బిజీబిజీగా గడిపారు. తనవద్దకు విచ్చేసిన వారి నుండి సమస్యలతో కూడిన వినతులను స్వీకరించిన ఎమ్మె



ల్యే చంటి వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకుని, కొన్నింటికి అక్కడికక్కడే పరిష్కార చర్యలు చేపట్టారు. మరికొన్ని సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే చంటి ఆదేశించారు. ఇదేసమయంలో ఏలూరులోని వివిధ ప్రాంతాల్లో జరుగుతోన్న అమ్మవార్ల జాతర్లను మరింత వైభవోతపేంగా నిర్వహించాలని ఆకాంక్షిస్తూ ఒక్కో కమిటీకి తన సొంత నిధులు 50వేల రూపాయల చొప్పున అన్ని జాతర కమిటీలకు కలిపి మొత్తం 4లక్షల రూపాయలను ఆయా కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. సామరస్యపూరిత వాతావరణంలో అమ్మవారిని సాగనంపే కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా, దేదీప్యమానంగా నిర్వహించాలని ఈ సందర్భంగా జాతర కమిటీ సభ్యులందరికీ ఎమ్మెల్యే బడేటి చంటి సూచించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తల పాల్గొన్నారు.



### ఐటిడిఎ విద్యాశాఖ సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం**

ఐటీడీఏ యాజమాన్యంలో ఉపాధ్యాయుల, పాఠశాలల్లో ఉన్న సమస్యలను పరిష్కరిం చాలని కోరుతూ ఏ పి టి ఎఫ్ జిల్లా అధ్య క్షుడు బి.రెడ్డి దొర, రాష్ట్ర పూర్వ కార్యవర్గ సభ్యులు కె.సతీష్ ఉపసంచాలకులు జగన్నాథ రావుకు వినతి పత్రం అందించారు. ఖాళీగా ఉన్న ప్రధానోపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. మరమ్మతులకు గురైన శివకాశిపురంలోని బాలికల వసతి గృహము, మాధవరంలోని బాలుర వసతి గృహము చెందిన ప్రహరీలకు వెంటనే మర మ్మత్తులు చేయించాలని, వసతి గృహములకు నాణ్యమైన ఆహార పదార్థాలను సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి వసతి గృహమునకు ఏ ఎన్ ఎం ను కేటా యించాలని, అత్యవసర పరిస్థితులలో వినియోగించుకొనుటకు ప్రతి పాఠశాలకు కంటింజెంట్ నిధులను మంజూరు చేయాలని కోరారు.

### ఎర్రజెండాలతో మహాప్రదర్శన

**ప్రజాభూమి ప్రతినిధి-కుకునూరు**

మండల కేంద్రంలో అయిత శంకరయ్య భవన్ (సిపిఐ నూతన మండల కార్యాలయం) ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కుక్కునూరు మండల కమిటీ ఆధ్వర్యంలో మహాప్రదర్శన నిర్వహించారు సినిమా హాల్ సెంటర్ నుంచి పార్టీ కార్యాలయం వరకు ఎర్రజెండా నినాదాలతో భారీ ప్రదర్శన కొనసాగింది ఈ కార్యక్రమానికి కుక్కునూరు మండలాల నుంచి పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున తరలవచ్చారు కాగా ఎర్రజెండాలతో జరిగిన ప్రదర్శన ఆకర్షణగా నిలిచింది ప్రదర్శనలో సిపిఐ అతిరధులు పాల్గొన్నారు

# భక్తిశ్రద్ధలతో సోమనాథ్ సహస్ర సంకల్ప పర్వ

**ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం**

సోమనాథ్ సహస్ర సంకల్ప పర్వ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండలంలోని బుట్టాయగూడెం కుమ్మరిగట్టు వద్ద ఉమా సహిత ఉమామహేశ్వర స్వామి ఆలయంలో సోమనాథ్ సహస్ర సంకల్పపర్వ కార్యక్రమాన్ని సోమవారం భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి వంకా కాంచనమాల మాట్లాడుతూ సోమనాథ్ ఆలయాన్ని పునర్ నిర్మించి75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా గౌరవ ప్రధానమంత్రి సోమనాథ్ ఆలయ సందర్శన చేసి సహస్ర సంకల్ప పర్వ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు.



భారతీయ సంస్కృతి సాంప్రదాయాల ఔన్నత్యాన్ని ద్వాదశ జ్యోతిర్లింగాలలో ప్రముఖమైన ఆలయం సోమనాథ్ ఆలయం వైభవాన్ని ప్రపంచానికి తెలియజేయడానికి సోమనాథ్ ఆలయం పట్ల, ఆలయం మీద జరిగిన దాడులు పట్ల అక్కడి సంపదని దోపిడీ చేసిన విధానాన్ని ప్రపంచానికి తెలియ చెప్పాలనే ఉద్దేశంతో భారతీయుల యొక్క ఆత్మాభిమానాన్ని చాటి చెప్పే విధంగా సంస్కృతి యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పే విధంగా ఈ కార్యక్రమాన్ని బుట్టాయగూడెంలో చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పోలవరం నియోజకవర్గం కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ, మండల అధ్యక్షుడు కోసూరి నరేష్, భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి అరవాల రాజు, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి గూట్ల ధర్మరాజు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం**

మండలంలోని బుసరాజుపల్లిలో గల తెలుగు దేశం పార్టీ పోలవరం నియోజవర్గం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ముఖ్యమంత్రి సహాయ నిధులుండి 18 మంది లబ్ధిదారులకు సోమవారం రూ.11, 56,756 విలువైన చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా పోలవరం నియోజవర్గం తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యవంతమైన వ్యక్తులతోనే ఆనందమయ సమాజం ఏర్పడుతుందని, ఉత్తమ అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటేనే, ఉల్లాసంగా ఉత్సాహంగా జీవించగలమని, జీవితాన్ని సాఫల్యం చేసుకోగలమని తెలిపారు. కుటుంబంలో ఒక్కరు అనారోగ్యం పాలైతే కుటుంబం మొత్తం కలత చెందుతుందని, అటువంటి కుటుంబాలకు దసరాగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక చేయూత అందించడం జరుగుతుందన్నారు. అనంతరం బొరగం శ్రీనివాసులు చేతుల మీద చెక్కులు కుంజ ఉషారావు, యలమంచిలి అప్పయమ్మ, రాయల సుబ్బారావు, పసగడ సత్యనారాయణ, బూరుగుపల్లి రామకృష్ణ, తడికమాల మరియమ్మ, మొట్టెం సింగారమ్మ, షేక్ అయాజ్, యర్రమళ్ళ సురేష్, కొలపల్లి సత్యవతి, మర్రి రమాదేవి, దారం చిన్న పోసియ్య, ఉన్నమట్ల సీత, కుర్సం గంగరాజు, కేరం పెంటయ్య, లకు రూ.11,56756/- రూపాయల చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సహకార సంస్థ డైరెక్టర్ మడకం కన్నపరాజు, కొయ్యలగూడెం మండల టిడిపి మాజీ అధ్యక్షులు పారెపల్లి నరేష్, ఏ ఎం సి డైరెక్టర్,



జిల్లా అధికార ప్రతినిధి జారం చాందిని విద్యా సాగరిక, మండల ఉపాధ్యక్షుడు కేరం వెంకటేశ్వరావు, వాడపల్లి రాధాకృష్ణ, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ మనెల్లి బాలు, కొండ్రెడ్డి పూర్ణ, సుదగాని సత్యనారాయణ,పి వెంకటేశ్వరావు,ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సున్నం నాగేశ్వరరావు,బాజీ, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ న్యాయవాది రావూరి మృతి

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**



పాలకొల్లుకు చెందిన ప్రముఖ న్యాయవాది రావూరి జవహర్లాల్ నెహ్రూ( చాచా) (62) ఆదివారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయనకు భార్య,ఇద్దరు కుమారులు కలరు. భార్య ఉపాధ్యాయురాలుగా, పెద్ద కుమారుడు అభిషేక్ పాడేరు డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్నారు. చిన్న కుమారుడు వంశీ న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్నారు. చాచా మృతితో పాలకొల్లులో విషాద ఛాయలు అలుముకున్నాయి. చాచా మృతి పట్ల పలువురు పలువురు ప్రముఖులు,మిత్ర బృందం,న్యాయవాద సంఘ ప్రతినిధులు సంతాపం తెలిపారు.

## టిడిపి కార్యాలయంలో జిల్లా స్థాయి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహణ

**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

స్థానిక జిల్లా టిడిపి పార్టీ కార్యాలయంలో ఏలూరు నియోజకవర్గం స్త్రీ శక్తి విభాగం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ముగ్గుల పోటీలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నిర్వహించిన ఈ పోటీలకు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ కళాత్మక ప్రతిభను ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి హాజరయ్యారు. ముందుగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలతో మాట్లాడిన ఆయన,వారికి భోగి,సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు. సంప్రదాయ పండుగలను,సంస్కృతిని మహిళలు కాపాడుతూ ముందుకు తీసుకెళ్తున్నారని ఆయన ఈ సందర్భంగా ప్రశంసించారు.



అనంతరం ముగ్గుల పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన మహిళలకు ఎమ్మెల్యే బడేటి చంటి బహుమతులు అందజేశారు.

అలాగే పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు ప్రోత్సాహకంగా బహుమతులు అందజేయడం జరిగింది.ఇటువంటి కార్యక్రమాలు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాకుండా,సంప్రదాయ కళలకు ప్రోత్సాహం అందిస్తాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు బడేటి చంటి సతీమణి మీన, ఏలూరు మేయర్ నూర్జహాన్ పెదబాబు, ఏఎంసీ చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారథి,స్త్రీ శక్తి సభ్యులు, మహిళలు,టిడిపి నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా, పండుగ వాతావరణంలో సాగింది.

## జిల్లా పరిషత్ కార్యాలయంలో సిసి రోడ్డు, డ్రెయిన్, క్రికెట్ కోర్ట్ ప్రారంభోత్సవం

**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

జిల్లా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో మౌలిక వసతుల అభివృద్ధి దిశగా మరో కీలక అడుగు పడింది. ఈ సందర్భంగా సీసీ రోడ్డు,సీసీ డ్రెయిన్ ప్రారంభోత్సవం,అలాగే జిల్లా పరిషత్ ఉద్యోగుల సంక్షేమార్థం క్రికెట్ కోర్ట్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య ముఖ్య అతిథిగా పాల్గొని పనులను ప్రారంభించగా, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య మాట్లాడుతూ, జిల్లా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడటం వలన ఉద్యోగులు, ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు.



అలాగే ఉద్యోగుల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని క్రికెట్ కోర్ట్ నిర్మాణం చేపట్టడం అభినందనీయమని అన్నారు.జడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ మాట్లాడుతూ, జిల్లా పరిషత్ కార్యాలయాన్ని ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని, ఉద్యోగులకు మంచి వాతావరణం కల్పించడమే కాకుండా క్రీడా సదుపాయాలు కూడా అందుబాటులోకి తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలు జిల్లా పరిషత్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, కో-ఆప్షన్ సభ్యులు పెదబాబు, ఏలూరు ఏఎంసీ చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారథి, జడ్పీటీసీ సభ్యులు,జిల్లా పరిషత్ అధికారులు,సిబ్బంది ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఉత్సాహంగా ఉల్లాసంగా ఫ్రెండ్లీ రెవెన్యూ -ఫ్రెండ్లీ పోలీస్ క్రికెట్ మ్యాచ్

- చూపర్లను కట్టుకున్న సంక్రాంతి క్రీడా మ్యాచ్
- కృత్తివెంటి క్రీడా ప్రాంగణంలో జనసేన- సంక్రాంతి సంబరాలు.
- భారీగా తరలివచ్చిన కూటమి పార్టీ శ్రేణులు.






ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురంలో గల కృత్తివెంటి పేర్రాజు పంతులు క్రీడా ప్రాంగణంలో సంక్రాంతి పురస్కరించుకుని ముందస్తుగా జనసేన పార్టీ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫ్రెండ్లీ రెవెన్యూ -పెండ్లి పోలీస్ క్రికెట్ మ్యాచ్ ఆహుతులను ఆకట్టుకుంది . ఈ మేరకు స్థానిక జనసేన సీనియర్ నాయకులు కొండ్రెడ్డి శ్రీనివాస్ సౌజన్యంతో సత్యవాడ శ్రీహరి పంతులు నిర్వహణా బాధ్యతలు స్వీకరించి జనసేన నాయకులతో కలిసి కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఫ్రెండ్లీ పోలీస్ ఫ్రెండ్లీ రెవెన్యూ అనే నినాదంతో పోలీస్ శాఖ,రెవెన్యూ శాఖ అధికారుల మధ్య స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించడం ఇక్కడ ప్రత్యేకత సంతరించుకుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెవెన్యూ డివిజనల్ అధికారి దేవరకొండ అఖిల, డిఎస్పీ రఘువీర్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ వ్యవస్థాపకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసి చైర్మన్ యశ్వంత్ రాయ్, హాజరై కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఉత్సాహంగా సాగిన క్రికెట్ పోటీలు ఫ్రెండ్లీ పోలీస్, ఫ్రెండ్లీ రెవెన్యూ అనే రెండు బ్యాచ్‌లుగా విభజించి పోటీలు నిర్వహించగా, క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని ప్రేక్షకులను అలరించారు.ఈ పోటీల్లో పోలీస్ డిపార్ట్మెంట్ విజేతలుగా నిలిచింది. దీంతో ఆదివారం అధికారులు విధి ఒత్తిడుల నుంచి కొంత విరామం తీసుకుని, క్రీడా మైదానంలో స్నేహభావంతో ఆటలాడడం అందరి మనసులను హత్తుకుంది. మ్యాచ్ ముగింపు అనంతరం ఆర్డీవో అఖిల ఇరువురు జట్లకు , డీఎస్పీ రఘువీర్ తో కలిసి మెమెంటోలు అందజేశారు.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ వేళఎన్నో కార్యక్రమాలు జరుగుతున్నా ఈ సంవత్సరం ఎన్నడూ లేని విధంగా నూతన ఆలోచనలుతో ప్రజల భాగస్వామ్యంతో జరగడం చాలా ఆనందంగా ఉందన్నారు. పోలీస్-రెవెన్యూ శాఖల మధ్య మాత్రమే కాకుండా, ప్రజలతోనూ మరింత స్నేహబంధం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, పోలీస్ శాఖ అధికారులు, రెవెన్యూ శాఖ సిబ్బంది, క్రీడాభిమానులు, స్థానిక పెద్దలు, యువకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ఆధ్వర్యం వహించిన పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ స్ఫూర్తికి తగ్గట్లుగా, ఐక్యత, స్నేహం, ప్రతీకగా నిలిచిన ఈ ఫ్రెండ్లీ పోలీస్ -- ఫ్రెండ్లీ రెవెన్యూ క్రికెట్ పోటీలు రామచంద్రపురం ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచే కార్యక్రమంగా నిలిచాయి అన్నారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి క్రీడా,సామాజిక కార్యక్రమాలు మరిన్ని నిర్వహించి, ప్రజలకు మరింత దగ్గరయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాజులూరు మండల జనసేన అధ్యక్షులుబొండా వెంకన్న , కాజులూరు మండల జనసేన యువత అధ్యక్షులు కూనపురెడ్డి శివకృష్ణ, మట్టా దుర్గారావు, దొడ్డ దుర్గాప్రసాద్, పడాల లోవరాజు, పోలిశెట్టి పెదబాబు, కొండ్రెడ్డి నాయుడు, చిక్కం శ్రీను , సంపత్, ఆదిత్య, రామ్ లక్ష్మణ్, కైఫ్, శెలగల వెంకటేష్, కనకాల వెంకటేశ్వరరావు, కంచు మర్తి బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

# వికాష్‌కు "స్వామి వివేకానంద స్ఫూర్తి" అవార్డు ప్రదానం!

- పలువురు అభినందనలు
- వివేకానంద జీవిత చరిత్ర నేటి యువతకు ఆదర్శం కావాలి
- అవార్డు గ్రహీత మద్దా వికాష్




ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

సేవాతత్పరుడు, మానవీయ విలువలు తెలిసి, సమాజంలో తనకంటూ సామాజిక సేవలో నేనున్నానంటూ ఆపన్నులకు భరోసా ఇస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎఫ్ సి ఐ డైరెక్టర్ మద్దా వికాస్ కు స్వామి వివేకానంద స్ఫూర్తి అవార్డు దక్కింది.ఈమేరకు విజయవాడలో హోటల్ ఐలాపురం కన్వెన్షన్ సెంటర్లో స్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో కాకినాడ జిల్లాకు చెందిన మద్దా వికాష్ కు స్వామి వివేకానంద 2026కు సంబంధించిన స్ఫూర్తిదాయక అవార్డు ప్రదానం చేశారు.సమాజంలోని బలహీన వర్గాల అభ్యున్నతి, మానవతా సేవలు, సేవా భావంతో నిరంతరం చేస్తున్న విశేష కృషికి గాను ఈ అవార్డును ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని పాన్ ఇండియన్ సోషియో కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించగా, సంస్థ వ్యవస్థాపకులు అద్దంకి రాజా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తానా పూర్వ అధ్యక్షులు, ఎన్.ఆర్.ఐ టి. డి. పి అమెరికా కో కోఆర్డినేటర్ కోమటి జయరాం చేతులమీదుగా మద్దా వికాష్ ఈ అవార్డును అందుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు , విశిష్ట అతిథిగా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. పి. చంద్రశేఖర్ హాజరయ్యారు., ఎన్నారై టిడిపి కోఆర్డినేటర్ చప్పిడి రాజశేఖర్,ఎ పి జానపద సంక్షేమ సంఘం చైర్మన్ మిరియాల వెంకట రమణయ్య, కళారత్న కత్తిమండ ప్రతాప్ తదితర రాజకీయ, విద్యా, సాంస్కృతిక, సామాజిక రంగ ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, స్వామి వివేకానంద ఆదర్శాలను ఆచరణలో చూపిస్తూ మద్దా వికాష్ చేస్తున్న సేవలు యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. విద్య,ఆరోగ్యం, పేదల సంక్షేమం, మానవీయ విలువల పరిర క్షణలో ఆయన చేస్తున్న సేవలు సమాజానికి దిశా నిర్దేశకంగా నిలుస్తు న్నాయని పేర్కొన్నారు. అవార్డును స్వీకరించిన అనంతరం మద్దా వికాష్ మాట్లాడుతూ, ఈ గౌరవం తన ఒక్కరిది కాదని, తనతో పాటు పనిచేసిన ప్రతి వాలంటీర్, సేవాభిమానులు, శ్రేయోభిలాషులకు చెందిందని తెలిపారు, స్వామి వివేకానంద జీవిత చరిత్ర నేటి యువత ప్రతిఒక్కరూ తెలుసుకుని ఆయన ఆశయాలను పాటించాలని కోరారు. భవిష్యత్తులో మరింత విస్తృతంగా సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, వనుం శ్రీనివాసరావు, పెంకే గోవిందరాజు, వనుం ఉపేంద్ర నాథ్, బి. ప్రవీణ్,ఊబా రమేష్ సన్నిహితులు,కుటుంబసభ్యులు వికాష్ కు ఈసందర్భంగా అభినందనలు తెలియజేసారు.

## చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ యువజన దినోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి - చింతూరు

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం జాతీయ యువజన దినోత్సవం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. కె రత్న మాణిక్యం తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ యువతకు మార్గ నిర్దేశకుడు, భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలలో చాటిన గొప్ప మేధావి స్వామి వివేకానందుడు అన్నారు. వివేకానందుని బోధనలు నేటి యువతకు ఆచరనీయమన్నారు. కళా శాల వైస్‌ప్రిన్సిపల్ ముల్లి శేఖర్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంటుం దని, తమ విలువైన జీవితాన్ని నాశనం చేసే మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. అధ్యాపకులు జి.వెంకట్రావు, డాక్టర్.వై పద్మ, డాక్టర్. కె.శకుంతల,జి. హారతి, ఎస్.అప్పనమ్మ, కె.శైలజ, ఎం.నాగ మోహన్ రావు, జి. సాయికుమార్, ఆర్. మౌనిక, బి. శ్రీనివాసరావు, ఎన్.ఆనంద్,కె.లక్ష్మి ప్రసన్న, ఆర్. కిరణ్మయి, కె. కీర్తి,అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వివేకానంద జీవితం.. యువతకు మార్గదర్శకం

- స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు



ప్రజా భూమి ప్రతినిధి - కాకినాడ


యువత దేశానికి మూలస్తంభం వంటివారిని యావత్తు ప్రపంచాన్ని తన మాటలతో ప్రభావితం చేసిన వివేకానందుని నేటి యువత స్ఫూర్తిగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు పేర్కొన్నారు. జిల్లా యువజన సర్వీసుల శాఖ సెట్రాజ్ ఆధ్వర్యంలో సోమవారం స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాకినాడ వివేకానంద పార్క్ లో ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్, కాకినాడ కమిషనర్ ఎస్వీవీ సత్యనారాయణ తదితరులు పూలమాలలతో అలంకరించారు. అనంతరం సెట్రాజ్ సీఈవో కాశీవిశ్వేస్వరరావు అధ్యక్షతన జరిగిన సభను ఉద్దేశించి ఎంపీ సానా సతీష్ బాబు మాట్లాడుతూ భారత దేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద అని అన్నారు. వివేకానంద.. శక్తి, ధైర్యం, ఆత్మవిశ్వాస వంటి అంశాల ద్వారా యువతకు దిశానిర్దేశం చేసిన గొప్ప వ్యక్తిని, యువత మంచి ఆశయంతో ముందుకు వళ్ళాలని తన బోధనల ద్వారా చాటి చెప్పారన్నారు. ప్రయత్నం చేయకపోతే ఎంతటి ఆశయం అయినా నీరుగారిపోతుందని ఆయన తెలిపారు. గౌరవ దేశ ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్ద ఎత్తున యువతకు నైపుణ్య శిక్షణ అందించాలనే లక్ష్యంతో పని చేస్తున్నారన్నారు. కాకినాడ జిల్లాలోని యువత తమ కళాలను, నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు అధికారయంత్రాంగంతో పాటు తన ఫౌండేషన్ ద్వారా ప్రత్యేక సహాయ సహకారాలు, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు అందించడం జరుగుతుందన్నారు. నేటి యువతే దేశానికి మూలస్తంభం అని, యావత్తు ప్రపంచాన్ని తన మాటలతో ప్రభావితం చేసిన వివేకానందునిని నేటి యువత స్ఫూర్తిగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం మాట్లాడుతూ.. యువతను ఎంతగానో ప్రభావితం చేసిన వివేకానంద నైతిక విలువలతో కూడిన జీవితాన్ని జీవించారన్నారు. రామకృష్ణ మిషన్ స్థాపించి యువతతో భక్తి, సేవా భావాలను పెంపొందించారని ఆమె తెలిపారు. మానసికంగా దృఢంగా లేకపోతే యువత దేనిని సాధించలేరని, ప్రతిఒక్కరూ లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానికోసం నిరంతరం శ్రమించాలని ఆమె తెలిపారు. జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రసంశాపత్రాలు, స్వామి వివేకానంద సూక్తుతో కూడిన పుస్తకాలను ఎంపీ, ఎమ్మెల్సీల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు గాంధీ, యువజన సర్వీసుల శాఖ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కోటిపల్లి రేవులో ఆన్‌లైన్ పేమెంట్ అమలు చేయాలి

## రామచంద్రపురం ఆర్డీవోకు వినతి

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

కోటిపల్లి రేవులో నిత్యం ప్రయాణం చేస్తున్న ప్రయాణికుల కోసం డిజిటల్ పేమెంట్ యాప్ తో లావాదేవీలు జరపాలని రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిలకు వినతిపత్రం అందజేశారు. ఈమేరకు సోమవారం రామచంద్రపురం ఆర్డిఓ ఆఫీస్ లో వినతి పత్రాన్ని అందజేస్తూ చేస్తున్నక్యాష్ లేక ఇబ్బందులు పడుతున్న దూర ప్రాంత ప్రయాణికులకు డిజిటల్ పేమెంట్ ఆప్షన్ పెట్టాలని కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కోట శ్రీనివాసరావు, తదితరులు ఆర్డీవో డి. అఖిలని కలిసి వినతి పత్రం అందజేశారు.కె. గంగవరం మండలం కోటిపల్లి - ముక్తేశ్వరం రేవులో పంటి (ఫెర్రీ) నిర్వహణ రుసుమును కేవలం నగదు రూపంలోనే తీసుకోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే అక్కడ ఆన్‌లైన్ పేమెంట్ విధానాన్ని అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఈసందర్భంగా ఆయన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కోటిపల్లి రేవును సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుతం అంతా డిజిటల్ మయం అయిందని, జేబులో డబ్బులు పెట్టుకుని తిరిగే రోజులు పోయాయన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు, ప్రయాణికులు పంటి ఎక్కే సమయంలో చేతిలో చిల్లర లేక, ఏటిఎంలు అందుబాటులో లేక నానా అవస్థలు పడుతున్నారని



ఆవేదన వ్యక్తం చేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం తక్షణం ఫోన్ పే, గూగుల్ పే వంటి ఆన్‌లైన్ పేమెంట్ ఆప్షన్లను పెట్టాలని అక్కడి సిబ్బందికి సూచించారు.అదేవిదంగా ఈ సమస్యను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళుతున్నట్లు కోట శ్రీనివాసరావు తెలిపారు. ఈ విషయమై ఆయన రామచంద్రపురం రెవెన్యూ డివిజనల్ అధికారి డి. అఖిలని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. సంక్రాంతి రద్దీ దృష్ట్యా భక్తులకు, ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా కోటిపల్లి రేవులో డిజిటల్ పేమెంట్ విధానం అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆమెను కోరారు.ఈ కార్యక్రమంలోకె. గంగవరం మండల కాంగ్రెస్ అధ్యక్షులు కే. ఉదయ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దంగేటి నాగేశ్వరరావు, జిల్లా జనరల్ సెక్రెటరీ మెహతాబ్ ఖురేషి, నాయకులు చెల్లుబోయిన మణికంఠ, కోట హరిచంద్ర ప్రసాద్, కొప్పిశెట్టి రామకృష్ణ, ఆలీ మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోడిపందాలు - గుండాట జూదాలు నిషేధం

-కాజులూరు తహశీల్దార్ ఠాగూర్.



ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

మండల పరిధిలో సంక్రాంతి పురస్కరించుకుని కోడిపందాలు, గుండాట, జూదాల అశ్లీల నృత్యాలు వంటి ప్రదర్శనలుపై నిషేధ ఆజ్ఞలు ఉన్నట్లు గా మండల తాహసిల్దార్ జీ వి ఠాగూర్ తెలియజేశారు.ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, డబ్ల్యు.పి ప్రకారము కోడి పందాలు నిర్వహించుట జంతు హింస నివారణ చట్టం 1960 మరియు ఆంధ్రప్రదేశ్ గేమింగు యాక్టు 1974 పరిధిలోనికి వచ్చును కావున రాబోవు సంక్రాంతి సందర్భముగా ది 11.01.2026 నుండి 24.01.2026 వరకు కోడి పందెములు, జూదము, గుండాట మరియు అశ్లీల నృత్యాలు జరపరాదని జిల్లా కల క్టరు , జిల్లా మేజిస్ట్రేట్, కాకినాడ మరియు రెవెన్యూ డివిజినల్ అధికారి మరియు సబ్ డివిజినల్ మేజిస్ట్రేట్ రామచంద్రపురం అధికారులు ఆదేశించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుత నిభంధనల ప్రకారము ఎవరైనా అనుమతి లేకుండా కోడి పందాలు, జూదము, గుండాట మరియు అశ్లీల నృత్యాలు జరిపినా, ప్రోత్సహించినా చట్టరీత్యా నేరము చేసిన వారరౌతారని. అలా చేసిన వారిపై జంతు హింస నివారణ చట్టం 1960 మరియు ఆంధ్రప్రదేశ్ గేమింగు యాక్టు 1974 క్రింద కేసు నమోదు చేసి చర్య తీసుకొనబడతాయనిని తెలిపారు.ఈవిషంపై సోమవారం కాజులూరు మండలములో పలు ప్రాంతములు తిరిగి తహసిల్దార్ ఇంచార్జీ సబ్ ఇన్స్పెక్టర్ తో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# యర్రవరంలో స్వామి వివేకానంద163వ జయంతి వేడుక

- వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం
- రూ 10 లక్షలు రూపాయల నిధులతో సీసీ రోడ్ పనులకు శంకుస్థాపన



ప్రజాభూమి ప్రతినిధి - ఏలేశ్వరం

కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో సోమవారం రక్త దాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాని మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు స్థానిక నాయకుల సమక్షంలోప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరం లో పలువురు స్వచ్ఛందంగా రక్తదానం చేపట్టారు. స్వామి వివేకానంద ను ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు సాగాలని ఈ సందర్భంగా నేతలు తెలిపారు. ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయం ప్రాంగణంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో నాయకులు పాల్గొన్నారు. అనంతరం గ్రామములో 10లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సి సి రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవి కుమార్ వర్మ, రామరాజు వర్మ, నాయకులు బస్సా ప్రసాద్, మైరాల కనకారావు, లింగంపర్తి సొసైటీ అధ్యక్షుడు పెంటకోట మోహన్, గంగిరెడ్ల మణికంఠ, శెట్టి చిన్న, మైరాల నాగేశ్వరరావు, వివేకానంద సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# కామనగరువు సర్పంచ్‌ను పరామర్శించిన నియోజకవర్గ కో ఆర్డినేటర్



ప్రజాభూమిప్రతినిధి - అమలాపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ కామనగరువు తలకు గాయమై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న కామనగరువు సర్పంచ్ నక్కా అరుణ కుమారి భర్త చంద్రశేఖర్ ను కలిసి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న అమలాపురం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ కమిటీ అధ్యక్షులు రాజులపూడి మురళి కడిమి చిన్నవ రాజు బదుగు గణేష్ తదితరులున్నారు,

# తునికాకు కార్మికుల పెండింగ్ బోనస్ చెల్లించాలి - సిపిఎం



ప్రజాభూమి ప్రతినిధి - చింతూరు

చింతూరు ఫారెస్ట్ డివిజనల్ పరిధిలో తునికాకు కార్మికులకు గత 2013 నుండి రావలసిన పెండింగ్ తునికాకు బోనస్ ను తక్షణమే చెల్లించాలని సిపిఎం పార్టీ మండల కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం గూడూరు పంచాయతీ దేవరపల్లి గ్రామంలో జరిగిన తునికాకు కార్మికుల సమావేశం కూర సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి పల్లపు వెంకట్, జిల్లా కమిటీ సభ్యులు సిసం సురేష్ మాట్లాడుతూ తునికాకు సేకరణ సంబంధించిన కార్మికులకు 2013 నుండి బోనస్ పెండింగ్ లో ఉందని అన్నారు. ఒక్కొక్క కుటుంబానికి 1,50 నుండి 2 లక్షల వరకు బోనస్ డబ్బులు చెల్లించాల్సి ఉందని, కానీ ఫారెస్ట్ అధికారులు అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కోట్ల రూపాయల డబ్బులు కార్మికులకు చెల్లించకుండా తాత్సరం చేస్తున్నారని అన్నారు. అనేక సందర్భాల్లో బోనస్ చెల్లించాలని అనేక ఆందోళనలు నిర్వహిస్తే గత సంవత్సరం 2021 సంవత్సరం బోనస్ చెల్లించినట్టుగా ఫారెస్ట్ అధికారులు చెప్పారని కానీ అవి కూడా పూర్తి గ్రామాల్లో చెల్లించకుండా ఫారెస్ట్ అధికారులు నిర్లక్ష్యం వ్యవహరించారని అన్నారు. ఒక సంవత్సరం బోనస్ చెల్లించి అధికారులు చేతుల్లో దులుపుకోవడం కాకుండా 2013 నుండి 2025 వరకు బోనస్ చెల్లింపుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. గిరిజనుల శ్రమకు తగినటువంటి సొమ్మును ఫారెస్ట్ అధికారులు చెల్లించకుండా కాలయాపన చేయడం సరైంది కాదని అన్నారు. మొత్తం బోనస్ చెల్లింపుకు అధికారులు సిద్ధపడకపోతే పోరాటానికి గిరిజనులు అందరూ సిద్ధమవుతారని హెచ్చరించారు. తక్షణమే ఫారెస్ట్ రేంజ్ వైజ్ గా తునిక కార్మికుల బోనస్ ఎంత పెండింగ్లో ఉందో తెలియజేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మండల కమిటీ సభ్యులు చింతా రాంబాబు, దేవర పల్లి గ్రామ పటేల్ శంకర్, రామయ్య, రత్తయ్య, గంగరాజు, గంగయ్య, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాలు ముగ్గుల పోటీలలో మహిళలు పాల్గొనండి.. జనసేన 36వ వార్డు ఇంచార్జ్ కోటిరెడ్డి రాజారెడ్డి ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు చిలకం మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం

ప్రజా భూమి, ధర్మవరం



సంక్రాంతి సంబరాలు పురస్కరించుకుని ధర్మవరం పట్టణంలోని పోతుకుంట రోడ్డు అన్నపూర్ణేశ్వరి దేవి దేవాలయం ఎదురుగా ఉన్న నూతన జనసేన పార్టీ కార్యాలయం ఆవరణం నందు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు 36 వ వార్డు ఇన్చార్జ్ కోటిరెడ్డి రాజారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కోటిరెడ్డి రాజారెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 13న మంగళవారం ఉ.9 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని అన్నారు. ముఖ్యంగా ముగ్గుల పోటీలో పాల్గొనే మహిళలు ముగ్గు పిండి, రంగులు మీరే తీసుకుని రావాలన్నారు. ముగ్గు పోటీలో గెలుపొందిన విజేతలకు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి చేతుల మీదగా బహుమతులు ప్రధానం చేస్తారన్నారు. ముగ్గులు పోటీలలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.10,016, రెండో బహుమతి రూ.5,016, మూడో బహుమతిగా రూ.2,016 అందజేస్తారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ ప్రత్యేక బహుమతులు కూడా ఉంటాయని వెల్లడించారు.

## దేవాలయ నిర్మాణానికి రూ.2 లక్షల వితరణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు ఎస్.సడ్లపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి పూరింటి కుటుంబం రూ.2,22,228/- సోమవారం వితరణగా అందజేసింది. నూతన ఆలయ నిర్మాణం కోసం అదే గ్రామానికి చెందిన చంద్రగిరి కృష్ణారెడ్డి, ఆయన కుమారుడు సి.శబరీష్ రెడ్డి ఈ ఆర్థిక సహాయాన్ని ఆలయ కమిటీ ప్రతినిధులకు అందజేశారు. దేవాలయ నిర్మాణం కోసం ఆర్థిక సహకారం అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ నిర్మాణం కోసం పూరింటి కుటుంబం పెద్ద ఎత్తున విరాళం అందించడం పట్ల ఆంజనేయ స్వామి కరుణా కటాక్షాలు ఆ కుటుంబానికి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శివారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రామన్న తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులు, అనాథలకు దుప్పట్ల పంపిణీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణానికి చెందిన "సర్వ ప్రజా సేవా ట్రస్టు ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న నిరాశ్రయ వృద్ధులు, అనాథలకు దుప్పట్లు పంపిణీ చేశారు. మానవతా దృక్పథంతో ప్రస్తుత చలికాలంలో ఆయా వర్గాలు ఎదుర్కొంటున్న రహదారుల పక్కన, దేవాలయాల వద్ద, ప్రభుత్వాసుపత్రి తదితర ప్రాంతాల్లో ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని దుప్పట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్టు ప్రతినిధులు మాట్లాడుతూ, మానవ సేవే మాధవ సేవ అనే నినాదంతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. సమాజంలో ఉన్న నిరాశ్రయులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సర్వ ప్రజా సేవా ట్రస్టు సభ్యులు పేర్కొన్నారు. కాగా ప్రజా సేవా ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలను వన్ టౌన్ సీఐ రాజగోపాల్ నాయుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు మునిరాజు, లోకేష్, డాక్టర్ రాజ్ కుమార్ తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కాలేజ్ మైదానంలో సంక్రాంతి సంబరాలు ఏర్పాట్లుపై పరిశీలించిన.. హరీష్ బాబు

ప్రజాభూమి, ధర్మవరం



శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ బాలుల కళాశాలలో నిర్వహించే సంక్రాంతి సంబరాలు ముగ్గుల పోటీలు ఏర్పాట్లు మంత్రి కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబు పరిశీలిం చారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ.., మంత్రి సత్య కుమార్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది అన్నారు. అదేవిధంగా ఈనెల 14వ తేదీ ఉదయం 5 గంటల 30 నిమిషాలకు భోగిమంటలతో పాటు సంక్రాంతి సంబరాలు అదేవిధంగా ధర్మవరం నియోజకవర్గం ఆడపడుచులచే ముగ్గుల పోటీలు, గ్రామీణ క్రీడల పోటీలు, రకరకాల అటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సినీ హీరో సాయి కుమార్, గాయకుడు గజల్ శ్రీనివాసులు హాజరవుతున్నారన్నారు. కావున ఈ నెల 14,15 తారీకు జరిగే సంక్రాంతి సంబరాలకి ధర్మవరం శాసనసభ నియోజకవర్గంలో ప్రజలందరూ కూడా రెండు రోజుల పాటు జరిగే సంక్రాత్రి సంబరాలను విజయవంతం చేయాలని కోరారు..

## ప్రభుత్వాసుపత్రిలో రక్తదాన శిబిరం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



వారధి సేవా చారిటబుల్ ట్రస్టు నిమ్మకాయల రాము, ప్రభుత్వ వైద్యశాల ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వాసుపత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. వివేకానందా జయంతి, జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ మాట్లాడుతూ, స్వామి వివేకానందా పేదలకు, నిస్సహాయులకు సేవ చేయడమే నిజమైన దైవారాధన అని బోధించారని పేర్కొన్నట్టు తెలిపారు. భారత జాతి ఔన్నత్యాన్ని, హిందూ ధర్మ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి వివేకానందుడు అని కొనియాడారు. అలాంటి మహోన్నత వ్యక్తి జయంతి రోజున రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, జనసేన నాయకులు ఉమేష్, కొల్లకుంట శేఖర్, భాస్కర్, హాస్పిటల్ కమిటీ సభ్యులు వెంకట రమణ, డాక్టర్లు జక్కా నరేంద్ర, గాయత్రి, తదితరులు పాల్గొన్నారు.

# నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

### -దేశ నిర్మాణంలో యువత కీలకం -బిట్ కళాశాల చైర్మన్ డాక్టర్ చంద్రమోహన్

ప్రజాభూమి, హిందూపురం టౌన్






యువత నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలని హిందూపురం పట్టణ సమీపంలోని బి.ఐ.టి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ చైర్మన్ డాక్టర్ చంద్రమోహన్, బెంగళూరుకు చెందిన ఇండియా సంస్థ మూవ్ సంస్థ చైర్మన్ ఆచార్య అజిత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాలలోని వివేకానంద విగ్రహానికి పూలమాలను వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువత ఆధ్యాత్మిక చైతన్యం, శాస్త్రీయ దృక్పథం, సాంకేతిక నైపుణ్యాలు, నైతిక విలువలను సమన్వయం చేసుకుంటూ విజయం దిశగా ముందుకెళ్లాలన్నారు. నేటి యువత నాయకత్వ లక్షణాలతో పాటు క్రిటికల్ థింకింగ్, ఇన్నోవేషన్ మైండ్‌సెట్, టెక్నాలజీ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. యువతే దేశ అభివృద్ధికి ప్రధాన శక్తిగా నిలుస్తారని, డిజిటల్ యుగంలో సాంకేతికతను సమాజ శ్రేయస్సు కోసం వినియోగించగలిగినప్పుడే సానుకూల మార్పులకు రూపకర్తలవుతారని తెలిపారు. స్వీయ విశ్వాసం, నైతిక విలువలు, నిరంతర అభ్యాసమే యువతకు బలమన్నారు. స్వామి వివేకానందుని ఆదర్శాలు నేటి యువతకు మార్గదర్శకమని తెలిపారు. విద్యార్థులు కేవలం డిగ్రీ సాధనకే కాకుండా స్కిల్ డెవలప్‌మెంట్, రీసెర్చ్ ఓరియెంటేషన్, సామాజిక బాధ్యత కలిగి ఉండాలని సూచించారు. చదువే విద్యార్థి యొక్క మొదటి కర్తవ్యమని, విద్య ద్వారా సమాజానికి సేవ చేయడమే నిజమైన విజ్ఞానమన్నారు. పూజ్య శ్రీ శ్రీ శ్రీ సహజానందగిరి స్వామీజీ తమ సందేశంలో భయాన్ని అధిగమించడం అంటే మన ఆలోచనలపై నియంత్రణ సాధించడమేనని పేర్కొన్నారు. నిస్వార్థ సేవ, మానవ విలువలు, ప్రతి వ్యక్తిలో దైవత్వాన్ని చూడగల దృష్టి యువతకు ఆధ్యాత్మిక స్థిరత్వంతో పాటు మానసిక సామర్థ్యాన్ని పెంచుతుందని చెప్పారు. ఇది విద్యా, సాంకేతిక రంగాల్లో విజయం సాధించడానికి దోహదపడుతుందని వివరించారు. ప్రిన్సిపాల్ డా. ఎ. రమేష్ తన ప్రసంగంలో స్వీయ నియంత్రణ, సమయ నిర్వహణ, క్రమశిక్షణ వంటి గుణాలు విద్యార్థి జీవితానికి ఫౌండేషన్ లాంటివని పేర్కొన్నారు. గ్లోబల్ స్థాయిలో జరుగుతున్న సాంకేతిక మార్పులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్ వంటి అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, వాటిని నైతికంగా వినియోగించడమే యువత బాధ్యతని సూచించారు. అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు స్వామి వివేకానందుడు -అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మేధాశక్తితో యువతను మేల్కొపిన స్వామి వివేకానందుడు యువతరానికి ఆదర్శప్రాయుడని స్థానిక అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ పేర్కొన్నారు. సోమవారం అదనపు జిల్లా కోర్టు ఆవరణలో వివేకానందుడి జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత ఏడిజేతో పాటు న్యాయవాదులు స్వామి వివేకానందుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, యువత ఉత్తమ భావాలతో సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. చేసే పని పట్ల నిబద్ధత కలిగి ఉండాలని తెలిపారు. ఓటమి చెందినప్పుడు నిరాశకు గురి కాకుండా మళ్లీ ప్రయత్నించి గెలుపు దిశగా ప్రయత్నాలు చేయాలని సూచించారు. వివేకానందుడు చెప్పినట్లు కర్తవ్యాలు నిర్వహించాలే తప్ప ప్రతిఫలం ఆశించవద్దన్నారు. భారత దేశంలో ఉన్న యువ సంపద మరే దేశంలో లేదని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం యువత చెడు అలవాట్లకు లోనై పెడదోవ పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. యువత అనవసర విషయాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సమయాన్ని వృథ చేసుకోకుండా మంచి ఆలోచనలతో ముందుకు వెళుతూ సమాజహితం కోసం పాటుపడాలని తెలిపారు. భారతదేశంలో ఉన్న యువత అనుకొంటే ఏదైనా సాధ్యమవుతుందన్నారు. స్వామి వివేకానందుడు చెప్పినట్లు సత్యం, అహింస, ఆధ్యాత్మిక, మంచి అలవాట్లను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సుదర్శన్, సత్యనారాయణ, రాజశేఖర్, మురళీ, మనోహర్, క్రిష్ణమూర్తి, వర్షారెడ్డి, ఆంజనేయులు, వీరసేన, భాను ప్రకాష్, సందీప్, అజయ్, ఆయా న్యాయస్థానాల సిబ్బంది పాల్గొన్నారు.

# భూసమస్యల పరిష్కారంలో వేగం పెంచండి

- ధర్మవరం ఆర్డీఓని కలిసి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత
- గత ప్రభుత్వం నిర్వాకం వలనే రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు
- ఆ రోజు జగన్ బొమ్మలపై ఐఏఎస్ లు ఎందుకు అభ్యంతరం చెప్పలేదో..?
- ఈ ప్రభుత్వం అన్ని సమస్యలకు పరిష్కారం చూపిస్తోందన్న ఎమ్మెల్యే సునీత




ప్రజా భూమి, ధర్మవరం



రాప్తాడు నియోజకవర్గంలోని మూడు మండలాల పరిధిలో ఉన్న భూసమస్యలకు వేగంగా పరిష్కారం చూపించాలని ధర్మవరం ఆర్డీఓకు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. భూ సంబంధిత సమస్యల పరిష్కారంపై ధర్మవరం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించే రెవెన్యూ క్లినిక్ కార్యక్రమానికి ఆమె వెళ్లారు. ఆర్డీఓ మహేష్ ను కలిసి ప్రస్తుతం పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ నేపథ్యంలో రైతుల నుంచి వస్తున్న విజ్ఞప్తులను వివరించారు. భూ వ్యత్యాసాలు, భూ వర్గీకరణ, విస్తీర్ణంలో మార్పులు, చేర్పులు సర్వే నంబరు తప్పిదాలు, జాయింట్ ఎల్పీఎంలు, మిగులు భూములువంటి వాటి గురించి వివరించారు. ఈ సమస్యల పరిష్కారంపై తహసీల్దార్లు, వీఆర్ఓలు ఇతర సిబ్బంది వేగంగా పని చేసేలా చూడాలని కోరారు. రైతులకు వీటిపై అవగాహన కల్పిస్తూ.. సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలన్నారు. దీనిపై ఆర్డీఓ కూడా సానుకూలంగా స్పందించారు. కొన్నింటికి అసైన్మెంట్ కమిటీలు ఏర్పాటు చేయాల్సి ఉంటుందని ఆర్డీఓ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ భూఆధారిత సమస్యల పరిష్కారంపై ఈ ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందన్నారు. అసైన్మెంట్ కమిటీ ఏర్పాటు చేయాలని ఇప్పటికే రెవెన్యూ మంత్రికి విజ్ఞప్తి చేసినట్టు చెప్పారు. గత ప్రభుత్వంలో రీసర్వే పేరుతో భూముల రికార్డులను అస్తవ్యస్తం చేశారన్నారు. పైగా తన సొమ్ము ఏదో ఇచ్చినట్టు పాసుబుక్కుల్లో జగన్ రెడ్డి తన ఫోటో వేసుకున్నారని విమర్శలు చేశారు. ఆ రోజు ఐఏఎస్ లు ఎందుకు దీనికి అడ్డు చెప్పలేదో అర్థం కావడం లేదన్నారు. మా ప్రభుత్వం వచ్చాక సమస్యల్ని పరిష్కరిస్తూ రాజముద్రతో పాసుపుస్తకాలు ఇస్తున్నామన్నారు. గతంలో జరిగిన తప్పుల్ని సరి చేస్తున్నామని.. ఇది రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జాయింట్ గా ఉన్న భూముల విషయంలో రైతులు ఒక నిర్ణయానికి రావాలని.. వీటిపై పంతంతో ఉంటే మీ పేరుతో ఎక్కువ భూములు చూపిస్తాయన్నారు. దాని వలన మీకు ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అందకపోవచ్చని అన్నారు. పరస్పరం అంగీకారంతో మీరు అధికారుల వద్దకు వెళ్తే.. మీరు మీకున్న పొలం ప్రకారం పట్టాదారు పాసుపుస్తకాలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు..

## జాతీయ యువజన దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నేత హరీష్ బాబు

### ధర్మవరం ఏరియా ఆసుపత్రిలో ఘనంగా రక్తదాన శిబిరం




ప్రజాభూమి, ధర్మవరం




ధర్మవరం పట్టణంలోని పోతుకుంట ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని, స్వామి వివేకానంద జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. స్వామి వివేకానంద చిత్రపటానికి హరీష్ బాబు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ.... జీవసేవనే శివసేవగా భావించి, సాటి మనిషి హృదయంలో సంతోషం నింపగలిగిన మానవుని జన్మ ధన్యమని స్వామి వివేకానంద బోధించారు. ఆ మహనీయుని స్ఫూర్తితోనే ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నాం. రక్తదానం ద్వారా అనేకమంది ప్రాణాలను కాపాడవచ్చు. ముఖ్యంగా యువత పెద్ద ఎత్తున ముందుకు రావడం అభినందనీయం అని తెలిపారు. రక్తదాన శిబిరాన్ని ధర్మవరం ఏరియా ఆసుపత్రి వైద్య సిబ్బంది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (ఏపీ ఎస్ఏసిఎస్), రక్త మార్పిడి సేవలు (బి టి ఎస్) సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ శిబిరంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు, యువత, శక్తి మైత్రి మహిళా సంఘం సభ్యులు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, పెద్ద సంఖ్యలో పాల్గొని మొత్తం 72 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. రక్తదానం చేసిన దాతలకు హరీష్ బాబు స్వయంగా సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. రక్తదానం ఒక మహత్తర సేవ అని, ప్రతి ఆరోగ్యవంతుడూ కనీసం సంవత్సరానికి ఒకసారి అయినా రక్తదానం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో మానవత్వం, సేవాభావం, యువతలో సామాజిక బాధ్యత మరింత బలపడుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ తిప్పేంద్ర నాయక్, ఆర్ఎంఓ హరి శ్రీనివాసులు, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీస్ డాక్టర్ వైష్ణవి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి లో ఆరవ హిందూ ఉపాధ్యాయ సమితి జాతీయ సమావేశం

### హిందూ ఉపాధ్యాయ సమస్యలపై నిరంతర పోరాటం - సమితి వ్యవస్థాపకులు ఆచార్య మహేష్ దేగల

ప్రజా భూమి,లేపాక్షి:




మండల కేంద్రమైన లేపాక్షిలోని ఆర్‌జె హెచ్ ఫంక్షన్ హాల్ లో హిందూ ఉపాధ్యాయ సమితి ఆరవ జాతీయ సమావేశం జరిగింది. హిందూ ఉపాధ్యాయ సమితి వ్యవస్థాపకులు ఆచార్య మహేష్ దేగల ఆధ్వర్యంలో జరిగిన జాతీయ సమావేశానికి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు, హిందూ సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపకులు ఆచార్య మహేష్ దేగల మాట్లాడుతూ, హిందూ ఉపాధ్యాయుల హక్కుల కోసం, సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేయడం జరుగుతుందన్నారు. హిందూ ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే సమితి దృష్టికి తీసుకురావాలని సూచించారు. హిందూ ఉపాధ్యాయ సమితి ఉపాధ్యాయులకు అండగా నిలుస్తుందని భరోసా కల్పించారు. ప్రధాన వక్త గాడి చేతన్ మాట్లాడుతూ, ఆధునిక సమాజంలో విద్యార్థులకు ధర్మ బోధన చాలా అవసరమన్నారు. హిందుత్వంపై వారికి అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలదశ నుండి హిందూ ధర్మాన్ని విద్యార్థులకు తెలపాలన్నారు. భగవద్గీత శ్లోకాలతో పాటు హిందూ ధర్మం, సంస్కృతిపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఈశ్వరప్ప మాట్లాడుతూ, విద్యార్థినులకు లవ్ జిహాదుల పట్ల సంపూర్ణ అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పాఠశాల స్థాయి నుండి విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. విద్యార్థినులు ఉన్నత స్థాయి వరకు చదివే విధంగా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో హిందూ ఉపాధ్యాయ సమితి ప్రతినిధులు, హిందూ ఉపాధ్యాయులు, హిందూ ఉపాధ్యాయ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 

మంగళవారం 13 జనవరి 2025

# పులివెందుల బస్టాండ్ లో ఘనంగా ఏపీఎస్ఆర్టీసీ 68వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- ఏపీఎస్ఆర్టీసీ ఫౌండేషన్ డే సందర్భంగా సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి దివ్యాంగులకు దుస్తుల వితరణ
- మహిళలకు ఉచిత ప్రయాణం -- ఆర్టీసీ సంస్థ ఔదార్యం - డిపోమేనేజర్ ప్రేమ్ కుమార్



ప్రజాభూమి, పులివెందుల

ప్రపంచంలోనే ప్రభుత్వ రంగంలో నడుస్తున్న అతి పెద్ద రోడ్డు రవాణాసంస్థగా గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో పేరు నమోదుచేసుకున్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డురవాణా సంస్థను ప్రజలు ఆదరించాల ని, ఉద్యోగులు కష్టపడి పనిచేసి, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి, తద్వారా రాబోయే తరాలకు, నూతన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా,ప్రతి ఉద్యోగ,కార్మిక సోదరుడు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని, స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత రవాణా సదుపాయమే కాకుండా, ముఖ్యమంత్రి ఆదేశాలతో త్వరలో దివ్యాంగులకు కూడా ఉచిత రవాణా సౌకర్యం కల్పించబోతున్నామని, ఏపీఎస్ఆర్టీసీ పులివెందు ల డిపో మేనేజర్ ప్రేమ్ కుమార్ పేర్కొన్నారు. ఏపీఎస్ఆర్టీసీ 68వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఆర్టీసీ మాజీ ఉద్యోగి, ప్రముఖ వ్యాపారవేత్త సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పులివెందుల ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిపో మేనేజర్, సహఉద్యోగులతో కలిసి సంస్థ ఫౌండేషన్ డే కేక్ కట్ చేసి కార్మికులకు, దివ్యాంగులకు అందించారు. అనంతరం సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సమకూర్చిన దుస్తులను వికలాంగు లకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా, సాధారణ ఉద్యోగిగా జీవితాన్ని ప్రారంభించి, స్వయంకృషితో ప్రముఖ రాజకీయ, వ్యాపారవేత్తగా ఎదిగిన చంద్రశేఖరరెడ్డిని ఉద్యోగులు దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. తదనంతరం ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ, 1932లో నిజాం రాష్ట్ర రైల్వే రోడ్డురవాణా సంస్థగా కేవలం మూడు డిపోలు, 27 బస్సులు, 166 మంది కార్మికులతో ప్రారంభమైన ఆర్టీసీ ప్రస్థానం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవిర్భావంతో 1958 జనవరి 11న ఏపీఎస్ఆర్టీసీ గా రూపాంతరం చెంది, దినదినాభివృద్ధి చెందుతూ, నేడు 11 వేలకు పైగా బస్సులతో, 55 వేల మందికి పైగా సిబ్బందితో , 128 డిపో లతో, 12 రీజియన్లు, 4 జోన్లతో, రోజుకు 72 లక్షల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేస్తూ, సగటున రోజుకు 44 లక్షల కిలోమీటర్లు ప్రయాణిస్తూ, రోజుకు 1 కోటి, 84లక్షల ఆదాయం సంపాదిస్తూ, ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉన్న మాతృసంస్థను మనందరం కాపాడుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు డా.ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ మేనేజర్ కుళ్లాయప్ప, ఆర్టీసీ ఉద్యోగ నాయకులు పిఎస్ఎన్ రావు, రామచంద్రా రెడ్డి, గోపాల్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు బిరుసు ప్రతాప్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# పేదల ఆరోగ్యానికి అండగా కూటమి ప్రభుత్వం

## అనారోగ్య బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ సతీమణి ఉమాదేవి

ప్రజాభూమి,పులివెందుల

వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ చికిత్స ఖర్చులు భరించలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందేలా శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని శ్రీమతి భూమిరెడ్డి ఉమాదేవి తెలిపారు.ఏసోమవారం ఆయన నివాసంలో 23 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.22,82,743/- విలువ గల చెక్కులను లబ్ధిదారులకు, వారి కుటుంబ సభ్యులకు శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి శ్రీమతి భూమిరెడ్డి ఉమా దేవి అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పేద ప్రజల ఆరోగ్యం పరిరక్షణే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, చికిత్స కోసం ఎవరూ ఆర్థిక ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని తెలిపారు. అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు , రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. తమ కష్ట సమయంలో ప్రభుత్వం అండగా నిలవడం ఎంతో ధైర్యాన్నిచ్చిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బొజ్జ మైసూరా రెడ్డి, తాళ్ళపల్లి వేంకటేశ్వర రెడ్డి, జ్ఞానేశ్వర్ నాయుడు, ముచ్చుమర్రి మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఐ, సిఐ ని కలిసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు



ప్రజాభూమి బ్యూరో అన్నమయ్య జిల్లా

లక్కిరెడ్డిపల్లి నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి నాయక్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శోభాను లక్కిరెడ్డిపల్లి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముమ్మ రెడ్డి బాబు రెడ్డి, ముమ్మిరెడ్డి ఎర్రం రెడ్డి భాస్కర్ రాజు లక్ష్మీనారాయణ ఆంజనేయులు తదితరులు కలిసి నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఐ,ఎస్ఐకి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా మండలంలోని శాంతి భద్రతలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని పలు విషయాలు చర్చించినట్టు ముమ్మిరెడ్డి బాబురెడ్డి తెలిపారు

# క్రీడాకారులను ఘనంగా సన్మానించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



ప్రజాభూమి, రాయచోటి

నేపాల్ వేదికగా గత డిసెంబర్ నెలలో నిర్వహించిన సౌత్ ఏషియన్ గోల్ షాట్ బాల్ ఛాంపియన్‌షిప్ లో భారత జట్టు ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం గెలుచుకుని దేశానికి గర్వకారణంగా నిలిచింది. ఈ విజేతలైన భారత జట్టులో కడప జిల్లాకు చెందిన రాచవీటి తేజేంద్ర, తిరుపతి జిల్లాకు చెందిన రెడ్డిచర్ల దేవిప్రియ పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా రవాణా, క్రీడాశాఖ ల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటిలోని తన పార్టీ ఆఫీసులో క్రీడాకారులను మరియు ఇండియా జనరల్ సెక్రటరీ రాజేంద్ర ప్రసాద్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి మనోహరెడ్డి, తిరుపతి జిల్లా కార్యదర్శి మురళి, రాయచోటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల జబీబుల్లా మొదలగు అసోసియేషన్ వారిని ఆత్మీయంగా ఆహ్వానించి సన్మానించారు. అనంతరం మంత్రి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీలంక, థయిలాండ్, మాల్దీస్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, నేపాల్ దేశాల జట్లతో పోటీపడి విజయం సాధించడం అత్యంత గర్వకారణమని, ఈ విజయంతో భారతదేశానికి అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు వచ్చిందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని క్రీడాకారులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

# నూతన హాస్పిటల్ వేడుకల్లో పాల్గొన్న బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజకవర్గ వర్గ ఇన్చార్జి రితీష్ రెడ్డి



ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్ల పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన "శ్రీ అభిరామ్ హాస్పిటలు చిన్నపిల్లల మరియు గర్భిణీ స్త్రీల ఆసుపత్రి ప్రారంభోత్సవ వేడుకలో బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి విజయమ్మ, బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ రితేష్ రెడ్డి, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోసన్న మరియు ఇతర ముఖ్య నేతలతో కలిసి పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి ఆసుపత్రి సేవలను ప్రారంభించడం జరిగింది. అత్యాధునిక సాంకేతికతతో, నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో మన పోరుమామిళ్లలో ఇలాంటి వైద్య సేవలు అందుబాటులోకి రావడం చాలా సంతోషకరం. ఈ ఆసుపత్రి నియోజకవర్గంలోని పేద, మధ్యతరగతి వర్గాలందరికీ అండగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అమ్మవారిశాలలో కూడారై ఉత్సవం

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలోని మెయిన్ బజార్లో వెలసిన 121 సంవత్సరాలు చరిత్ర గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ధనుర్మాసం పూజలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తోటంశెట్టి చంద్రశేఖర్ తెలిపారు. ధనుర్మాసం పూజల్లో భాగంగా సోమవారం ఆర్య వైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో గోదాదేవికి కూడారై ఉత్సవం భక్తీ శ్రద్ధలతో నిర్వహించామని ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగ్యేశ్వరమ్మ తెలిపారు. ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో గోదాదేవికి వేద మంత్రోచ్చారణతో నక్షత్ర హారతి, కుంభహారతి, మహా మంగళ హారతి ఇచ్చారు. అనంతరం తిరుప్పావై పాశురాన్ని ఆలపించారు. శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిదేవికి విశేష పూజలు నిర్వహించారు. మహిళా మండలి ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహిళలచే గోదాదేవికి పిండి వంటలు సమర్పించారు. అలాగే వాసవి మాతను పల్లకిలో కూర్చోబెట్టి భుజాల మీద ఆలయంలో ప్రాకారోత్సవం నిర్వహించినట్లు తెలిపారు. ఆర్యవైశ్య మహిళా మండలి సభ్యులు గోదాదేవి పాటలు పాడి భక్తిని చాటుకున్నారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు మిట్టా మోహన్ రావు, ఆర్యవైశ్య సంఘం,ఆర్యవైశ్య యువజన సంఘం, ఆర్యవైశ్య మహిళా మండలి, తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# నిరాశ్రయులు వసతిగృహాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాభూమి,పులివెందుల

నిరాశ్రయులు వసతి గృహాలను సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ సురేష్ బాబు కోరారు సోమవారం స్థానిక మున్సిప ల్ కార్యాలయంలో ఆయన యానిమేటర్లతో కలిసి నిరాశ్రయులను వసతి గృహంలో చేర్చేందుకు కరపత్రాలను విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అనాథలు, భిక్షాటన చేసే వారి కోసం నిరాశ్రేయుల వసతి గృహాన్ని ఏర్పాటు చేసి వారికి భోజనం తో పాటు అన్ని వసతులు కల్పిస్తుందన్నారు. అలాగే నిరుపేదలు గ్రామాల నుంచి పట్టణానికి ఆసుపత్రికి వచ్చినవారు, పని నిమిత్తం పట్టణానికి వచ్చిన రైతులు నిరాశ్రయుల వసతి గృహంలో ఉండవచ్చు అన్నారు.9908954607కు ఫోన్ చేసి వసతి గ్రహంలో చేరాలని ఆయన కోరారు.



# సంక్రాంతికి ఊరు వెళ్తున్నారా.. పోలీసులకు సమాచారం ఇవ్వండి

## ప్రజల అప్రమత్తతోనే దొంగతనాల నివారణ సాధ్యం-సీఐ సీతారామిరెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



సంక్రాంతి పండుగకు ఊరు వెళ్తున్నారా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అర్బన్ సీఐ సీతారాం రెడ్డి ప్రజలను కోరారు. సంక్రాంతికి పండుగ పురస్కరించుకొని చాలామంది సొంత గ్రామాలకు, బంధువుల గ్రామాలకు వెళుతుంటారని అలా ఊరు వెళ్లే ప్రజలు సమాచారం ఇవ్వడం వల్లన వారి ఇళ్ల పై ప్రత్యేక నిఘా ఉంచి దొంగతనా లను జరగకుండా గస్తీ పెంచుతామన్నారు. ఎల్ హెచ్ ఎం ఎస్ సిస్టం యాప్ ఇంటికి రక్షణగా నిలుస్తుందన్నారు. విలువైన వస్తువులు గృహాల్లో ఉంచకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవా లన్నారు ప్రజల అప్రమత్తతోనే దొంగతనాల నివారణ సాధ్యమవుతుందన్నారు.

# మా భూమి మాకు ఇప్పించండి

## -ఆర్డీవోకు వినతి



ప్రజాభూమి,పులివెందుల

మా భూమి మాకు ఇప్పించండి అని చెన్నకేశవరెడ్డి, ఆయన కుమారుడు ముచ్చుమర్రి మహేష్వర్ రెడ్డి లు ఆర్డిఓ చిన్నయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ లింగాల మండలం లింగాల గ్రామంలో సర్వే నెంబర్ 436/ 1లో ఉన్న 9.56 సెంట్ల భూమిని 1978 వ సంవత్సరంలో పట్టణంలోని రిజిస్టర్ కార్యాలయం లో లింగాల కు చెందిన వెన్నపూస కేశవరెడ్డి, చెన్నారెడ్డి,అశ్వర్థ రెడ్డి, రామిరెడ్డి లు తమ తల్లి మస్తానమ్మ పేరిట రిజిస్టర్ చేయించడం జరిగింద న్నారు. తమ తల్లిదండ్రులు చనిపోవడంతో లింగాలకు చెందిన వెన్నపూస సుబ్బారెడ్డి కుమారులు వెన్నపూస ప్రతాపరెడ్డి వెన్నపూస రాందాసులు తమ భూమిని అడంగల్ లో వారి పేర్లు ఎక్కించుకున్నారన్నారు. అలాగే బ్యాంకుల్లో మార్టికేజ్ లోన్ కూడా తీసుకున్నారన్నారు. ఇప్పటి కైనా విచారణ చేపట్టి వన్ బి,అడంగలలో తమ పేరును ఎక్కించి మా భూమిని మాకు ఇప్పించాలని ఆయన ఆర్డిఓకు వినతిపత్రం అందజేసినట్లు చెన్నకేశవరెడ్డి తెలిపారు.

# యువత స్వామి వివేకానందను స్ఫూర్తి గా తీసుకోవాలి

## పలువురు రక్తదానం చేసిన యువకులు

ప్రజాభూమి, పులివెందుల



యువత స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకో వాలి అని దిశా సీపీవో ఆనంద్ కుమార్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లు పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద జయంతి మరియు జాతీయ యువజన దినోత్సవం పురస్క రించుకొని పులివెందుల పట్టణం లోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి రక్తనిధి యందు దిశా సీపీవో ఆనంద్ కుమార్, స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు లతో పాటు 20 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత దేశానికి స్వామి వివేకానంద చేసిన సేవలను స్మరించుకోవాలని, ఆయనను స్ఫూర్తి తో దేశానికి వెన్నెముక లా నిలవాలని,చెడు వ్యసనాల పై ఉక్కు పాదం మోపి సమాజం పట్ల గౌరవం గా అటు దేశ సేవ లోను, ఇటు సామాజిక సేవలోనూ యువత ముందు ఉంటూ అందరికి ఆదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమం లో ఐసీటీసీ, ఎస్ టి ఐ కౌన్సిలర్ లు వెంకటసుబ్బయ్య, బాదల్ వలి,రక్తనిధి సిబ్బంది పాల్గొన్నారు.

# మా భూములు అక్రమార్కుల నుండి కాపాడండి



ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య జిల్లా

మా భూములు కొంతమంది అక్రమార్కులు మాకు తెలియకుండా ఆన్లైన్ చేసుకున్నారని, మా భూములు అక్రమార్కుల నుండి రక్షించాలని బాధితులు కొండూరు వెంకటరామ రాజు, కొండూరు రఘునాథరాజు, కొండూరు సుబ్బరాజు, వెంకట్రామ రాజు, నాగరాజు, యన్నపద్ద వెంకటసుబ్బన్న, ఉమాపతి రెడ్డి, మహబూబ్ భాష, ఖాసిం భాషా, షేక్ జబ్బార్, సాహెబ్, షేక్ దర్బార్ భాష, షేక్ తాజ్ భాషా, సోమవారం లక్కిరెడ్డిపల్లి మండల తాహసిల్దార్ క్రాంతి కుమార్ కు, ఎస్.ఐ. శోభ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి గ్రామ పరిధిలోని గద్దగుండ్ల రాచపల్లి పొలంలో సర్వే నెంబర్ 625 లో 7-18 ఎకరాలు, సర్వేనెంబర్ 626లో 6-24 ఎకరాలు, సర్వే నెంబర్ 614లో 19- 68 ఎకరాలలో గద్దగుండ్ల రాచపల్లకి చెందిన కొంతమంది వ్యక్తులు మా భూములు అక్రమంగా ఆన్లైన్ చేసుకున్నారని, అలాగే తహసిల్దార్ కార్యాలయంలో తండ్రి కంటే కుమారునికి ముందుగానే 317 బోగస్ ఖాతా సృష్టించారని తహసీల్దార్ క్రాంతి కుమార్‌కు వివరించారు. వారి నుంచి మా భూములు రక్షించాలని వారు కోరారు. పూర్వకాలంలో స్థిరాస్తులు వారసత్వ భూములను విక్రయించినప్పుడు కొన్నామని అంతేగాకుండా వారసత్వ భూములు మరి కొంతమందికి ఇచ్చారని ఈ భూములు తమయే అంటూ అక్రమంగా వీలు నామా అనే దొంగ అగ్రిమెంట్ సృష్టించి బోగస్ రిజిస్ట్రేషన్ చేయించుకొని ఆన్లైన్లో చేసుకున్నారన్నారు. పూర్తిస్థాయిలో రికార్డులను తనకీ చేసి, గ్రామస్థులను పూర్తి స్థాయిలో విచారించి సర్వే చేసి మాకు న్యాయం చేయాలని బాధితులు కోరారు. పూర్తి స్థాయిలో రికార్డులను తనకీ చేసి అర్జీలో కనబరిచిన సర్వే నంబర్లకు ఎండాస్ చేసి ఇస్తామని బాధితులకు హామీ ఇచ్చారు.

# పేద విద్యార్థికి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రూ.10000/- ఆర్థిక సహాయం



ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య జిల్లా

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ - లక్కిరెడ్డిపల్లె శాఖ - అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం పెద్దపల్లి గ్రామానికి చెందిన దండు. ఆంజనేయులు కుమార్తె దండు.సున్ని కడప అర్చన నర్సింగ్ కాలేజీలో నర్సింగ్ చదువుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న సమయంలో మానవతా సభ్యుడు ఓబులేసు సంప్రదించగా చివరి నెలవారీ సమావేశంలో యూనిట్ సభ్యుల దృష్టికి చేర్చి చర్చించి ఆత్మీయ సహకారంలో భాగంగా ఆర్థికంగా సహాయం చేయాలని నిర్ణయించినారు. ఆత్మీయ సహకారం లో భాగంగా సోమవారం నలంద హై స్కూల్ నందు ఆ విద్యార్థికి అధ్యక్షుడు టీ ఉమాపతిరెడ్డి, సెక్రటరీ వీర.నాగిరెడ్డి గారు చేతుల మీదుగా 10,000/- లను దండు.సన్నీ కి అందజేసినారు. కార్యక్రమంలో అధ్యక్షుడు టి.ఉమాపతి రెడ్డి, సెక్రటరీ వీర నాగిరెడ్డి, కన్వీనర్ ఆరె.శివయ్య, ఉపాధ్యక్షుడు ఫకీరయ్య, జాయింట్ సెక్రెటరీ ఓబులేసు, ఈసీ అవేర్నెస్ బోనాల ధనుంజయ, ఈసీ ఎమర్జెన్సీ, పసుపులేటి ఆంజనేయులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద మాటలు సమాజానికి నూతనోత్తేజం నింపే ఆణిముత్యాలు

- స్విమ్స్ సంచాలకలు మరియు ఉపకులపతి డా.ఆర్.వి.కుమార్
- స్విమ్స్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో 'జాతీయ యువజన దినోత్సవం'






ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి

శ్రీవేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం నేషనల్ యూత్ డే. సందర్భంగా స్విమ్స్ ఎన్.టి.ఆర్. సర్కిల్ వద్ద స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.ఆర్.వి.కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. స్విమ్ నుండి ఎస్.వి.మెడికల్ కళాశాల వరకు 2 కి.మీ పరుగు నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్ తెలియజేశారు. స్విమ్స్ సంచాలకలు మరియు ఉపకులపతి డా.ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ..ఆధునిక భారతదేశ నిర్మాతలలో ముఖ్యంగా చెప్పుకొదగ్గ వ్యక్తి శ్రీస్వామి వివేకానంద ప్రపంచంలో ఆధ్యాత్మికత అనేది తలమానికమైదని ఆ ఆధ్యాత్మిక బలంతోటి ఈ జాతిని పునరుజ్జీవనం చేయాలని గొప్ప సంకల్పంతో ముందుకెళ్లారు. కేంద్ర ప్రభుత్వం కూడా స్వామి వివేకానంద ఇచ్చినటువంటి ప్రభుత్వ భారత్ అవేకెనింగ్ ఇండియా నినాదంతో ప్రస్తుతం వికసిత్ భారత్‌గా జరుపుకుంటున్నామన్నారు. ఆయన బోధనలు ఎప్పటికీ యువతకు స్ఫూర్తినిస్తాయని ఆయన ప్రసంగాలు యువకుల్లో చైతన్యం నింపుతాయని పేర్కొన్నారు. భారతదేశ ఆధ్యాత్మిక విలువలను ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద. ఆయన బోధనలు యువతలో స్వీయ చైతన్యాన్ని రగిలిస్తాయన్నారు. ఆయన జన్మదినమైన జనవరి 12న జాతీయ యువజన దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. భారత ప్రభుత్వం 1984 సం, నుండి జనవరి 12న జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించింది. 1985 నుంచి ప్రతి సంవత్సరం ఈ దినోత్సవాన్ని జరుపుకుంటూ.. వివేకానందుడి ఆదర్శాలను కొనసాగిస్తోంది. ఈ రోజును 'యువ దివస్' అని కూడా పిలుస్తారు. స్వామి వివేకానంద జనవరి 12, 1863న ఉత్తర కలకత్తాలో నరేంద్రనాథ్ దత్తగా జన్మించారు. 19వ శతాబ్దపు ఆధ్యాత్మికవేత్త రామకృష్ణ పరమహంస ప్రధాన శిష్యుడైన ఆయన, హిందూమత పునరుజ్జీవనానికి ప్రధాన శక్తిగా నిలిచారని, యోగా, వేదాంత తత్వాలను ప్రపంచానికి పరిచయం చేశారు. ఈ సంవత్సరం స్వీయచైతన్యాన్ని రగిలించండి, ప్రపంచం పై ప్రభావం చూపండి అనే థీమ్‌తో నిర్వహించుకుంటున్నమన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీపద్మావతి మెడికల్ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డా.నాగరాజ్, స్విమ్స్ అల్లైడ్ హెల్త్ సైన్సెస్ ప్రిన్సిపాల్ డా. మధుబాబు, ఫిజియోథెరపి ప్రిన్సిపాల్ డా.మాధవి, రేడియాలజీ విభాగాధిపతి డా.విజయలక్ష్మి, కమ్యూనిటీ మెడిసిన్ వైద్యులు డా.లలిత్ డా.అంజుడి ఆదే ఇతర వైద్యులు మరియు స్విమ్స్ డిప్యూటీ రిజిస్ట్రార్ డా.యర్రామరెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ పి.ఆర్వి. రాజశేఖర్, ఎం.ఎస్.డబ్ల్యూ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

# రామచంద్రపురం బీసీ సంక్షేమ సంఘం నూతన కమిటీ నియామకాలు

## మండలఅధ్యక్షులుగా ఎస్. కోటి యాదవ్ (ముక్కోటి)



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు ఆదేశాల మేరకు, తిరుపతి జిల్లా అధ్యక్షులు కంభం లోకయ్య ఆధ్వర్యంలో ఆదివారం నూతన కమిటీల నియామకం జరిగింది. బీసీల బలోపేతం, హక్కుల పరిరక్షణ కోసం ఈ కమిటీలు నిరంతరం పనిచేస్తాయని జిల్లా అధ్యక్షులు తెలిపారు. వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.కే. యాదవ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘుపతి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగరాజ్ గౌడ్,రాయలసీమ ఇన్‌చార్జ్ శ్రీ జ్ఞాన జగదీష, జిల్లా ప్రధాన కార్యదర్శి మధు మార్గచార్యులు లిజిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి శ్రీమతి పి. జ్యోతి లి ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ నాగేంద్ర ఎంప్లాయిస్ గవర్నమెంట్ అధ్యక్షులు జిల్లా ఆనంద్ పాల్గొన్నారు. అలాగే వెంకటగిరి, సూళ్లూరుపేట, కోడూరు నియోజకవర్గాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు. రామచంద్రపురం మండల అధ్యక్షులుగా ఎస్. కోటి యాదవ్ ( ముక్కోటి ) ,మండల మహిళా ప్రధాన కార్యదర్శిగా శ్రీమతి జానకి రామయ్య మండల ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. ఆర్.సి.పురం మండల ప్రధాన కార్యదర్శిగా పలందమాచారి నియమితులయ్యారు.



# సంక్రాంతి సంబరాలు అంటే ఆత్మీయులతో ఆనందం పంచుకోవడమే




ప్రజాభూమి ప్రతినిధి – కోట

నెల్లూరు జిల్లా కోట మండలం తిన్నెలపూడి గ్రామానికి విచ్చేయుచున్న బంధువులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం. బ్యానర్ ను ఏర్పాటు చేశాం అని తిన్నెలపూడి పంచాయితీ సెక్రటరీ రియాజుద్దీన్ తెలియజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రెటరీ రియాజుద్దీన్ మాట్లాడుతూ..తెలుగు వారికి అత్యంత ఇష్టమైన, పెద్ద పండుగ 'సంక్రాంతి'. ఇది కేవలం పంటల పండుగ మాత్రమే కాదు, మన సంస్కృతీ సంప్రదాయాలకు, కుటుంబ బంధాలకు ప్రతీక. భోగి మంటలు, రంగు రంగుల రంగవల్లులు, గొబ్బెమ్మలు, హరిదాసు కీర్తనలు, బసవన్నల దీవెనలతో పల్లెలు కళకళలాడే అద్భుతమైన సమయం ఇది. దురదృష్టవశాత్తు, ఈ మధ్య కాలంలో సంక్రాంతి అంటే కోడి పందాలు, పేకాట రాయుళ్ల హడావిడి అనే భావన పెరిగిపోతోంది. "సరదా కోసం" అని మొదలుపెట్టే ఈ అలవాట్లు, చాలా కుటుంబాల్లో విషాదాన్ని నింపుతున్నాయి. కష్టపడి సంపాదించిన డబ్బును క్షణాల్లో పందాల్లో పోగొట్టుకోవడం వల్ల కుటుంబం ఆర్థికంగా చితికిపోతుంది. పండుగ పూట ఇంట్లో నవ్వులు ఉండాలి కానీ పందెంలో ఓడిపోయిన గొడవలు, ఆందోళనలు కాదు. మనం చేసే పనులే మన పిల్లలకు ఆదర్శం. పండుగ నాడు పెద్దలే జూదంలో మునిగిపోతే, పిల్లలు కూడా అదే దారిలో వెళ్లే ప్రమాదం ఉంది. సంక్రాంతిని ఆనందంగా జరుపుకుందాం!..అని అన్నారు...

# కొమ్మికాలువ దురాక్రమణను అడ్డుకోండి





ప్రజాభూమిప్రతినిధి – నగరి

కొమ్మికాలువ దురాక్రమణను అడ్డుకోవాలంటూ సీపీఐ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య పార్టీ నాయకులతో కలిసి నగరి పట్టణ ప్రధాన రహదారిలో రాస్తారోకో చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొమ్మికాలువ ఆక్రమణలకు గురౌతున్నా మున్సిపల్ అధికారులు చోద్యం చూస్తున్నారన్నారు. నగరిలో ఉన్న ప్రధాన కాలువలు దురాక్రమ కాకుండా కాపాడాలని కోరారు. పట్టణానికి నడిబొడ్డున ఉన్న కొమ్ము కాలువ ఆక్రమణకు గురవుతోందని పలుమార్లు విన్నవించుకున్నా మున్సిపల్ అధికారులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. కాలువలను ఆక్రమించి ఆక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను తొలగించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ వర్షం వస్తే నగరిలో నీరు పోయేందుకు కాలువ లేవు రోడ్లు పైన ప్రవహిస్తోందన్నారు. ఉన్న కాలువలను కూడా ఆక్రమిస్తుంటే భవిష్యత్తులో మురికి నీళ్ళు పోవడానికి కూడా కాలువలు ఉండవన్నారు. రోడ్డుపై వాహనాలు ఆగిపోవడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న మున్సిపల్ అధికారులు, సర్వేయరు, ఎస్ఐ నిరసన కారులతో చర్చించారు. కాలువలను కొలతలు తీసి ఇబ్బంది లేకుండా చేస్తామని, ఆక్రమణలు ఉంటే తొలగిస్తామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్, పార్టీ నాయకులు భాష, శిరొధిన్, ఏసయ్యా పాల్గొన్నారు.



# చర్చిలో ముందస్తు సంక్రాంతి





ప్రజాభూమిప్రతినిధి – నగరి

సంక్రాంతి పండుగను ముందస్తుగా స్థానిక సీఎస్ఐ ఈస్ట్ పాస్టరేట్ చర్చిలో నిర్వహించడం ప్రత్యేకత సంతరించుకుంది. ఈ సందర్భంగా ప్రెస్‌బ్రైటర్ రెవరెండ్ టి.రాజాప్రభు ఆధ్వర్యంలో చర్చిలో రంగవల్లులపై చెరకు గడలు, పొంగలి కుండలు ఏర్పాటు చేసి సంక్రాంతి వాతావరణాన్ని తలపించారు. ఉట్టికొట్టే కార్యక్రమాలను నిర్వహించి ముందస్తు సంక్రాంతి సంబరాలు చేసుకున్నారు. అందరికీ మంచి జరగాలంటూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ మాట్లాడుతూ పండుగలు మతాలకు అతీతమన్నారు. ప్రార్థన అనంతరం అందరికీ చక్కెర పొంగలి, చెరకు గడలను అందించారు. ఈ కార్యక్రమంలో పన్నూరు పాస్టరేట్ ప్రెస్‌బ్రైటర్ రెవరెండ్ కనకరాజ్, ఇరుగువాయి డీకాన్ రెవరెండ్ ఈసాక్‌సామ్యుయేల్, నగరి ఈస్ట్ పాస్టరేట్ సెక్రటరీ వి.జ్యోష్నా, ట్రెజరర్ డీసీఎ దివ్యకుమారి, క్రైస్తవులు పాల్గొన్నారు.

# స్విమ్స్ ఆధ్వర్యంలో కెవిబి పురం, సదాశివపురంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ -వైద్యాధికారి డాక్టర్ బిఎల్. రామ్ నాయక్

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి





టీటీడీకి చెందిన తిరుపతి వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ ఆధ్వర్యంలో సోమవారం కెవిబి పురం పిహెచ్సీలో.. సదాశివపురం సచివాలయంలో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారి డాక్టర్ బిఎల్. రామ్ నాయక్ తెలిపారు. ముందుగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యల పై అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్, నోడల్ ఆఫీసర్లు డాక్టర్ టివిడి.ప్రత్యూష, డాక్టర్ ఎం.లలిత్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పద్మావతి, డాక్టర్ హరిత, సర్పంచ్ జి.రామ్మోహన్ వర్మ, పంచాయతీ కార్యదర్శి జ్యోతికుమార్, స్థానిక నాయకులు గోవిందస్వామి, ప్రభాకర్, కుమారస్వామి, ఎంఎల్ హెచ్ అనిత, ఏఎన్ఎం శరణ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు...

# ఆరూరు పంచాయతీ గ్రామంలో దళితుల ఆవేదన

- ఆరూరు దళితుల భూములు తరుమారు చేసిన సర్వేయర్లు
- న్యాయం జరగకపోతే ఆత్మహత్య దిక్కు దళితుల ఆవేదన
- లిదళితుల కడుపు కొట్టిన అధికారులను సస్పెండ్ చేయాలి ప్రజల డిమాండ్



ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు

చిట్టమూరు మండలం ఆరూరు పంచాయతీ గ్రామంలో దళితులపై జరిగిన అన్యాయం జిల్లా వ్యాప్తంగా కలకలం రేపుతోంది.గ్రామ సర్వేయర్లు లంచాలు మింగి బడుగు బలహీన ప్రజల కడుపు కొట్టిన ఘటన వెలుగులోకి వచ్చింది. నిరక్షరాస్యులైన దళితులు,కూలి పనులకు వెళ్లే అమాయకులు ఈ దుర్వినియోగానికి బలయ్యారు.కంటేపల్లి నాగరాజు, కంటేపల్లి మస్తాన్ కొనుగోలు చేసిన భూములు సర్వేయర్ల లంచాల వలలో చిక్కుకున్నాయి.ఎఫ్ ఎం బి చలానాలు కట్టకుండా గ్రామస్తులపై ఎంక్వైరీ చేయకుండా జారీ చేయబడ్డాయి.గవర్నమెంట్ స్కెచ్‌లు తారుమారు చేసి ఆర్ఓఆర్లు చేయించి దళితుల హక్కులు దోచుకున్నారు.దళితుల కడుపు కొట్టిన ఈ వైనం గ్రామంలో తీవ్ర ఆవేదనకు దారితీసింది. గ్రామ పెద్దలు, రైతులు కలసి అర్జీలు పెట్టినా న్యాయం జరగలేదు. నెల రోజులుగా సర్వేయర్లు కాలయాపన చేస్తూ సమస్యను పరిష్కరించకుండా వాయిదా వేస్తున్నారు. పొజిషన్‌లో ఉన్న దళిత రైతులు న్యాయం కోసం ఎదురు చూస్తున్నారు.మండల సర్వేయర్, మండల తహసిల్దార్, జిల్లా అధికారులు ఈ అంశంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.అధికారుల నిర్లక్ష్యం దళితుల ఆవేదనను మరింత పెంచుతోంది.మాకు న్యాయం జరగకపోతే ఆత్మహత్య శరణం తప్పద అని దళితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో వాతావరణం ఉద్రిక్తంగా మారింది. ప్రజలు అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లంచాల వలలో న్యాయం తలకిందులవడం ప్రజాస్వామ్యానికి మచ్చ అని గ్రామ పెద్దలు వ్యాఖ్యానించారు. దళితుల హక్కులు కాపాడాల్సిన సర్వేయర్లు వారిని మోసం చేశారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ప్రజలు దళితుల కడుపు కొట్టిన అధికారులను శిక్షించాలి అని డిమాండ్ చేస్తున్నారు.గ్రామంలో నిరసనలు,ఆందోళనలు ఉధృతమవుతున్నాయి.స్థానిక నాయకులు కూడా ఈ అంశంపై స్పందించాల్సిన పరిస్థితి ఏర్పడింది.దళితుల ఆవేదనను పట్టించుకోని అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.లంచాలు మింగి న్యాయం తలకిందుల చేసిన సర్వేయర్లను సస్పెండ్ చేయాలి అని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.జిల్లా అధికారులు వెంటనే స్పందించి దళితులకు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.ఈ ఘటనపై విచారణ జరిపి నిజాలను వెలికితీయాలని ప్రజలు ఆశిస్తున్నారు.దళితుల భూములు తిరిగి వారికి అప్పగించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవని హెచ్చరిస్తున్నారు.మా జీవనాధారం భూమి దానిని దోచుకుంటే మాకు జీవితం లేదు" అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి - ఎంవీఐ వాసుదేవరెడ్డి





ప్రజాభూమిప్రతినిధి – నగరి

ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వాసుదేవరెడ్డి తెలియజేశారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా సోమవారం నగరి పోలీస్ శాఖ, టాక్సీ డ్రైవర్లు, వాహన విక్రయ షోరూమ్ నిర్వాహకులతో కలిసి హెల్మెట్ వాడకంపై ప్రజల్లో అవగాహన కల్పించేలా హెల్మెట్ ధరించి వాహనాలు నడుపుతూ ర్యాలీ నిర్వహించారు. మండపం సర్కిల్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ రక్షణ లేని ప్రయాణం ప్రమాదకరమని ప్రతి వాహనదారుడు ప్రాణ రక్షణ కోసం హెల్మెట్ తప్ప నిసరిగా ధరించాలని అన్నారు. మోటారు వాహన చట్టం 1988, సెక్షన్ 129 ప్రకారం ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించాలన్నారు. బ్యూరో ఆఫ్ ఇండియాన్ స్టాండర్ట్స్ ప్రకారం ఐఎస్4151 ఉన్నదే వాడాలన్నారు. మోటారు వాహనాల చట్టం 138ఎఫ్ మేరకు డీలర్ ద్విచక్రవాహన అమ్మేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్‌తోపాటు అమ్మాలన్నారు. రోడ్డు ప్రమాదాల్లో మరణాలను తగ్గించేందుకు ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తితోపాటు వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనే సుప్రీంకోర్టు మార్గదర్శకాలను అందరూ పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ హిమశేఖర్, సిబ్బంది యేసురత్నం, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద స్వామి జయంతి

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో స్వామి వివేకానంద జయంతిని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం స్కౌట్స్ మాస్టర్ ఎస్ కె.అజారుద్దీన్ మాట్లాడుతూ..వివేకానంద ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకుని నడుచుకోవాలని ప్రతి ఒక్కరూ సామాజిక సేవల్లో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్ సుబ్రహ్మణ్యం, వెంకటేష్, ధనుష్, ఏపీజే అబ్దుల్ కలాం స్కౌట్ ట్రూప్ విద్యార్థులు పాల్గొన్నారు...



# ప్రజలందరికీ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సంక్రాంతి శుభాకాంక్షలు



ప్రజాభూమి ప్రతినిధి నారాయణ వనం

సత్యవేడు నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగ భాగ్యాలను అందించే భోగి కొత్త కాంతులు తెచ్చే సంక్రాంతి,కనుమ, కొండచుట్టు పండుగలను అందరూ ప్రశాంత వాతావరణంలోఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.సత్యవేడు నియోజకవర్గం లోని దాదాపు 2.20 లక్షల మంది రైతులు, నిరుపేదలు, వ్యవసాయ కూలీ కుటుంబాల్లో ఈ పండుగ కొత్త వెలుగులు తెస్తుందని ఆదిమూలం అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వం, మంత్రి వర్యులు నారా లోకేష్ అడుగు జాడల్లో రాష్ట్రం సమగ్రాభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా దేవుణ్ణి ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ ఏడాది కూడా వర్షాలు సంవృద్ధిగా కురిసి అన్నదాతలు, అన్నీ వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అభిలషించారు.

# మహిళలకు పెరటి కోళ్ల పంపిణీ

## మహిళలలు ఆర్ధికంగా ఎదిగేందుకు కూటమి ప్రభుత్వం కృషి - కూటమి ప్రభుత్వం మరో సంక్షేమం

ప్రజాభూమి ప్రతినిధి – కోట





నెల్లూరు జిల్లా కోట మండలం కోట ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో 100 యూనిట్ల పెరటి కోళ్ల పొదుపు మహిళలకు టీడీపీ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ మాట్లాడుతూ..పెరటి కోళ్ల పంపిణీ వలన ఎన్నో లాభాలు 365 రోజులు గుడ్లు పెడతాయి. అలాగే మంచి పౌష్టికాహారం లభిస్తుంది పెంపకం ద్వారా చిరు వ్యాపారంగా మార్చుకొని ఆదాయం వనరులు పొందవచ్చు అని అన్నారు. పొదుపు మహిళలకు పెరటి కోళ్ల పంపిణీ మరియు రైతులకు పురుగుల మందు పిచికారి స్పెయర్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ కోట మండల అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్.జలీల్ అహ్మద్, పెన్నా.చెరువు ఆయకట్టు నీటి సంఘం అధ్యక్షులు నెల్లూరు మోహన్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ ప్రమీల, కోట మండలం ఎంపీపీ సౌజన్య, కోట మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తిరుమలశెట్టి.కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి సిద్ధపరెడ్డి.పోలమ్మ, ఎంపీటీసీలు షేక్.షంషుద్దీన్, దారా.సురేష్, రఘుబాబు, అక్బర్ బాషా, గూడూరు కిరణ్, కర్లపూడి కోటి, కోట మండల ఎమ్మార్వో జయ జయ రావు, కోట మండలం ఎంపీడీవో దిలీప్ నాయక్, ఏపీఎం, మరియు తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు...

## అవినీతిని అరికట్టే వజ్రాయుధం ఆర్టీఐ

### సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఉమ్మడి జిల్లాల ఇంచార్జ్ గా భాగ్యరాజ్- రెండో సారి ఏకగ్రీవ ఎన్నిక

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీ పురం



ఆర్టీఐ సమాచార హక్కుచట్టం సాధన కమిటీ ఉమ్మడి చిత్తూరు, తిరుపతి జిల్లా ల ఇంచార్జ్ గా కేవీబీపురం మండలం, పెరిందేశం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ వెట్టి. భాగ్యరాజ్ ను రెండో సారి ఏకగ్రీవంగా జిల్లా కమిటీ ఎన్నుకున్నట్టు జాతీయ అధ్యక్షులు డా.చంటిముదిరాజ్ గురువారం నియామక ఆదేశాలు జారీ చేసారు.ఈ సందర్భంగా భాగ్యరాజ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతొ కమిటీ లో రెండో సారి అవకాశం కల్పించిన జాతీయ అధ్యక్షులు డాక్టర్. చంటి ముది రాజ్ తొ పాటు రాష్ట్ర,జిల్లా కమిటీ నేతలు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కమిటీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. సమాజంలొ పేరుకుపోతున్న అవినీతిని గాడిలొ పెట్టేందుకు ఆర్టీఐ చట్టం ఒక వజ్రాయుధం అన్న విషయా న్ని ప్రతీ ఒక్కరూ గ్రహించేలా పల్లెల్లొ అవ గాహనా కార్యక్రమాలు చేపట్టి, యువత ను చైతన్య వంతులను చేసేందుకు పోరా డుతానని పేర్కొన్నారు. భాగ్యరాజ్ కు జిల్లా ప్రజా ప్రతినిధులు, మండల్ ముఖ్య పాలకులు అభినందనలు తెలిపారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేయండి - ఎంపీపీ భాస్కర్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి – నగరి



నింద్ర మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని నింద్ర ఎంపీపీ భాస్కర్ రెడ్డి అధికారులకు సూచించారు సోమవారం మండలంలోని మండల స్థాయి అధికారులను కలిసి అభివృద్ధిపై చర్చించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న అభివృద్ధి వనులను పెండింగ్ లేకుండా వేగవంతం చేయాలని అదేవిధంగా భూ సమస్యలు లేకుండా భూ సమస్యలపై వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని అదేవిధంగా రోగులకు ఇబ్బంది లేకుండా రాత్రి 9 గంటల వరకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివ ప్రసాద్ వర్మ .తాసిల్దార్ ఈశ్వర్. ప్రాథమిక ఆరోగ్య వైద్య అధికారిని సుమలత. వినీషా. నాయకులు రవికుమార్. వెంకటేశ్వర్ రెడ్డి .జగన్ .రమేష్. దశరథ నాయుడు .విజయ్ కుమార్. భాస్కర్ పరదేశి తదితరులు పాల్గొన్నారు.

## అప్పలరాజు పై పీడీ యాక్ట్ ఎత్తి వేయాలి

### -సిపిఎం డిమాండ్




ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

అనకాపల్లి జిల్లాలో బలవంతపు భూ సేకరణకు వ్యతిరేకంగా రైతులు, మత్స్యకారుల తరుపున పోరాడుతున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.అప్పలరాజు పై పెట్టిన పిడి యాక్ట్‌ను వెంటనే ఎత్తివేయాలని సీపీఎం ఏరియా కార్యదర్శి గంధం మణి డిమాండ్ చేశారు. స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద అప్పలరాజును విడుదల చేయాలని సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. 1986లో వచ్చిన పిడి యాక్ట్ ను, ఒక రాజకీయ నాయకుడి మీద సామాజిక కార్యకర్త పై పెట్టటం అన్యాయమని అన్నారు. వెంటనే కూటమి ప్రభుత్వం అప్పలరాజు పై పెట్టిన పీడీ యాక్ట్ ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి జనార్ధన్, పెనగడం.గురవయ్య, కుమార్, నాగరాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు...

## ఉమ్మడి జిల్లామీడియా ఇన్చార్జిగా చెరుకూరి సత్యనారాయణ ..!

ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:



ఫోరమ్ ఫర్ ఆర్టీఐ తిరుపతి, చిత్తూరు ఉమ్మడి జిల్లా మీడియా ఇన్చార్జిగా చెరుకూరి సత్యనారాయణ (సత్య) ను నియమిస్తున్నట్లుఫోరమ్ ఫర్ ఆర్టీఐ అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్ తెలిపారు.ఈ సందర్భంగా అధ్యక్షులు చంద్రమోహన్ మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు మట్టా ప్రసాద్ ఆదేశాల మేరకు, జాతీయ సంయుక్త కార్యదర్శి కె. అజయ్ ప్రసన్నకుమార్ సూచనల మేరకు రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు డాక్టర్ కరాటే చంద్రశేఖర్ రాయల్ నియమిస్తున్నట్టు ఆయన తెలిపారు. గతంలో చెరుకూరి సత్యనారాయణ రాష్ట్ర మీడియా సెక్రటరీగా పని చేయడం జరిగింది. ఈ అనుభవాల నేపథ్యంలో స్థానికంగా మీడియాను కూడా ఎఫ్ ఆర్ టిఏ సంస్థలో స్థానం కల్పించి, తద్వారా ఎఫ్ ఆర్ టిఐ చేస్తే కార్యక్రమాలను బలంగా ప్రజలలోకి వెళ్లే విధంగా అవగాహన కల్పించే విధంగా పని చేయాలని జాతీయ నాయకత్వం కోరింది.ఈ సందర్భంగా చెరుకూరి సత్య మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం, హ్యూమన్ రైట్స్, మరియు లోకాయుక్త పై అవగాహన కల్పిస్తున్న ఫోరమ్ ఫర్ ఆర్టీఐ లో నీతి నిజాయితీ గా ప్రజా సమస్యలపై ప్రభుత్వం ద్వారా పరిష్కరించేందుకు పోరాడుతానని తెలిపారు. ఈ సందర్భంగాచెరుకూరి సత్య నియామకం పట్ల స్నేహితులు అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

## స్వామి వివేకానంద విగ్రహానికి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గ కేంద్రంలో భారతీయ యువతకు ఆదర్శప్రాయులు, మహోన్నత వ్యక్తిత్వ శిఖరం స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం



జరిగింది. ఈ సందర్భంగా విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన శ్రీ కాళహస్తి శాసనసభ్యులు బొజ్జల.సుధీర్ రెడ్డి, వివేకానంద జయంతి పురస్కరించుకుని యువతరం సేవా సమితి ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సందర్శించాను. ఆపదలో ఉన్న ప్రాణాన్ని కాపాడాలనే గొప్ప ఉద్దేశంతో, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసిన ప్రతి ఒక్కరినీ చూస్తుంటే చాలా గర్వంగా అనిపించింది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు, యువత పాల్గొని తమ ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కూటమి నాయకులకు, కార్యకర్తలకు వైద్య సిబ్బంది.టిడిపి సీనియర్ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

## జనసేన పార్టీ కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి అండగా ఉంటా కిరణ్ రాయల్

ప్రజాభూమి ప్రతినిధి – ఏర్పేడు




తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం పంగూరులో కిరణ్ రామిశెట్టి, జనసేన పార్టీ మండల అధ్యక్షులు, జనసేన పార్టీ కార్యకర్తల, నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. జనసేన పార్టీ బలోపేతానికి ఏర్పేడు మండలంలో ప్రతి కార్యక



ర్త, నాయకులు కృషి చేయాలని మనవి చేయడం జరిగింది. జనసేన పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉండే కార్యాచరణ చేస్తుంది అని భరోసా ఇవ్వడం జరిగింది. తరువాత పంగూరు పంచాయతీ సమస్యల గురించి చర్చించి వాటి పరిష్కారానికి జనసేన కూటమి ప్రభుత్వంలో తన వంతు కృషి చేస్తుందని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివ, సుబ్బయ్య, తేజ, పవన్, వెంకటరమణ, పృథ్విరాజ్, సురేంద్ర, చంద్రబాబు, నవీన్, రవిచంద్ర, నాగరాజు, రాజేంద్ర, నాగమణి, జయరాం జనసేన మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## భారతీయ జనతా యువమోర్చా గూడూరు ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి

ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్



భారతీయ జనతా యువ మోర్చా బీజేవైఎం గూడూరు రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు.మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో గూడూరు పట్టణంలోని స్థానిక కార్ స్టాండ్ వద్ద ఉన్న స్వామి వివేకానంద గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర



అధికార ప్రతినిధి గిద్దలూరు.మనోజ్ కుమార్ మాట్లాడుతూ..భారతదేశం యొక్క గొప్పతనాన్ని ప్రపంచ నలుమూలల వ్యాపం పనిచేస్తున్న గొప్ప వ్యక్తి స్వామి వివేకానందాన్ని ఆయన ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు యువత ముందుకు నడవాలని ఆయన పిలుపునిచ్చారు. యువతకు స్వామి వివేకానంద చేసినటువంటి మార్గదర్శనం చాలామంది యువతకు ఆదర్శంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నగర అధ్యక్షుడు శివశంకర్ బీజేవైఎం నాయకులు చిన్న వసంత్ మహేష్ ప్రణయ్ కిరణ్ నవీన్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు...

## ఎస్సై హరిప్రసాద్ కి ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన వరదయ్యపాలెం ప్రెస్ క్లబ్ సభ్యులు

ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలెం




తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ ఎస్సై హరిప్రసాద్ కి ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన వరదయ్యపాలెం ప్రెస్ క్లబ్ సభ్యులు. ఈ సందర్భంగా వరదయ్యపాలెం ప్రెస్ క్లబ్ క్యాలెండర్ ను ఎస్ఐ చేతులు మీదుగా ఆవిష్కరించారు. మీడియా మిత్రులు ఆయనకు సాలావాతో సత్కరించి ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ ఎస్సై హరిప్రసాద్ చేతుల మీదగా వరదయ్యపాలెం ప్రెస్ క్లబ్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఆయనకు శాలావాతో సత్కరించి ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మీడియా మిత్రులు ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు కాతారి.ప్రశాంత్ రాజ్, ఎన్టీఆర్ వెంకయ్య అంతిమ తీర్పు, వెట్టి.ఇళయరాజా, తదితరులు పాల్గొన్నారు...

## హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సరుకులు అందజేసిన ఎమ్మెల్యే వెంకట సుధీర్ రెడ్డి

### -తుడాచైర్మన్ డాలర్స్.దివాకర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని జయరాం రావు వీధి, నెక్స్ట్ షోరూం వద్ద హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జరిగిన సేవా కార్యక్రమంలో తుడా చైర్మన్ సోదరులు డాలర్స్.దివాకర్



రెడ్డితో కలిసి పాల్గొన శ్రీ కాళహస్తి శాసనసభ్యులు బొజ్జల.సుధీర్ రెడ్డి. నిస్సహాయ స్థితిలో ఉన్న దివ్యాంగులకు నిత్యావసర సరుకులు, బియ్యం. దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. సమాజంలో ఉన్నత భావంతో పేదలకు సాయం చేస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థల కృషి అభినందనీయం. ఆపదలో ఉన్న వారికి చేయూతనివ్వడం మనందరి బాధ్యత. ఈ కార్యక్రమంలో తుడా చైర్మన్ డాలర్.దివాకర్ రెడ్డి , కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు...

## సూళ్లూరుపేట రెవెన్యూ ఆర్డిఓ కార్యాలయంలో దళితుల అర్జీ సమర్పణ

### సర్వేయర్ల కాలయాపనపై రైతుల ఆగ్రహం

### తక్షణ విచారణకు ఆర్డిఓ హామీ

ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు



తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం ఆరూరు గ్రామానికి చెందిన కంటేపల్లి నాగరాజు దళిత వ్యవసాయ భూమి హక్కులు గ్రామ సర్వేయర్లు, విఆర్వోలు లంచాల వలలో తారుమారైన ఘటనపై గ్రామ పెద్దలు, రైతులు కలసి సూళ్లూరుపేట రెవిన్యూ ఆర్డిఓ కార్యాలయాన్ని ఆశ్రయించారు.గ్రామస్తులు నెల రోజులుగా అర్జీలు పెట్టినా సర్వేయర్లు కాలయాపన చేస్తూ సమస్యను పరిష్కరించకుండా వాయిదా వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మాకు న్యాయం జరగకపోతే ఆత్మహత్య శరణం తప్పదు అంటూ దళితులు ఆవేదన వ్యక్తం చేస్తూ.ఈ సందర్భంగా సూళ్లూరుపేట అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రెవిన్యూ కి ఈ ఘటనపై తక్షణ విచారణ జరిపి,చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏవో హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మీ దయతో మా గ్రామ ప్రజలకు న్యాయం జరుగుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## అంబెడ్కర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన జంగిటి.వెంకటయ్య

ప్రజాభూమి ప్రతినిధి డక్కిలి



తిరుపతి జిల్లా డక్కిలి మండలం, లింగసముద్రం అంబెడ్కర్ నగర్ గ్రామం లో అంబెడ్కర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ను అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగిటి. వెంకటయ్య జెండా ఊపి ప్రారంభిం చారు. తిరుపతి జిల్లా అంబేద్కర్ ధర్మ పోరాట సమితి అధ్యక్షులు గుండవోలు గోపాల్ బ్యాటింగ్ చేసి క్రికెట్ పోటీలు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఏ.డి.పి.యస్.తిరుపతి జిల్లా కార్యవర్గ సభ్యులు నావూరు శంకర్ పాల్గొని యువత క్రీడాస్ఫూర్తి తో పోటీలు నిర్వహించుకోవాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో లింగసముద్రం యువత చందు,విష్ణు,పార్థు,మరియు పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్న ఆర్కే విద్యా సంస్థలు

### -సంప్రదాయ వేషధారణలో పిల్లలు

### - సంక్రాంతి పండుగ సాంప్రదాయాలకు మూలాలు

### -తాతిరెడ్డి.రామకృష్ణారెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి నేర విభాగం – తిరుపతి టౌన్


ఆర్కే వీక్ష ది స్కూల్ మరియు ఆర్కే అబాకస్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు సంప్రదాయ వేషధారణలో పాల్గొని పండుగ వాతావరణాన్ని మరింత మెరుగు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు రంగోళీలు, బొమ్మల కొలువులు, భోగి పల్లకి, హారతి, సాంప్రదాయ ఆటలు తదితర సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని సందడి చేశారు. ఈ కార్యక్రమానికి సంస్థ చైర్మన్ డా.తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ..సంక్రాంతి పంట, ప్రకృతి, కుటుంబ బంధాల పండుగ. పిల్లల్లో పండుగల వెనుక ఉన్న విలువలను పెంపొందించడం అవసరం అని తెలిపారు. ప్రిన్సిపల్ ఆర్కే విమల మాట్లాడుతూ.. సాంప్రదాయ కార్యక్రమాలు పిల్లల వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయి అన్నారు. విద్యార్థిని తాతిరెడ్డి వేద హర్షితరెడ్డి సంక్రాంతి పండుగ ప్రాధాన్యాన్ని ఆకట్టుకునే విధంగా వివరించింది. ఆమె మాట్లాడుతూ..సంక్రాంతి రైతు కష్టానికి ఫలితాన్ని ఇచ్చే పండుగ. రంగోళీలు, గోబెమ్మలు, గంగిరెద్దులు, కుటుంబ సమైక్యత ఇవే సంక్రాంతి అందాలు అని తెలిపింది. ఆమె వ్యాఖ్యలు కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను ఆకట్టుకున్నాయి. అకాడమిక్ డైరెక్టర్ శివారెడ్డి మాట్లాడుతూ..సంక్రాంతి అచ్చమైన తెలుగు సంప్రదాయ పండుగ" అన్నారు. పిల్లలకు సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ముఖ్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ వంకిరెడ్డి జగదీశ్వర్ రెడ్డి, మాధవయ్య నాయుడు, ఉపాధ్యాయులు స్వప్న, రూప, మయూరి, కేరళ గిరిజ నాయర్, సుగుణ కుమారి, ఉమా మహేశ్వరీ, నందిని తదితరులు పాల్గొన్నారు...



ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 10
మంగళవారం 13 జనవరి 2025

# నారావారిపల్లె కు సీఎం చంద్రబాబు

- కుటుంబ సమేతంగా రేపు సంక్రాంతి సంబరాల్లో పాల్గొననున్న సీఎం
- నేటి నుంచి నాలుగు రోజుల పాటు స్వగ్రామంలో సీఎం
- రేపు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్న సీఎం



ప్రజాభూమి ప్రతినిధి -- తిరుపతి కలెక్టరేట్:

సంక్రాంతి వేడుకల్లో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన స్వగ్రామం నారావారిపల్లెకు వెళ్లారు. ఏటా కుటుంబ సభ్యులు, గ్రామస్థులతో కలిసి సంక్రాంతి పండుగ జరుపుకునే సీఎం చంద్రబాబు ఈ ఏడాది కూడా స్వగ్రామానికి చేరుకున్నారు. సోమవారం మంత్రులు, సెక్రటరీలు, కలెక్టర్లతో సచివాలయంలో సమీక్షా సమావేశం అనంతరం సాయంత్రం నారావారిపల్లెకు చేరుకున్నారు. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, నేతలతో కలిసి రేపు సంక్రాంతి సంబరాల్లో పాల్గొంటారు. మంగళవారం నారావారిపల్లెతో పాటు తిరుపతిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడంతో పాటు శంకుస్థాపనలు చేస్తారు. ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు మంగళవారం ఉదయం 8 గంటలకు గ్రామంలోని టీటీడీ కళ్యాణ మండపం ప్రాంగణంలో నిర్వహించే సంక్రాంతి సంబరాల్లో సీఎం పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం శేషాచల లింగేశ్వర స్వామి దేవస్థానం వద్దకు సీఎం చంద్రబాబు వెళ్లనున్నారు. రూ.70 లక్షలతో ఏ-రంగంపేట--భీమవరం రోడ్డు నుంచి శేషాచల లింగేశ్వర స్వామి ఆలయం వరకు నిర్మించిన రహదారిని ప్రారంభిస్తారు. నారావారిపల్లెలో 33/11 కేవీ సెమీ ఇండోర్ సబ్ స్టేషన్, రూ.1.4 కోట్లతో పరిశ్రమల అవసరాలకు తగినట్టుగా యువతకు శిక్షణ ఇచ్చేలా నిర్మించిన స్కిల్ బిల్డింగ్ సెంటర్, సంజీవని ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. ఇక తిరుపతిలో రూ.45 లక్షలతో నిర్మించిన శ్రీ వేంకటేశ్వర రామ్‌నారాయణ్ రుయా ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్ అటెండెంట్ అమీనిటీస్ కాంప్లెక్స్, ఎస్వీ యూనివర్సిటీలో రూ.7.5 కోట్లతో నిర్మించిన బాయ్స్ హాస్టల్, రూ.5 కోట్లతో నిర్మించిన గర్ల్స్ హాస్టల్‌ను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. మూలపల్లిలో నీటి సరఫరాకు సంబంధించి నీవా బ్రాంచ్ కెనాల్ నుంచి కల్యాణి డ్యామ్‌కు, మూలపల్లి చెరువుతో పాటు మరో 4 చెరువులకు నీటిని తరలించేలా రూ.126 కోట్లతో చేపట్టే ప్రాజెక్టుకు, రూ.10 లక్షలతో పశువుల వసతి సముదాయానికి శంకుస్థాపన చేస్తారు. ఎస్వీ యూనివర్సిటీలో పరిశోధన, ఆవిష్కరణలకు ఊతం ఇచ్చేలా రూ.6 కోట్లతో సెంట్రలైజ్డ్ అడ్వాన్స్ పరిశోధన ల్యాబ్స్, విద్యా మౌలిక వసతుల్లో భాగంగా రూ.5.03 కోట్లతో అకడమిక్ బిల్డింగ్ 2వ అంతస్తుకు, రూ.2.91 కోట్లతో చేపట్టే కాపౌండ్ వాల్ నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారు. నాగాలమ్మకు ప్రత్యేక పూజలు 15వ తేదీన తమ గ్రామ దేవతైన నాగాలమ్మ గుడికి కుటుంబ సమేతంగా సీఎం చంద్రబాబు వెళ్తారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అదే రోజున నారావారిపల్లె నుంచి అమరావతికి చేరుకుంటారు.





## తూపిలిపాలెం షిప్ యార్డ్ నిర్మాణం కొరకు భూములు పరిశీలించిన మారిటైమ్ బోర్డు సీఈఓ - అభిషేక్ కుమార్

ప్రజాభూమి పప్రతినిధి,వాకాడు



తిరుపతి జిల్లా వాకాడు మండలం తూపిలిపాలెం షిప్ యార్డ్ నిర్మాణ దిశగా అడుగులు వేగంగా పడుతున్నాయి ఇందులో భాగంగా మారిటైమ్ బోర్డు సీఈఓ అభిషేక్ కుమార్ ఆదివారం తూపిలిపాలెం ప్రాంతంలో పర్యటించి, షిప్ యార్డ్ నిర్మాణానికి సంబంధించిన భూముల మ్యాపులను క్షుణ్ణంగా పరిశీలించారు.రైల్వే కనెక్టివిటీ గూడూరు రైల్వే స్టేషన్ నుండి తూపిలిపాలెం షిప్ యార్డ్ వరకు రైల్వే మార్గాన్ని ఏ విధంగా అనుసంధానం చేయాలనే అంశంపై అధికారులతో సీఈఓ సుదీర్ఘంగా చర్చించారు.సరుకు రవాణాకు రైల్వే మార్గం అత్యంత కీలకం కావడంతో దీనిపై ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.షిప్ యార్డ్ ప్రాంతానికి రవాణా సౌకర్యాలను మెరుగుపరిచే క్రమంలో ప్రస్తుతమున్న రోడ్డు మ్యాపుల పరిశీలించారు. భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా రోడ్డు మార్గాలను ఎలా అభివృద్ధి చేయాలో అధికారులకు దిశానిర్దేశం చేశారు.షిప్ యార్డ్ కు కేటాయించిన భూములు,వాటి సరిహద్దులు మరియు ఇతర సాంకేతిక అంశాలను మ్యాపుల ద్వారా భూముల విశ్లేషించారు.షిప్ యార్డ్ ఏర్పాటుతో ఈ ప్రాంతం పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందుతుందని,రవాణా వ్యవస్థ మెరుగుపడి స్థానికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని అధికారులు ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వాకాడు డిప్యూటీ తాసిల్దార్ సయ్యద్ మహ్మద్ రఫీ,రెవెన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్ కుమార్ యాదవ్,ఇతర రెవెన్యూ సిబ్బంది మరియు మారిటైమ్ బోర్డు అధికారులు పాల్గొన్నారు.

## విభజన తో గూడూరు విశిష్టత కోల్పోయింది

ప్రజాభూమి ప్రతినిధి,వాకాడు



వాకాడు...16 మండలాలుగా ఉన్న గూడూరు రెవిన్యూ డివిజన్ ను 3 మండలాలకే పరిమితం చేసి గూడూరు నియోజకవర్గం విశిష్టత కోల్పోయిందని వైకాపా రాష్ట్ర ఎస్ఇసి సభ్యులు,మాజీ ఎంపీపీ కొడవలూరు దామోదర్ రెడ్డి బాధ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో రచ్చబండ దగ్గర ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో గూడూరు నియోజకవర్గంలో ఉన్న కోట, వాకాడు,చిట్టమూరు,చిల్లకూరు గూడూరు,గూడూరు రూరల్ మండలాలను గూడూరు రెవెన్యూ డివిజన్ గా ఉంచి, గూడూరు నియోజకవర్గమును తిరుపతి జిల్లాలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కలిపారు,ఆ తర్వాత వచ్చిన టిడిపి పరిపాలనలో గూడూరు నియోజవర్గంను నెల్లూరులో కలపాలని జేఏసీ నిరసనలు,ఆందోళన చేపట్టడంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం వాకాడు,చిట్టమూరు మండలాలను తిరుపతి జిల్లాలో, చిల్లకూరు,గూడూరు,కోట మండలాలను నెల్లూరు జిల్లాలో కలపడం ఎంతవరకు న్యాయమని ప్రజలు ఆలోచించాలని గుర్తు చేశారు ఇప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వ యంత్రాంగమంతా జిల్లాల వారీగా పంచుకుంటారని దీంతో గూడూరు రెవిన్యూ డివిజన్ ఎంతో నష్టపోతుందని ప్రజలు అర్థం చేసుకోవాలని, రానున్న రోజుల్లో జిల్లా హెడ్ క్వార్టర్లోకి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు,జేఏసీ ఇప్పటికైనా అర్థం చేసుకొని పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులు కలిసి గూడూరు రెవెన్యూ డివిజన్ను నిలుపుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకమును మహాత్మా గాంధీ పేరు తీసివేయడం ఎంతవరకు సబబు అని అన్నారు,జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కేంద్ర ప్రభుత్వం సహకారంతో రీ సర్వే కార్యక్రమమును పేద బడుగు బలహీన వర్గాలకు పాస్ పుస్తకాలు కొరకు సర్వే కార్యక్రమం జరిగితే అనివార్య కారణాలవల్ల పొరపాట్లు జరిగినవి అని తెలిసి టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే రీ సర్వే కార్యక్రమంలో సవరణలో చేపడతామని చెప్పిన చంద్రబాబు నాయుడు అదే పొరపాట్లు జరిగాయని రీ సర్వే ద్వారా ఎలాంటి న్యాయం జరగలేదని దామోదర్ రెడ్డి అన్నారు,నా స్థాయికి నేను చేసుకోగలను అనుకుంటే, పేదవారి పరిస్థితి ఏమిటి అని ఆలోచన చేయాలని తెలియజెసాడు.

## ఫ్లెమింగో ఫెస్టివల్ ఆకర్షణలో ఉబ్బల మడుగు జలపాతం ప్రకృతి సోయగాల నడుమ పర్యాటకులు సందడి

ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ




తిరుపతి జిల్లా సూళ్లూరుపేట సమీపం లోని నేలపట్టులో జరుగుతున్న ప్రసిద్ధ ఫ్లెమింగో ఫెస్టివల్ సందర్భంగా.. పర్యాటకులు ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని ఉబ్బల మడుగు జలపాతాన్ని సందర్శించారు. శీతాకాలం ప్రభావంతో పొగ మంచుతో కూడిన జలపాతం ప్రవహించడంతో సందర్శకులు మంత్రముగ్ధులయ్యారు. ఫ్లెమింగోల సందర్శనతో ఇప్పటికే నేలపట్టు ప్రాంతం పర్యాటకులతో కిటకిటలాడుతుండగా.. సమీపంలోని ఉబ్బల మడుగు జలపాతం మరో ప్రత్యేక ఆకర్షణగా మారింది. పచ్చని అడవులు, కొండల మధ్య నుంచి జాలువారే జలధారలు యాత్రికులకు అపూర్వ అనుభూతిని అందిస్తున్నాయి. కుటుంబ సమేతంగా వచ్చిన వారు, యువత సెల్ఫీలు, వీడియోలతో మధుర క్షణాలను తమ చెరవాణిలో నిలుపుకుంటున్నారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ.. ఇటువంటి పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం మరింత మౌలిక వసతులు కల్పిస్తే పర్యాటక రంగం మరింత విస్తరిస్తుందన్నారు. ముఖ్యంగా రహదారులు, భద్రతా ఏర్పాట్లు, తాగునీటి వసతులు మెరుగుపరచాలని కోరుతున్నారు. ఫ్లెమింగో ఫెస్టివల్ సందర్భంగా ప్రకృతి ప్రేమికులు, పర్యావరణవేత్తలు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు లభిస్తోందని అధికారులు తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు భంగం కలగకుండా పర్యాటకులు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రకృతి అందాల సమ్మేళనంగా నిలిచిన నేలపట్టు, ఉబ్బలమడుగు ప్రాంతం ఈ ఫెస్టివల్‌తో మరోసారి పర్యాటకుల మనసు దోచుకుంటోంది...

## బొజ్జల రిషితమ్మచే చెక్కుల పంపిణీ - తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాలి.మురళి

ప్రజాభూమి ప్రతినిధి – తొట్టంబేడు



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం, తొట్టంబేడు మండలం, పూడి గ్రామానికి చెందిన చెరుకు.మణి నాయుడు కుమారుడు చెరుకు.పవన్ నాయుడుకి 1,38,000 రూపాయలు, దిగువ కొనతనేరి గ్రామానికి చెందిన సంద్ర ప్రసాద్ నాయుడు సతీమణి సంద్ర పావనికి 81,000 రూపాయలు చెక్కును, చియ్యవరం గ్రామానికి చెందిన లక్ష్మమ్మకి 55,000 చెక్కును, ఇలగనూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చెరుకూరి మధు నాయుడుకి 5,5000 చెక్కును బొజ్జ.రిషితమ్మ ఇవ్వడం జరిగింది. ఇటువంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి, ఆక్సిడెంట్లు జరిగిన వారికి, పాము కాటుకు గురైన వారికి విద్యుత్ షాక్ తో చనిపోయిన వారికి, ఎంతో మంది కుటుంబాలకి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల.సుధీర్ రెడ్డి పర్యవేక్షణలో అందరికీ సీఎం రిలీఫ్ ఫండ్ కింద చెక్కులు పంపిణీ చేయడం సంతోషదాయకమని ప్రజలు కొనియాడుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అందరూ పాల్గొనడం విశేషం. కొనతనేరిలో ఆమెకు శాలువాతో సన్మానించి చెక్కును తీసుకోవడం జరిగింది. గ్రామ ప్రజలు మాట్లాడుతూ..స్కూల్ భవనం నుండి హరిజనవాడ వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని హరిజనవాడలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని హరిజనవాడ నుండి స్మశానం వరకు గ్రామస్తుల దగ్గర పొలం కొని రోడ్డు నిర్మించాలని కోరడం జరిగింది. దినికి ఆమె స్పందిస్తూ త్వరలో అన్ని పనులు పూర్తి చేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాలి.సుధాకర్ నాయుడు, పాళెపు.మురళి నాయుడు, రాజేంద్రనాయుడు, రాడవరం చంద్రశేఖర్ నాయుడు, తదితర నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## మురుగు కాలువలను పరిశుభ్రంగా ఉంచుకోనండి -సర్పంచ్ మోహనప్రియ



ప్రజాభూమి ప్రతినిధి – ఏర్పేడు

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం యం.డి పుత్తూరు గ్రామంలో సర్పంచ్ మోహనప్రియ ఆధ్వర్యంలో గ్రామంలోని మురుగు కాలువల వెంట త్రాగునీటి బోర్లు వద్ద మరియు గ్రామంలోని పబ్లిక్ ట్యాప్‌ల వద్ద బ్లీచింగ్ చల్లించడమైనది. ఈ సందర్భంగా సర్పంచ్ మోహనప్రియ మాట్లాడుతూ..గ్రామంలోని మురుగు కాలువలలో ప్లాస్టిక్ వ్యర్థాలను వేయరాదని మురుగు కాలువలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని త్రాగు నీటి బోర్లు వద్ద బట్టలు ఉతకరాదని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఝాన్సి, ఉపసర్పంచ్ గౌరి, పాల్గొన్నారు...

## తిరుపతి పార్లమెంటరీ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి కి టీడీపీ నాయకుల శుభాకాంక్షలు



ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలెం

తిరుపతి జిల్లా తిరుపతి పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన పనబాక లక్ష్మి ని వరదయ్యపాలెం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. సత్యవేడు నియోజకవర్గ టీడీపీ ప్రోగ్రాం కో – ఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏపీ రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, వరదయ్యపాలెం మండలానికి చెందిన ముఖ్య నాయకులు పిన్నమరెడ్డి.యుగంధర్ రెడ్డి, కృష్ణమూర్తి రెడ్డి, మరియు రామలింగారెడ్డి, పనబాక లక్ష్మిని కలిసి, పుష్పగుచ్ఛం అందించి తమ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పార్లమెంటరీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో కూరపాటి.శంకర్ రెడ్డి, నాయకత్వంలో మరియు పనబాక లక్ష్మి, సమర్థవంతమైన దిశా నిర్దేశంలో..అందరూ కలిసికట్టుగా పని చేసి తెలుగుదేశం పార్టీని నియోజకవర్గంలో మరింత ఉన్నత స్థాయికి తీసుకువెళతామని ఈ సందర్భంగా నాయకులు ఉద్ఘాటించారు...

## వికలాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి – చిల్లకూరు

నెల్లూరు జిల్లా చిల్లకూరు మండల పరిధిలోని చేడుమాల గ్రామంలో సోమవారం రాజనేని రామా నాయుడు ట్రస్ట్ ద్వారా ఆయన కుమారుడు రాజనేని.శ్రీనివాసులు నాయుడు సతీమణితో కలిసి నడవలేని స్థితిలో ఉన్న పది మంది వికలాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వికలాంగులైన నిరుపేదలను గుర్తించి వారికి తమ ట్రస్టు ద్వారా ఎంతో కొంత ఆర్థిక సహాయం చేయాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన గుర్తు చేశారు. చుట్టు పక్కల గ్రామాల్లో ఉన్న నిరుపేదలకు వైద్యం అందించడం పేద విద్యార్థులకు స్కాలర్షిప్లు అందించడం గిరిజన పిల్లలకు ఉచితంగా విద్యను అందించడం ప్రభుత్వ హాస్పటల్స్ లో ఉన్నటువంటి రోగులకు ఉచితంగా భోజనాలు పంపిణీ చేయడం వంటి ఎన్నో కార్యక్రమాలు ట్రస్టు ద్వారా అందిస్తున్నట్లు ఆయన గుర్తు చేశారు. నిరుపేదలకు హార్దిక సహాయం అందించడంలో తమ ట్రస్ట్ ఎప్పుడు ముందుంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఆయన తండ్రి రాజు, పిచ్చయ్య నాయుడు, రాజేంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు...

## కోడి పంద్యాలు,జల్లికట్టు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన పాకాల సి.ఐ యం.సుదర్శన్ ప్రసాద్..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం ,పాకాల మండలం, పాకాల పోలీస్ స్టేషన్ లో సి.ఐ యం.సుదర్శన్ ప్రసాద్ మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.పాకాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడైనా కోడి పంద్యాలు, జల్లికట్టు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించినారు.పేకాట ఆడుతున్న, ఆసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని చెప్పారు. సమాచారం తెలియజేసిన వారి వివరాలు గోప్యంగాఉంచుతామని పేర్కొన్నారు. కోడి పందాలపై ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు జారిచేసింది.జూద,జంతు హింస నిరోధక చట్టాలను కఠినంగా అమలు చేయాలని కలెక్టర్లు,ఎస్పీలకు హైకోర్టు ఆదేశం ఇచ్చింది.అవసరమైతే 144 సెక్షన్ విధించాలని సూచన,కోడి పందాలు,జూదంలో సొమ్మును సీజ్ చేయాలని హైకోర్టు ఆదేశం అని తెలియజేశారు.

## క్రికెట్ లో అధరగొట్టిన కేవీబీపురం సచివాలయం ఉద్యోగులు

### - నాలుగు మండలాల జట్లపై ఆల్ రౌండ్ ప్రదర్శన

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

ఘనతంత్ర దినోత్సవాన్ని పురస్కరించు కుని కేవీబీపురం, రేణిగుంట ఏర్పేడు, తొట్టంబేడు మండలాల ఉపాధ్యాయ మరియూ సచివాలయ జట్ల మధ్య నిర్వ హించిన క్రికెట్ పోటీలలల్లో కేవీబీపురం సచివాలయ లయన్స్ జట్టు విన్నర్స్ గా నిలిచింది. నాలుగు జట్ల మధ్య కాళహస్తి డిగ్రీ కళాశాల వేదికగా సోమవారం జరిగి న త్రిముక పోటీలల్లో కేవీబీపురం జట్టు మిగతా జట్లపై ఆల్ రౌండ్ ప్రదర్శనతొ ఆధిపత్యం చెలాయించి విజేత కప్పును కైవసం చేసుకుంది. జట్టులోని ప్రతీ ఒక్క రూ అద్భుతంగా రానించడం విశేషం.ఈ పోటీలను ఏఎస్ డబ్ల్యూ ఓ ఉదయే శ్వరి పర్యవేక్షించి, విజేత జట్టుకు అభినందనలు తెలిపారు.



# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 241 అర్జీలు

- పి జి ఆర్ ఎస్ కు వచ్చిన అర్జీల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కారం చూపాలి
- జిల్లా రెవెన్యూ అధికారి జి నరసింహులు



ప్రజాభూమి ప్రతినిధి -- తిరుపతి కలెక్టరేట్:
ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కారం చూపాలని జిల్లా రెవెన్యూ అధికారి జి నరసింహులు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా రెవెన్యూ అధికారి అర్జీదారులకు గౌరవ ప్రదంగా కుర్చీలు ఏర్పాటు చేసి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారికి త్రాగునీటి, టీ సౌకర్యం, మెడికల్ క్యాంపు ఏర్పాటు, గ్రామాల నుండి వచ్చే వారికి కావలసిన సదుపాయాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలకు వేగవంతంగా పరిష్కారం చూపాలని అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం చూపరాదని, అర్జీదారులు సంతృప్తి పొందేలా పరిష్కారం చూపాలని తెలిపారు. జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేందర్ రెడ్డి, శివశంకర్ నాయక్, రోజ్ మాండ్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదు తో సిబ్బందికి రసీదులు అందించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు రెవెన్యూ-146, పంచాయతీరాజ్-25, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్-5, గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ -9, జల వనరుల శాఖ-5, హెూమ్-13, రిజిస్ట్రేషన్ శాఖ-1, సర్వే శాఖ-6, సివిల్ సప్లైస్ --1, ఫ్యామిలీ వెల్ఫేర్- 5, హౌసింగ్- 04, విద్యుత్ శాఖ-4, పాఠశాల విద్యాశాఖ-2, సమగ్ర శిక్షా-1, గ్రామ వార్డు సచివాలయం-1, ఎండోమెంట్- 2, ఏ పి ఎస్ ఆర్ టి సి-1, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు--2, గనులు భూగర్భ వనరుల శాఖ--2, వికలాంగుల సంక్షేమ శాఖ --2, పశు సంవర్ధక శాఖ --2, రవాణా శాఖ--1, డిఆర్డిఏ-- 1 మొత్తం 241 అర్జీలు రావడం జరిగిందని, సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా రెవెన్యూ అధికారి ఆదేశించారు.






# అంతా మా ఇష్టం అంటున్న తూర్పు కనుపూరు శ్రీముత్యాలమ్మ దేవస్థానంలోని ముగ్గురు వర్కర్లు

ప్రజాభూమి ప్రతినిధి - చిల్లకూరు
నెల్లూరు జిల్లా చిల్లకూరు మండలం లోని తూర్పు కనుపూరులో శ్రీముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానంలో ఎప్పుడు లేని విధంగా బెదిరింపులకు పాల్పడుతున్న దేవస్థాన వర్కర్లు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు దేవస్థానంలో చలామణి చేస్తూ కొనసాగుతున్న వైనం. ఒకే కుటుంబానికి చెందిన వారు ఎలా కొనసాగుతున్నారు అని అయోమయంలో గ్రామ ప్రజలు. వీరు విధులకు హాజరు అయినా కాకపోయినా వీరికి జీతాలు మాత్రం ఇవ్వాల్సిందే. లేదంటే ఈ ముగ్గురు కలసి లేనిది ఉన్నట్లుగా అనకుండానే అన్నట్లుగా తప్పుడు ఆరోపణలు చేస్తూ అధికారులను భయపెడుతు ఆలయంలో కొనసాగుతున్న పరిస్థితి. వంశపారపర్యంగా ఆలయంలోని ఉద్యోగాలు మాకే ఉండాలి అని వీరి వ్యవహార శైలి. దేవస్థానంలో స్పెషల్ దర్శనాలకి వెళ్లాలన్నా అభిషేకాలు చేయించాలన్న ఈ ముగ్గురు కుటుంబ సభ్యుల అనుమతి తప్పనిసరి అంటున్న గ్రామ ప్రజలు. ఇదెక్కడి పని తీరు అని ఉన్నత అధికారులు వీరిని ప్రశ్నిస్తే అధికారుల పై రాజకీయ నాయకులకు మరియు జిల్లాస్థాయి అధికారులకు తప్పుడు ఆరోపణలు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్న వైనం. ఇలాంటి వర్కర్లు పని తీరు ఇలాగే కొనసాగితే రాష్ట్రంలో గుర్తింపు గల ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానం పరువు ప్రతిష్టలు భంగం అయ్యేందుకు చాలా అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇటువంటి బ్లాక్మెయిలింగ్ వర్కర్ల పై ఉన్నత పై స్థాయి అధికారులు చర్యలు తీసుకుంటారా లేక మాకు ఎందుకు లే అని వీరు కూడా వారికి భయపడుతారా..ఇటువంటి వారి పై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థుల డిమాండ్ చేస్తున్నారు...



# ఫ్లెమింగో ఫెస్టివల్ 2026 కి రెట్టించిన ఉత్సాహంతో భారీగా తరలి వచ్చిన ప్రజలు

- ఆకట్టుకుంటున్న పలు శాఖల, విభాగాల స్టాల్స్
- అదరహో అనే విధంగా యువతను, ప్రజలను ఆద్యంతం ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- కుటుంబ సభ్యులతో కలిసి ఫ్లెమింగో ఫెస్టివల్ కు తరలి వచ్చిన విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు
- కేరింతల సందడితో జన సంద్రంగా మారిన సూళ్లూరుపేట జూనియర్ కాలేజీ ప్రాంగణం
- వివిధ ఆటల పోటీలతో ఆకట్టుకున్న యువత





ప్రజాభూమి ప్రతినిధి -- సూళ్లూరుపేట:
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఫ్లెమింగో ఫెస్టివల్ 2026 రెట్టించిన ఉత్సాహంతో భారీగా ప్రజలు తరలివచ్చారు. రెండవ రోజైన ఆదివారం నాడు అంగరంగ వైభవంగా విద్యుత్ కాంతులలో కిక్కిరిసిన జనం కేరింతలతో సూళ్లూరుపేట పట్టణంలోని జూనియర్ కళాశాల ప్రాంగణం నిండింది. జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్న 2026 ఫ్లెమింగో ఫెస్టివల్ కార్యక్రమాలలో భాగంగా పశుసంవర్ధక, పోలీస్, వైద్య, ఆరోగ్యశాఖ, ఉద్యాన, మెప్మా, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ-జిల్లా డ్వాక్రా మహిళల ఉత్పత్తులు, అటవీశాఖ- వన్యప్రాణి విభాగం, పర్యాటక, ఐసిడిఎస్ శాఖలు, సతీష్ ధావన్ స్పేస్ సెంటర్,షార్ , శ్రీహరి కోట, నారాయణ, వీనస్ హాస్పిటల్స్ వారి ఉ చేసిన ఫుడ్ కోర్ట్స్ లు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆదివారం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ప్రేక్షకులను ఎంతగానో పెద్దలకు సంబంధించిన రంగుల రాట్నాలు, జాయింట్ వీల్స్, వాటర్ సినీ నేపద్య గాయకుడు సాకేత్ ,పలువురు గాయకులు, ప్రఖ్యాత జబర్దస్త్ పాల్గొని ప్రజలను, యువత, విద్యార్థినీ, విద్యార్థులను ఎంతగానో నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తృత్వ, వ్యాసరచన, ఆటల పోటీలలో కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా భర్త మహాశయులకు విజ్ఞప్తి చిత్ర డింపుల్ హయతి, ఆషికా రంగనాథ్ తమ చిత్రం గురించి వివరించారు. శాలువులతో సత్కరించారు ఈ సత్కార కార్యక్రమంలో హయాంలో ఆగిపోయిన ఫ్లెమింగో ఫెస్టివల్‌ను, తాను ఎమ్మెల్యే అయిన



చిత వైద్య శిబిరాలు, ఆప్కో, శ్రీ సిటీ లకు చెందిన స్టాల్స్, స్థానికంగా ఏర్పాటు ఉదయం నుండి సాయంత్రం వరకు వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థిని ఆకట్టుకుంది.జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన చిన్న పిల్లలకు, స్పోర్ట్స్ లలో ఉత్సాహంగా పాల్గొని ఆనందించారు. ప్రధాన వేదిక వద్ద ప్రముఖ టీం కళాకారులు రాకేష్, సుజాత, చంటి, సత్య డాన్స్ మాస్టర్ తదితరులు ఆకట్టుకునే విధంగా సినీ గీతాలు వినోద, హాస్య, నృత్యాల కార్యక్రమాలు విజేతలైన వారికి ప్రశంసా పత్రాలు స్థానిక ఎమ్మెల్యే అందించారు. ఈ ట్రైలర్ ను ప్రదర్శించారు. ఆచిత్ర దర్శకులు కిషోర్ తిరుమల ,హీరోయిన్లు అనంతరం జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ ,చిత్ర బృందాన్ని ప్రజాప్రతినిధులందరూ పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గత సంవత్సరం 2025లో తిరిగి ప్రారంభించామని తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, టూరిజం మంత్రివర్యులు కందుల దుర్గేష్ ఆధ్వర్యంలో ఈ ఉత్సవం విజయవంతంగా నిర్వహించబడిందన్నారు. సైబీరియా నుంచి వేల కిలోమీటర్లు ప్రయాణించి ఫ్లెమింగో పక్షులు ఈ నియోజకవర్గం లోని పులికాట్ సరస్సు నేలపట్టు ప్రాంతాలకు వస్తాయన్నారు . ఫ్లెమింగో ఫెస్టివల్ 2026 ను ప్రజా ప్రతినిధులు, అధికారులు, మీడియా అందరి సహకారంతో ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంఎల్ఏ నెలవల విజయ జిల్లా కలెక్టర్ డాక్టర్ .ఎస్ .వెంకటేశ్వర్,జిల్లా ఎస్పీ ఎల్ . సుబ్బరాయుడు, గూడూరు , వెంకటగిరి ఎంఎల్ఏలు పాశం సునీల్ కుమార్, కొరుగొండ్ల రామకృష్ణ, మాజీ కేంద్రమంత్రి వర్యులు పనబాక లక్ష్మి, మాజీ మంత్రివర్యులు పరసారత్నం, రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, బెస్త కార్పొరేషన్ చైర్మన్ బొమ్మన శ్రీధర్,మాజీ ఎంఎల్సి వాకాటి నారాయణరెడ్డి, సూళ్లూరుపేట మునిసిపల్ చైర్మన్ శ్రీమంత్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి,స్థానిక ఆర్డీవో కిరణ్మయి ,టూరిజం ఆర్డి రమణ ప్రసాద్, జిల్లా టూరిజం అధికారి జనార్దన్ రెడ్డి ,డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్ , మున్సిపల్ కమిషనర్ చిన్నయ్య,ఇతర ప్రజాప్రతినిధులు , అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 2026లోనూ ఉత్తమ ఫలితాలే సాధిద్దాం- స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సుతో బెస్ట్ రిజల్ట్స్

పెట్టుబడులకు అత్యుత్తమ గమ్యస్థానం ఏపీ - 16 శాతం వృద్ధి రేటు లక్ష్యంగా కార్యాచరణ
విద్యుత్ కొనుగోలు ధరను యూనిట్‌కు రూ.1.19 తగ్గించటం లక్ష్యం - ఈ ఏడాదిలోనే ల్యాండ్ రికార్డుల పూర్తి ప్రక్షాళన
-మంత్రి నారా చంద్రబాబు నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:
అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో సోమవారం మంత్రులు, కార్యదర్శులతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్షా సమావేశం నిర్వహించారు. జీఎస్డీపీ, 10సూత్రాలు, కేంద్ర పథకాల అమలు, పబ్లిక్ ప్రైవేట్ పార్టీనేర్షిప్ కింద పెట్టుబడుల ప్రతిపాదనలు, ఆర్టీజీఎస్, పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ, ఉపాధిహామీ పథకం, తదితర అంశాలపై మంత్రులు, కార్యదర్శులతో కలిసి జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ జిల్లాలలో మంజూరైన ప్రాజెక్ట్ పనులను వేగవంతంగా పూర్తిచేసేలా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వివిధ పథకాలకు మంజూరుచేసిన నిధులను ఈ నెలాఖరులోగా వినియోగించాలన్నారు. స్థానిక కలెక్టరేట్లోని కార్యక్రమం అనంతరం ప్రత్యేక ఛాంబర్ నుండి వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి పాల్గొన్నారు.



# రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాల పైన సమీక్షా సమావేశం

**- ఏపీ సచివాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాల పైన సమీక్షా సమావేశం నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**
**- రాష్ట్ర సచివాలయంలోని 5వ బ్లాక్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంత్రులు, సెక్రటరీలతో సమీక్షా సమావేశం.**



ప్రజాభూమి ప్రతినిధి -తిరుపతి కలెక్టరేట్:
ఏపీ సచివాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సోమవారం జి ఎస్ డి పి / కి పెర్ఫార్మన్స్ ఇండికెటర్, ఆర్ టి జి ఎస్, పట్టాదారు పాసు బుక్ ల పంపిణి తదితర అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తో కలసి అన్ని జిల్లా కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు సమీక్షా సమావేశం నిర్వహించారు. తిరుపతి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్ పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్య ప్రణాళిక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, ఏ పి ఐ ఐ సి జోనల్ మేనేజర్ భారత్ కూమర్ రెడ్డి, పరిశ్రమల శాఖ జె డి చంద్రశేఖర్, గ్రామ, వార్డు సచివాలయం కో ఆర్డినేటర్ జగదీష్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# రైతులకు అందని యూరియా......


**నేను చెప్పిన వారికే యూరియా ఇవ్వాలంటూ ఓ రాజకీయ కథర్ చొక్కా..........**
**యూరియా కోసం నాలుగు గంటలు వడిగావు కాస్తున్న రైతాంగం........**

ప్రజాభూమి ప్రతినిధి దక్కిలి
తిరుపతి జిల్లా దక్కిలి మండలం సదరు పంచాయితీ సొసైటీ నందు రైతులు యూరియా కోసం పడి కాపు కాస్తున్న కథనం రోజు రోజుకు రైతులను కలవరి పెడుతుంది.మేము చెప్పిన వారికే యూరియా ఇవ్వాలంటూ ఓ రాజకీయ కథర్ చొక్కా మండలంలో కొస మెరుపులు.రైతుల పట్ల రాజకీయ వివక్షత సరికాదని,రైతులకు యూరియా అందేలా సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు చొరవ తీసుకోవాలని,రైతుల కష్టాలను,వారి మోరని ఆలకించి రైతే రాజు అనే పదానికి కనీస గౌరవం ఇవ్వకపోవడమే కాకుండా యూరియా కొరకు వచ్చిన రైతులను సుమారుగా నాలుగు గంటల పైగా బయట నిలబెట్టడం వ్యవసాయ శాఖ అధికారులు రైతులను చులకనగా చూడటం ఒకటేనని దక్కిలి మండల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




# నారావారిపల్లెలో చంద్రబాబు నాయుడుకి ఘన స్వాగతం పలికిన కురుగొండ్ల రామకృష్ణ

ప్రజా భూమి ప్రతినిధి- వెంకటగిరి టౌన్
ఈ రోజు సంక్రాంతి పండుగ సందర్భంగా సొంత ఊరు నారావారిపల్లెకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మన ప్రియతమ నాయకులు నారా చంద్రబాబు నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసి ఘన స్వాగతం పలికి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ



# పిజిఆర్ఎస్ సమస్యలను మండల స్థాయిలో అధికారులు పరిష్కరించాలి

ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను గడువులోపు పరిష్కరించడం పై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు :
పిజిఆర్ఎస్ సమస్యలను మండల స్థాయిలో అధికారులు పరిష్కరించాలి అనిజిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వినతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జి.విద్యాదరి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వెంకట శివ, కుసుమ కుమారి, చిత్తూరు ఆర్ డి ఓ శ్రీనివాసులు, నగిరి ఆర్ డి అనుపమ, పలమనేర్ ఆర్ డి ఓ భవాని, డిప్యూటీ కలెక్టర్ కరుణ కుమారి, రూరల్ ఎమ్మార్వో కళ్యాణి, అర్బన్ ఎమ్మార్వో కులశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారం నాణ్యతగా ఉండాలని అయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. వినతి పత్రాల ద్వారా విన్నవించారు. 106 అర్జీలు పిజిఆర్ఎస్ లో నమోదు అయ్యాయి. తన పరిధిలోని వాటికి అక్కడికక్కడే జిల్లా కలెక్టర్ పరిష్కార మార్గం చూపారు. కొన్నిటిని పరిశీలన, మరికొన్నింటిని విచారించాలని తక్షణమే సంబంధిత అధికారులకు పురమాయించారు. ప్రజల సమస్యలను నాణ్యతతో పరిష్కరించాలని ఆయన సూచించారు. క్షేత్రస్థాయి అధికారులతో నిత్యం మానిటర్ చేసుకుంటూ అర్జీలను సకాలంలో పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. పెండింగ్ ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏలను శ్రద్ధ పెట్టి పరిష్కరించేలా చూడాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు, తమ శాఖ పరిధిలో లేని పిర్యాదులను వాటిని తక్షణమే సంబంధిత అధికారులకు పంపించాలన్నారు. అర్జీదారుల సంతృప్తి చెందేలా సమస్యల పరిష్కారం ఉండాలన్నారు.
మొత్తం : 106, రెవిన్యూ మరియు సర్వే శాఖ 63, పంచాయతీరాజ్ 3, పోలీస్ 14, సివిల్ సప్లై 3, మైన్స్ అండ్ జియోలాజి 2, రిజిస్ట్రేషన్ ఉ స్టాంప్స్ 1, పశుసంవర్ధక శాఖ 1, డి ఆర్ డి ఏ 12, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ 01, వాటర్ రిసోర్సెస్ 2, ఏపీ ఎస్పీడీసీఎల్ 04, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డీ ఓ, డిప్యూటీ కలెక్టర్ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

జనరల్

మంగళవారం, జనవరి 13, 2026



# నారావారిపల్లె కు సీఎం చంద్రబాబు

**కుటుంబ సమేతంగా రేపు సంక్రాంతి సంబరాల్లో పాల్గొననున్న సీఎం**

**నేటి నుంచి నాలుగు రోజుల పాటు స్వగ్రామంలో సీఎం**

**రేపు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు చేయనున్న సీఎం**



అమరావతి ప్రజా భూమి ప్రతినిధి సంక్రాంతి వేడుకల్లో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన స్వగ్రామం నారావారిపల్లెకు వెళ్లారు. ఏటా కుటుంబ సభ్యులు, గ్రామస్థులతో కలిసి సంక్రాంతి పండుగ జరుపుకునే సీఎం చంద్ర బాబు...ఈ ఏడాది కూడా స్వగ్రామానికి చేరుకున్నారు. సోమవారం మంత్రులు, సెక్రటరీలు, కలెక్టర్లతో సచివాల యంలో సమీక్షా సమావేశం అనంతరం సాయంత్రం నారావారిపల్లెకు చేరుకు న్నారు. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, నేతలతో కలిసి రేపు సంక్రాంతి సంబరాల్లో పాల్గొంటారు. మంగళవారం నారావారిప ల్లెతో పాటు తిరుపతిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడంతో పాటు శంకుస్థాపనలు చేస్తారు. ప్రాజెక్టుల ప్రారంభోత్స వాలు...శంకుస్థాపనలుమంగళవారం ఉదయం 8 గంటలకు గ్రామంలోని టీటీడీ కళ్యాణ మండపం ప్రాంగణంలో నిర్వహించే సంక్రాంతి సంబరాల్లో సీఎం పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం శేషాచల లింగేశ్వర స్వామి దేవస్థానం వద్దకు సీఎం చంద్రబాబు వెళ్లనున్నారు. రూ.70 లక్షలతో ఎ-రంగంపేట–భీమవరం రోడ్డు నుంచి శేషాచల లింగేశ్వర స్వామి ఆలయం వరకు నిర్మించిన రహదారిని ప్రారంభిస్తారు. నారావారిపల్లెలో 33/11 కేవీ సెమీ ఇండోర్ సబ్ స్టేషన్, రూ.1.4 కోట్లతో పరిశ్రమల అవసరాలకు తగినట్టుగా యువతకు శిక్షణ ఇచ్చేలా నిర్మించిన స్కిల్ బిల్డింగ్ సెంటర్, సంజీవని ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. ఇక తిరుపతిలో రూ.45 లక్షలతో నిర్మించిన శ్రీ వేంకటేశ్వర రామ్‌నారాయణ్ రుయా ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్ అటెండెంట్ అమినిటీస్ కాంప్లెక్స్, ఎస్వీ యూనివర్సిటీలో రూ.7.5 కోట్లతో నిర్మించిన బాయ్స్ హాస్టల్, రూ.5 కోట్లతో నిర్మించిన గర్ల్స్ హాస్టల్‌ను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. మూలపల్లిలో నీటి సరఫరాకు సంబంధించి నీవా బ్రాంచ్ కెనాల్ నుంచి కల్యాణి డ్యామ్‌కు, మూలపల్లి చెరువుతో పాటు మరో 4 చెరువులకు నీటిని తరలించేలా రూ.126 కోట్లతో చేపట్టే ప్రాజెక్టుకు, రూ.10 లక్షలతో పశువుల వసతి సముదాయానికి శంకుస్థాపన చేస్తారు. ఎస్వీ యూనివర్సిటీలో పరిశోధన, ఆవిష్కరణలకు ఊతం ఇచ్చేలా రూ.6 కోట్లతో సెంట్రలైజ్ అడ్వాన్స్డ్ పరిశోధన ల్యాబ్స్, విద్యా మౌలిక వసతుల్లో భాగంగా రూ.5.03 కోట్లతో అకడమిక్ బిల్డింగ్ 2వ అంతస్తుకు, రూ.2.91 కోట్లతో చేపట్టే కాపౌండ్ వాల్ నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారు. నాగాలమ్మకు ప్రత్యేక పూజలు15వ తేదీన తమ గ్రామ దేవతైన నాగాలమ్మ గుడికి కుటుంబ సమేతంగా సీఎం చంద్రబాబు వెళ్తారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అదే రోజున నారావారిపల్లె నుంచి అమరావతికి చేరుకుంటారు.

## గణతంత్ర వేడుకలకు దీపికకు రాష్ట్రపతి ఆహ్వానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



దేశ రాజధాని ఢిల్లీలో ఈనెల 26వ తేదీన జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరుకావాలని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుండి భారత అంధుల క్రికెట్ జట్టు కెప్టెన్ దీపికకు ఆహ్వానం అందింది. అమరాపురం మండలం తంబలహట్టి గ్రామానికి చెందిన తిమ్మప్ప కుమార్తె దీపిక భారత దేశం తరపున అంధుల ఉమెన్ 20-20 వరల్డ్ కప్ కు నాయకత్వం వహించి కప్పు సాధించ డంలో ఆమె కీలక పాత్ర పోషించారు. ఈ నేపథ్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనేం దుకు రాష్ట్రపతి నుండి ఆహ్వానం రాగా ఆహ్వాన పత్రికను హిందూపురం తపాలా అధికారులు నేరుగా దీపికకు అందజేశారు. దీపికకు రాష్ట్రపతి నుండి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనేం దుకు ఆహ్వానం రావడం పట్ల మండల వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నేతలు

**వైకాపా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఇంచార్జ్ దీపిక**



ప్రజా భూమి, లేపాక్షి మండల పరిధి లోని చోళ సము ద్రం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకరాచారి తో పాటు పలువురు సోమవారం వైకాపాతీర్థం పుచ్చుకున్నారు. లేపాక్షి మండల కన్వీనర్ నిసార్ అహ్మద్, లేపాక్షి మండల ఉపాధ్యక్షులు అంజన రెడ్డి ఆధ్వర్యంలో హిందూపురం వైకాపా కార్యాల యంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ వైయస్సార్ ఇన్చార్జ్ దీపిక వారికి కండు వా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వైకాపాతీర్థం పుచ్చుకున్న నాయకులు మాట్లా డుతూ, నేటి నుండి మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామ న్నారు. నియోజకవర్గ ఇన్చార్జ్ దీపిక మాట్లాడుతూ, గ్రామాల్లో వైకాపా నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంగా ఉండి స్థానిక సంస్థల ఎన్నికల్లో వైకాపా జెండా ఎగురవేయాలని సూచించారు. కార్యక్రమంలో సిరివరం మాజీ సర్పంచ్ ప్రభాకర్ గౌడ్, వైకాపా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివా సరెడ్డి, నాయకులు శేషాద్రి రెడ్డి, భాస్కర్ రెడ్డి, సురేష్ రెడ్డి, శ్రీరామ్, ఆసిఫ్, బాలు పాల్గొన్నారు.

## సప్తగిరిలో ఘనంగా యువజన దినోత్సవం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని సప్తగిరి డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ ఆధ్వ ర్యంలో సోమవారం స్వామి వివేకా నంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సప్త గి రి డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సి పాల్ పి.శ్రీనాథరెడ్డి, ఉన్న సప్తగిరి కళా శా లల ఏవో బి.గంగిరెడ్డి జూని య ర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. మంజునాథ్ తదితరులు కళాశాల ఆవరణలో ఉన్న వివేకా నంద స్వామి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు స్వామి వివేకానందుని ఆశ య సాధన కోసం అంకితభావంతో కృషి చేయాలన్నారు. నాయకత్వ లక్షణాలను పెం పొం దించుకొని ఉత్తమ పౌరులుగా సమాజంలో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళా శాల ఎన్ఎ స్ఎస్ పిఓలు పార్థసారథి, ఏ.కేశవరెడ్డి, బి.రామకృష్ణ, జూనియర్ కళాశాల ఎన్. ఎస్. ఎస్. పిఓలు జి.ప్ర కాష్ అధ్యాపకులు అధ్యాపకేతరులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాస్టర్ ప్లాన్ అమలు చేస్తే ఆత్మహత్యలే శరణ్యం

**-బాధితుల ఆవేదన**



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని 19, 20, 22 వార్డులో మాస్టర్ ప్లాన్ అమలు చేసి రోడ్డు వేస్తే తమకు ఆత్మహత్యలే శరణ్యమని ఆ ప్రాంత వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై సోమవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వారు మాట్లాడారు. గత 12 సంవత్సరాల క్రితం సర్వేనెంబర్ 246 /2ఏ2, 246/2ఏ 1 లో పురపాలక శాఖ అనుమతులు తీసుకుని, వివిధ బ్యాంకులలో గృహ రుణాలు పొంది నివాస గృహాలను నిర్మాణం చేసుకున్నామని తెలిపారు. ప్రస్తుతం మున్సిపల్ అధికారులు పట్టణ అభివృద్ధిలో భాగంగా మాకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా సర్వే చేసి పట్టణ బృహత్తర ప్రణాళిక అంటూ 60 అడుగుల రహదారి నిర్మాణం చేస్తున్నట్లు ప్రకటించారని వాపోయారు. ఇదే జరిగితే మాకు ఉన్న సొంత ఇల్లు లేకుండా పోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సర్వే నెంబర్ మీదుగా చూపిన రహదారి అవసరం లేదని, ఈ ప్రాంతానికి దక్షిణం వైపు పెద్ద చెరువు, పడమర వైపు పెన్నా నది ఉందని చెప్పారు. భవిష్య త్తులో పట్టణ జనాభాకు అనుగుణంగా పెద్దగా ట్రాఫిక్ పెరిగే అవకాశం లేదని, దీనిని మాస్టర్ ప్లాన్ నుంచి తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో అందరం కలిసి న్యాయపోరాటానికి సిద్ధమవుతామన్నారు. ఈ సమావేశంలో ఆ ప్రాంతవాసులు ఆదినారాయణ సీఎం మూర్తి, సురేష్, రామచంద్ర, గోపీనాథ్, తిప్పేస్వామి, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## చిత్రలేఖనంలో ప్రతిభ చాటిన చిన్నారులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

కర్ణాటక బెంగళూరు లలిత కళా సెంటర్ ఫర్ విజువల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఆన్ లైన్ లో నిర్వహించిన 18వ నేషనల్ చిత్రలేఖన పోటీల్లో హిందూపురం పట్టణానికి చెందిన పాండురంగ నగర్ ఓం క్రియేషన్స్ ఆర్ట్ స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. 37 మంది విద్యార్థులు తమ స్కూలు తరపున ఆన్ లైన్ పోటీలకు తమ చిత్రాలను గీసి పంపారని స్కూలు వ్యవస్థాపకురాలు సరస్వతీ వెంకటేష్ తెలిపారు. వీరిలో కే.యం. ప్రతీక్ష గోల్డ్ మెడల్, జీవన్ వికాస్, పీ.అయాన్ సిల్వర్ మెడల్, సుదీక్ష సాయి, యతిరాజ్,సాయిరాం, బ్రాహ్మణి, చార్వి, దీక్షా, హృదయ దాసా బ్రాంజ్ మెడల్స్ సాధించారని ఆమె తెలిపారు. పోటీల్లో ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించడం పట్ల సరస్వతి చిన్నారులను అభినందించారు.





## ఎమ్మార్పీఎస్ నాయకులకు 20,000 సాయం

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని నాలుగో వార్డు ఇందిరా నగర్ లో ఎమ్మార్పీఎస్ నాయకులు సమావేశాన్ని నిర్వహిస్తున్న సందర్భంగా సోమవారం మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లె వెంకటరామిరెడ్డిని ఎమ్మార్పీఎస్ నాయకులు అంబకపల్లె మునయ్య, బ్రహ్మయ్య, తదితరులు ఆయన నివాసంలో కలసి సమావేశానికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఇందుకు స్పందిస్తూ వెంకటరామిరెడ్డి 20 వేల రూపాయల వారికి అందజేశారు.ఈ సందర్భం గా ఎంఆర్పిఎస్ నాయకులు వెంకట్రామిరెడ్డిని దుశాల్వాతో పూలహారంతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

## పి టి సి లో ఘనంగా సంక్రాంతి సంబరాలు ప్రారంభిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే




ప్రజాభూమి, అనంతపురం ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రోత్సాహంతో, రాష్ట్రవ్యాప్తంగా సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లా స్థాయి సాంప్రదాయ క్రీడల పోటీలు అనంతపురంలోని నీలం సంజీవరెడ్డి స్టేడియంలో సోమవారం ఘనంగా నిర్వహించి, సంప్రదాయ క్రీడల పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ తో కలిసి పాల్గొనడం జరిగిందన్నారు. ఎంపీ అంబికా మాట్లాడుతూ మహిళల కోసం తాడాట, తొక్కుడు బిళ్ల, పురుషులు మహిళల కోసం కర్రసాము, పురుషుల కోసం ఏడు పెంకులాట, తాడు లాగుడు, గాలిపటాల పోటీలు వంటి మన సాంప్రదాయ ఆటలు ఈ సందర్భంగా నిర్వహించబడడం ఎంతో హర్షణీయంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తరతరాలుగా వస్తున్న ఈ సంప్రదాయ ఆటలు, శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కూడా కలిగిస్తాయిన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రాహర్, శాప్ డైరెక్టర్ బొమ్మినేని శివ, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎస్.ఎం. మంజుల, శిక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు. మన సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుతూ, యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఈ తరహా కార్యక్రమాలు మరింత విస్తృతంగా జరగాలని ఆకాంక్షి స్తున్నాను. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున అభిమానులు టిడిపి నాయకులు వెంకటేశ్వర రెడ్డి, మంజునాథ, రవి కుమార్ బంధువుకు రాజా, తదితరులు పాల్గొన్నారు.



## కల్తీ కల్లు విక్రయాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

**-అధిక ధరలకు మద్యం విక్రయిస్తే షాపులు సీజ్**

**-బైండోవర్ కేసులు నమోదు చేయండి**

**-ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య**

ప్రజాభూమి, హిందూపురం టౌన్

కల్తీ కల్లు విక్రయాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు నిర్వాహకులపై పీడి యాక్టు నమోదు చేయడం జరుగుతుందని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, అసిస్టెంట్ కమిషనర్ శ్రీరామ్ లు పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ లో పలు రికార్డులను పరిశీలించి పెండింగ్ కేసులను, మద్యం అక్రమ రవాణా కేసులలో పట్టుబడిన వాహనాలు త్వరగా క్లియర్ చేయాలని ఆదేశించారు. కల్లు దుకాణల నుండి కల్లు శాంపిల్స్ సేకరించి చిత్తూరు కెమికల్ ల్యాబ్ కు పంపించాలని, కల్తీ కల్లు అరికట్టేలా కల్లు అమ్మకదారు లకు కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు. కల్తీ కల్లు విక్రయ దారులపై పిడి యాక్ట్ నమోదు చేయాలని, కర్ణాటక రాష్ట్ర మద్యం అక్రమ రవాణా దారుల మీద కేసులు నమోదు చేసి, పాత ముద్దాయిలు, అనుమానితులను బైండోవర్ చేయాలని తెలిపారు. రెండు అంతకుమించి ఒక వ్యక్తి మీద కేసులు నమోదైతే పీడీ యాక్ట్ నమోదు చేయాలని, ఎక్కువ కేసులు కల్గిన వ్యక్తుల మీద జిల్లా బహిష్కరణ చర్యలు చేపట్టాలని సూచించారు. పరారైన ముద్దాయిలను అరెస్ట్ చేయాలని ఆదేశించారు. ఇతర రాష్ట్రాల మద్యంపై గట్టి నిఘా ఉంచి కేసులు నమోదు చేయాలన్నారు. మద్యం దుకాణాల్లో మద్యం ఎం.ఆర్.పి ధరలకే అమ్మాలని, బెల్టు దుకాణాలు మీద కేసులు నమోదు చేయాలని పేర్కొన్నారు. రాబోయే సంక్రాతి పండుగ, సందర్భంగా అదనపు బలగాలతో గస్తీ నిర్వహించాలని పేర్కొన్నారు. అలాగే మెథనాల్ యూనిట్లను ఆకస్మిక తనిఖీ చేశారు. తదనంతరం హిందూపురం మండలం తూముకుంట చెక్ పోస్ట్ లోవాహనాల తనిఖీ నిర్వహించి, సిబ్బందికి వాహనాలు క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, కర్ణాటక రాష్ట్ర అక్రమ మద్యం రవాణా అరికట్టాలని, సిబ్బంది చెక్ పోస్ట్ నందు విధులకు హాజరు ఉండి, సక్రమంగా విధుల నిర్వహించాలని సూచించారు. మంచి ప్రతిభ కల్గిన వారికీ, కేసులు నమోదు చేసిన సిబ్బందికి రివార్డ్స్, ప్రశంసా పత్రాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా రికార్డు లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. కాగా అనంతపురం, శ్రీ సత్య సాయి జిల్లాల్లో శగత 2025లో క్రైమ్ వివరాలను తెలియజేశారు. నాటుసారా కేసులు - 455 నమోదు చేయగా 2332 లీటర్లు నాటు సారా సీట్ చేయడం జరిగిందన్నారు. అలాగే నాటుసారా కు ఉపయోగించిన బెల్లపు ఊట -47360 లీటర్లు ధ్వంసం చేసినట్లు తెలిపారు.కర్ణాటక రాష్ట్ర మద్యానికి సంబంధించి 1253 కేసులు 1284 మంది నిందితులను అరెస్టు చేయడంతో పాటు 7421 లీటర్ల కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దీనికి తోడు లైసెన్స్ లేని కల్లు, కల్తీ కల్లు వివరాలు కేసులు 1886 ఉండగా కల్తీ కల్లు కేసులు 04, కల్తీ కల్లు అమ్మిన 17 కల్లు దుకాణాల లైసెన్స్ రద్దు చేసినట్లు తెలిపారు. ఇకపోతే బెల్టు దుకాణాలకు సంబంధించి 1194 కేసులు నమోదు చేసి 1198 మందిని అరెస్టు చేసి 2583 లీటర్ల మద్యం సీజ్ చేసినట్లు చెప్పారు. వివిధ కేసులలో పట్టుబడిన ముద్దాయిల మీద బైండోవర్ - 2188 కేసులు నమోదు చేసినట్లు డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య వివరించారు. వీరి వెంట స్థానిక ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య తదితరులు ఉన్నారు.



## ఈ నెల 19 నుంచి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు

**గోడ పత్రికను, కరపత్రాలను ఆవిష్కరించిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

అమరావతి ప్రజా భూమి ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అపారమైన పశు సంపదకు నిలయం అని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ నెల 19వ తేదీ నుంచి 31వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు మంత్రి వెల్లడిం చారు. దీనికి సంబంధించిన గోడ పత్రికను, కరపత్రాలను సోమవారం విజయవాడ క్యాంప్ కార్యాలయంలో మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఒంగోలు, పుంగనూరు గోజా తులు, శ్రేష్ఠమైన నెల్లూరు, మాచెర్ల గొర్రెల జాతులు, అలాగే ఆశీల్ జాతి కోళ్లు మన రాష్ట్రంలో ఉండడం గర్వకారణమని పేర్కొన్నా రు. ప్రతికూల వాతావరణ పరిస్థితులలో కూడా స్థిరమైన ఆదాయ వనరుగా పశుసంవర్ధన రంగం




కొనసాగుతూ, ఈ రంగంపై ఆధారపడిన వారికి ప్రధాన జీవనాధారంగా మారిందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 25 లక్షల కుటుం బాలు పశుసంవర్ధనపై ఆధారపడి జీవనం సాగిస్ తున్నాయని వెల్లడించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 108.19 లక్షల ఆవులు & గేదెలు, 231.49 లక్షల గొర్రెలు &మేకలు (దేశంలో 2వ స్థానం), 1078.63 లక్షల కోళ్లు (దేశంలో 2వ స్థానం) ఉన్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత 2025 సంవత్సరంలో పశువుల ఆరోగ్య రక్షణ, ఉత్పాదకత పెంపు, వ్యాధుల నియంత్రణ, పశుపోషణ ఖర్చుల తగ్గింపు మరియు శాస్త్రీయ పశుపోషణపై అవ గాహన పెంచే లక్ష్యంతో రాష్ట్రంలోని 13,257 గ్రామాలలో జన్మభూమి తరహాలో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించామని మంత్రి తెలిపారు. ఈ శిబిరాల ద్వారా 10,48,980 పశువులకు పశువైద్య సేవలు అందించడంతో పాటు 5,36, 387 మంది పశుపోషకులు లబ్ది పొందారని పేర్కొన్నారు. అదే స్ఫూర్తితో ఈ ఏడాది రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిబిరాలలో ముఖ్యంగా పశువైద్య చికిత్సలు, గర్భకోశ వ్యాధులకు చికిత్స, నట్టల నివారణ మందుల పంపిణీ (గొర్రెలు, మేకలకు సంవత్సరా నికి 4 సార్లు, పెద్ద పశువులకు 2 సార్లు), వ్యాధి నిరోధక టీకాలు, పశువ్యాధుల నిర్ధారణ పరీక్షలు, శాస్త్రీయ పశు యాజమాన్యంపై అవగా హన సదస్సులు నిర్వహించనున్నట్లు మంత్రి వివరించారు. ఈ అవకాశాన్ని రాష్ట్రంలోని పశుపోషకులందరూ సద్వినియోగం చేసుకోవా లని కోరారు. పశుసంవర్ధక శాఖ సిబ్బంది బాధ్యతాయుతంగా శిబిరాలను నిర్వహించి, పశుపోషకులకు మెరుగైన సేవలు అందించాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డా. దామోదర్ నాయుడు, డిప్యూటీ డైరెక్టర్ డా. ప్రసాదరావు, అసిస్టెంట్ డైరెక్టర్ డా. సాయి గోపాల్, అసిస్టెంట్ సర్జన్ డా. మురళీ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at and published at DOOR NO. 19-4-378, S T V NAGAR, NEAR OLD TVS SHOW ROOM, OPPOSITE TIRUPATHI (URBAN) editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .PRGINo. "APTEL/25/A2316,Phone No. Cell : 9502116677

# కోడిపందేలు నిర్వహించటం, పాల్గొనటం చట్టరీత్య నేరం



- జూదం నిర్వహించిన,పందెం బరులు ఏర్పాటు చేసిన కఠిన చర్యలు
- ఉల్లంఘించిన వారిపై సెక్షన్ 10- ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్ 1974 మరియు సెక్షన్ 34
- జంతు హింస నివారణ చట్టం 1960ల ప్రకారం క్రిమినల్ చర్యలు
- జూద క్రీడలు వద్దు.. సంప్రదాయ క్రీడలు ముద్దు

**ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ**

రాష్ట్ర హైకోర్టు ఆదేశాలు, జంతు క్రూరత్వ నిరోధక, గేమింగ్ చట్టాల ప్రకారం హింసాత్మకమైన కోడి పందాలు పూర్తిగా నిషిద్ధమని, వీటిని అతిక్రమించి ఏవరైన కోడిపందాలు నిర్వహిస్తే కఠిన శిక్షలు చేపట్టడం జరుగుతుందని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంక్రట్రావు స్పష్టం చేశారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ గ్రివెన్స్ హాలులో డిఆర్ఓ జె. వెంకట్రావు, అడిషనల్ ఎస్పీ ఎస్.శ్రీనివాసరావు సంయుక్తంగా ప్రెస్‌మీట్ నిర్వహించి సంక్రాంతి సందర్భంగా కోడిపందాలు, జూదాల నిషేధంపై జిల్లా యంత్రాంగం చేపట్టిన కార్యాచరణలను మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ పండుగ సాంప్రదాయాల పేరిట కోడి పందాల నిర్వహణ క్రూరమైన వినోదమని, వీటిని నిషేధంపై రాష్ట్ర హైకోర్టు నిర్థిష్టమైన ఆదేశాలు జారీ చేసిందన్నారు. అలాగే జంతువుల పట్ల క్రూరత్వ నిరోధక చట్టం, 1960 , ఆంధ్రప్రదేశ్ గేమింగ్ చట్టం , 1974 ప్రకారం కోడిపందాలు, జూదాలు శిక్షార్హమైన నేరాలని ఆయన తెలిపారు. కోడి పందాల నిర్వహణకు వ్యవసాయ భూములు, తోటలు, ప్రయివేట్ స్థలాలు ఎక్కడా నిర్వహణకు అనుమతిలేదని, కోడిపందాలు, జూదాల నిర్వాహకులతో బాటు, వాటిలో పాల్గొనేవారు , ప్రోత్సహించేవారు, బరులు ఏర్పాటు చేసిన భూమి యజమానులు, పందేలు ఒడ్డేవారు, బరుల వద్ద మద్యం విక్రయించేవారు ఈ చట్టల క్రింద కఠినశిక్షలకు పాత్రులౌతారని డిఆర్ఓ సుస్పష్టం చేసారు. కోడిపందాలు, జూదాల నిర్వహణను అరికట్టేందుకు రెవెన్యూ, పోలీస్, పశుసంవర్ధన తదితర శాఖల సమన్వంతో జిల్లా యంత్రాంగం పటిష్టమైన కార్యాచరణ అమలుకు జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారన్నారు. ఇందుకు మండల స్థాయిలో తహసిల్దారు, స్టేషన్ హౌస్ ఆఫీసర్, మండల పశుసంవర్ధక అధికారి, ఇద్దరు కానిస్టేబుళ్లు, ఫొటోగ్రాఫర్ల తో ఏర్పాటు చేసిన బృందాలు కోడిపందాలు, జూదాలపై నిశతమైన నిఘా, విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. డివిజన్ స్థాయిలో ఆర్డిఓలు, ఎస్డిపిఓలు నిషేధ అమలును పర్యవేక్షిస్తారని, జిల్లా స్థాయిలో పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరక్టర్ సమన్వయ అధికారిగా వ్యవహరిస్తారని తెలియజేసారు. గ్రామ స్థాయిలో పంచాయితీ సెక్రటరీలు, గ్రామ,వార్డు సచివాలయ సిబ్బందితో నిఘా ఉంచామన్నారు. నిషేధ అమలుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక కంట్రోలు రూమ్ ఏర్పాటు చేసామని, కోడిపందాల నిర్వహణకు సంబంధించిన సమాచారం తెలిసినా వారెవరైనా ఈ కంట్రోల్ రూమ్‌కు గాని, మండల టీములకుగాని తెలియజేయాలని డిఆర్ఓ కోరారు. కోడి పందాలు జరిగే ప్రాంతాలలో భారతీయ నాగరిక సురక్షా సంహిత , 2023, సెక్షన్ 163 ప్రకారం ముందస్తు నిషేధ ఉత్తర్వులు అమలులో ఉంటాయన్నారు. హింసాత్మకమైన కోడిపందాలు, కుటుంబాలను ఆర్థికంగా కుప్పకూల్చే జూదాలకు బదులు ప్రజలు సంక్రాంతిని మమతలు, మానవీతలతో సంతోషంగా జరుపు కునేలా ప్రోత్సహిస్తూ డిఆర్డిఏ ఆద్వర్యంలో కబడ్డి, రంగోలీ తదితర సంప్రదాయ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలను గ్రామాల్లో నిర్వహించడం జరుగుతోందన్నారు. అడిషనల్ ఎస్పి ఎస్.శ్రీనివాస్ మాట్లాడుతూ కోడిపందాలకు పాల్పడుతున్న నేరస్తుల పై ప్రివెంటీవ్ గా బైండోవర్ చర్యలు కూడా చేపడుతున్నామన్నారు. కోడి పందెం బరులు సిద్దం చేస్తున్న సమాచారం అందిన చోట్ల దాడులు నిర్వహించి వాటిని ధ్వంసం చేస్తున్నామని, అనుమానిత ప్రాంతాలలో డ్రోన్లు ఎగరువేసి నిశితంగా తనిఖీ చేస్తున్నామని తెలిపారు. కోడిపందాల ఏర్పాట్లు లేదా నిర్వహణకు సంబంధించి ఎటువంటి సమాచారం అందిన వెంటనే తక్షణ చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**వాల్ పోస్టర్ ఆవిష్కరణ**

ఈ సందర్భంగా కోడిపందాల నిషేదం, సంబంధిత చట్టాల సమాచారంతో పశు సంవర్ధక శాఖ ప్రచురించిన పోస్టర్ ను డిఆర్ఓ జె.వెంకట్రావు, ఎఎస్పి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిఎస్పిలు మనీష్ దేవరాజ్ పాటిల్, కె.వి.సత్యన్నారాణ, బి.శ్రీహరిరాజు, పశుసంవర్ధక శాఖ జేడి డా.వెంకటేశ్వరరావు, సమాచారశాఖ ఇంచార్జి డిడి ఆర్విఎస్ రామచంద్రరావు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం రూరల్ మండలంలో వివిధ గ్రామాలలో సిసి రోడ్లకు శంకుస్థాపనలు



**ప్రజాభూమి ప్రతినిధి - ఏలేశ్వరం**

ఏలేశ్వరం మండలం రూరల్ గ్రామ పంచాయతీల సిరిపురం భద్రవరం పెద్దనాపల్లి ఎర్రవరం గ్రామాలలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షులడు గొల్లపల్లి నరసింహమూర్తి అలియాస్ బుజ్జి రోడ్లకు సోమవారం శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. రూరల్ పంచాయతీల అభివృద్ధికి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నాయని మండల అధ్యక్షుడు గొల్లపల్లి బుజ్జి పేర్కొన్నారు. ఏలేశ్వరం మండలంలో పలు గ్రామాలలోని సీసీ రోడ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులను అందజేసిందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సాకారంతో గ్రామీణ ప్రాంతంలో లింకు రోడ్లకు నిధులు మంజూరు చేయించారన్నారు. ఆయా గ్రామాల్లో నిర్మాణం అవుతున్న సిసి రోడ్ల శంకుస్థాపన శంకుస్థాపన కార్యక్రమాలలో ఏలేశ్వరం టిడిపి మండలాధ్యక్షుడు జ్యోతుల పెదబాబు పెద్దనాపల్లి గ్రామ సర్పంచ్ బుద్ధ సూర్యప్రకాష్ రావు మాజీ ఎంపీటీసీ బుద్ధ ఈశ్వరరావు లింగంపర్తి సొసైటీ అధ్యక్షుడు పెంటకోట మోహన్ బద్రవరం గ్రామ సర్పంచ్ కోనపు రెడ్డి సుబ్బారావు ఎంపీటీసీ సభ్యుడు కొప్పుల బాబ్జి తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు జిగటాపు సూరిబాబు కోపరేటివ్ సొసైటీ డైరెక్టర్ దనేకుల అదృష్టదీపుడు టిడిపి సీనియర్ నాయకుడు దనేకుల వీరభద్రరావు బచ్చుల శివ బిజెపి నాయకుడు హరే రామ్ మాజీ ఎంపీటీసీ ఓనం మంగా వివేకానంద సేవా సమితి సభ్యుడు మైదాల నాగేశ్వరరావు గంగిరెడ్ల మణికంఠ శెట్టి చిన్న ఎంపీడీవో రవివర్మ బిజెపి టిడిపి జనసేన పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

## శ్రీ పూజ్య మహర్షి మహేష్ యోగి జన్మదినమునకు హాజరైన ఎంపీ



**ప్రజాభూమి ప్రతినిధి - కాట్రేనికోన**

డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం కందికుప్ప శివారు మొల్లేటిమొగలో వేద పాఠశాలలో ఉద్దరాజు ఆనందరాజు ఫౌండేషన్, భీమవరం, ఆంధ్ర ప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య, మహర్షి వేదిక యూనివర్సిటీ, నెదర్లాండ్స్ సంయుక్త నిర్వహణలో శ్రీ పూజ్య మహర్షి మహేష్ యోగి 109వ జన్మదిన మహోత్సవమునకు అమలాపురం ఎంపీ హరీష్ బాలయోగి, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు లు హాజరయ్యారు. వేద పాఠశాలలోని పరమేశ్వరుని దర్శనం అనంతరం జరిగిన పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనతరం పలువురు ఘనాపాటి లను ఎంపీ హరీష్, ఎమ్మెల్యే బుచ్చిబాబులు సన్మానించారు,

## ప్రతివారం సీఎంఆర్ఎఫ్ వైద్యసాయం - మంత్రి రామానాయుడు



**ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు**

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పేద మధ్య తరగతి వర్గాలకు వైద్య సాయంగా ప్రతి వారం వారం లక్షల్లో అందిస్తున్నామని రాష్ట్ర జలవనుర్ల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులో బి.ఆర్.ఎంవి మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు జరిగే ఎమ్మెల్యే కప్ జాతీయ స్థాయి పురుషులు మహిళల విభాగాల కబాడీ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాలకొల్లు నియోజకవర్గం లో 57 మందికి 25.98 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన కూటమి నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ వైసిపి పాలనలో సంవత్సరానికి ఒకటి మాత్రమే అందేదని పనిచేసే కూటమి ప్రభుత్వంలో వారంలోనే 50 నుంచి 80 మంది వరకు మంజూరు చేస్తున్నామని చెప్పారు. నేడు వైద్యం కోసం ఖర్చుపెట్టిన బిల్లులు మాకు ఇస్తే మేం పిలిచి మీ చేతిలో చెక్కులు పెడుతున్నామని ఇది మంచి చేసే ప్రభుత్వంగా ఆశీర్వదించాలని మంచి రామానాయుడు కోరారు. యువతను ప్రోత్సహించేలా వాలీబాల్, క్రికెట్ కిట్టులను యువకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి బాబు గండేటి వెంకటేశ్వరరావు దనాని సూర్య ప్రకాష్ మండాది అవినాష్ కడల గోపి చల్లా నరేంద్ర పిసిని రాము జనసేన నాయకులు బిట్ట లక్ష్మీనారాయణ శిడిగం సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలలో పశుసంవర్ధకాన్ని ప్రోత్సహించడం ద్వారా రైతులకు ప్రభుత్వం తోడ్పాటు నిస్తుంది

### రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి



**ప్రజా భూమి ప్రతినిధి - రాజమహేంద్రవరం**

రాజమహేంద్రవరం రూరల్ మండలం రాజవోలు గ్రామంలో పల్లి పండుగ--2.0 కార్యక్రమాన్ని పురస్కరించుకుని గోకులం పథకం ద్వారా మంజూరైన గోశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పాల్గొని గోశాల ప్రారంభోత్సవాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో పశుసంవర్ధకాన్ని ప్రోత్సహించడంతో పాటు రైతులకు తోడ్పాటు అందించేలా గోకులం పథకం కీలకంగా పనిచేస్తోందని తెలిపారు. పశువుల సంరక్షణ, పోషణతో పాటు గ్రామీణ ఆర్థికాభివృద్ధికి ఈ తరహా కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మార్ని వాసుదేవ్, స్థానిక ప్రజాప్రతినిధులు మచ్చేటి ప్రసాద్, నిమ్మలపూడి రామకృష్ణ, వల్లూరు చెంచురాజు, వాసిరెడ్డి బాబీ, వల్లూరు శ్రీరామ్ చౌదరి, గాలి వెంకటేశ్వరరావు, చాపల వెంకటరావు, అలాగే ఎంపీడీవో సునీల్ ఆర్మ్ స్ట్రాంగ్, ఏపీఓ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని గ్రామస్తులు ఉత్సాహంగా నిర్వహించగా అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేశారు.

## వాహన తనిఖీలలో అవగాహన కల్పించిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్



**ప్రజా భూమి ప్రతినిధి - కూనవరం**

మండలంలోని విస్తృతంగా తనిఖీలు నిర్వహించిన మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ చల్లారావు మండలంలోని అధిక జనాభా తోని వెళుతున్న కాగితాలు లేని మ్యాజిక్‌పై చలానా రాసి పోలీస్ స్టేషన్‌కి తరలించడం జరిగింది. అలాగే పాపికొండలు పేరంటాల పెళ్లి విహార యాత్రలకు వస్తున్న వాహనాలను తనిఖీ చేసి ప్రతి ఒక్కరూ సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి అధిక జనాభాతో ప్రయాణించవద్దు అని అలాగే స్కూల్ బస్సులు గాని ఇతర రాష్ట్రాల నుండి వచ్చే ప్రైవేట్ బస్సులు వచ్చేటప్పుడు అక్కడి ఆర్టీవో నుండి పర్మిషన్ తీసుకుని రావాలని అలా రాకుండా ఆంధ్రాలో విహారయాత్రలు పేరుతో తిరగడం మంచిది కాదని వారికి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మోటార్ వెహికల్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధులు, కార్యదర్శులు, కలెక్టర్లతో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం



**ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ**

అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో సోమవారం మంత్రులు, కార్యదర్శులతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్షా సమావేశం నిర్వహించారు. జీఎస్ డీపీ,10సూత్రాలు, కేంద్ర పథకాలు అమలు, పబ్లిక్ ప్రైవేట్ పార్టర్నర్ షిప్ కింద పెట్టుబడుల ప్రతిపాదనలు, ఆర్టీజీఎస్, పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ, ఉపాధిహామీ పథకం, తదితర అంశాలపై మంత్రులు, కార్యదర్శులతో కలిసి జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ జిల్లాలలో మంజూరైన ప్రాజెక్ట్ పనులను వేగవంతంగా పూర్తిచేసేలా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలన్నారు. వివిధ పథకాలకు మంజూరుచేసిన నిధులను ఈ నెలాఖరులోగా వినియోగించాలన్నారు. కాకినాడ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హల్ నుండి ఇంచార్జి జిల్లా కలెక్టర్ అపూర్వ భరత్,డి ఆర్ ఓ.జె.వెంకటరావు, జడ్పీ సీఈవో వి.లక్ష్మణరావు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


## మాజీ ఎంపీ చింతా అనురాధ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ పార్టీ నాయకులు



**ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం**

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం (జోన్-2) వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ ని మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలియజేసిన అమలాపురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుంచే రమణారావు మరియు స్టేట్ ఎక్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ కుడుపూడి భరత్ భూషణ్ , వేగిరాజు సాయిరాజు , తోట శ్రీను ,భీమనపల్లి సర్పంచ్ పెయ్యిల రాజ్ కుమార్ ,ఉప్పలగుప్తం మండల వైసీపీ ప్రధాన కార్యదర్శి పినిపే జయరాజ్ ,మోటురి సత్యంకాపు,రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు సరెళ్ళ రామకృష్ణ, నేలపూడి సుగంధ కుమార్ , అంబికా శ్రీను, పరమట రాజశేఖర్ ,దేవరపల్లి నరేష్ , పందిరి సుబ్బరాజు , నేరేడుమిల్లి శ్రీనివాస రావు,పి.విక్రమ్, తదితరులు పాల్గొన్నారు ,

## ప్రజా ఫిర్యాదు పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు




**ప్రజా భూమి ప్రతినిధి - కాకినాడ**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. జీజీహెచ్ అడ్మినిస్ట్రేషన్ అధికారి ఎన్.శ్రీధర్, జెడ్పీ డిప్యూటీ సీఈవో రామ్ కుమార్, డీఎల్డీఓ పి.వాసుదేవరరావు, ఎస్డీసీ భారతి తదితర అధికారుల కాకినాడ చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన విచారాణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డు లలోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై మొత్తం 264 అర్జీలు అందాయి.

**రెవెన్యూ క్లినిక్ కు 74 అర్జీలు..**

రెవిన్యూ అంశాల పరిష్కారం నిమిత్తం సోమ వారం పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ వివేకానంద హాలు పైన నిర్వహించిన రెవిన్యూ క్లినిక్ కార్యక్రమంలో డీఆర్వో వెంకటరావు, కెఆర్ఆర్సీ ఎస్డీసీ జి.రత్నమణితి కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ రెవెన్యూ అంశాలపై 74 అర్జీలు అందాయని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెకటరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లు, సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రూ. 20 లక్షల నిధులతో కోతులు గుట్ట సిహెచ్ సీ కి ప్రహరీ గోడ మంజూరు



**ప్రజా భూమి ప్రతినిధి - కూనవరం**

మండలం కోతులగుట్ట సిహెచ్ సీ కి రూ. 20 లక్షల నిధులతో మంజూరైన ప్రహరి గోడ నిర్మాణం పనులకు సోమవారం నాడు స్థానిక ఎంపీపీ పాయం రంగమ్మ శంకుస్థాపన చేసారు. ఆసుపత్రి కి మూడు వైపులా ఈ ప్రహరీ గోడ నిర్మించడం జరుగుతుందని నెలరోజుల లో పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌సీ సూపరింటెం డెంట్ డా. కె. మహేష్‌బాబు, తెలుగుదేశం పార్టీ మండలధ్యక్షులు ఎడవల్లి భాస్కర్‌రావు పాల్గొన్నారు.

## బ్యారేజ్ గా మారిన బహుళార్థక ప్రాజెక్ట్ పోలవరం : సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య



**ప్రజాభూమి ప్రతినిధి - కుకునూరు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎన్నెముక జీవనాడైనా పోలవరం ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం బ్యారేజ్ గా మార్చిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు ఏలూరు జిల్లా కుకునూరు మండలంలో నూతనంగా నిర్మించిన సిపిఐ కార్యాలయం భవనాన్ని సోమవారం రాష్ట్ర కార్యదర్శి రిబ్బన్ కట్ చేసి ప్రారంభిం చారు ముందుగా మండల ప్రధాన కేంద్రంలో 400 మందితో భారీ ప్రదర్శన నిర్వహించారు అనంతరం పార్టీ కార్యాలయం వద్ద జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ జెండా ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా కుక్కునూరు మండల కార్యదర్శి కొన్నే లక్ష్మయ్య సభ అధ్యక్షతన కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో గుజ్జల ఈశ్వరయ్య మాట్లాడారు లక్షల ఎకరాల భూమికి సాగునీరు రాష్ట్ర నలుమూల త్రాగునీరు విద్యుత్ అందిస్తూ బహుళార్థకంగా ఉపయోగపడే పోలవరం ప్రాజెక్టును నిర్వీర్యం చేస్తూ బ్యారేజ్ మార్చిందని అన్నారు సుమారు 33 వేల కోట్ల పరిహారం నిర్వాసితులకు ఇవ్వకుండా మొదటి దశ రెండో దశ అంటూ కొత్త పాట పాడుతుంది అన్నారు పూర్తిస్థాయిలో ప్రాజెక్ట్ నిర్మాణం చేపడితేనే రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందని పేర్కొన్నారు సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసితులకు అన్ని విధాలుగా అండగా ఉండాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారికి తీవ్ర అన్యాయం చేస్తున్నాయని దుయ్యబట్టారు. 17 మెడికల్ కాలేజీ లను పి పి పి పద్ధతి అంటూ వ్యాపారం చేసుకోమని ప్రభుత్వాలు దారి చూపించాయన్నారు చిత్తశుద్ధి లేని పరిపాలన వలన ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు ప్రజా శ్రేయస్సు కొరకు ప్రభుత్వాలు పనిచేయాలని సూచించారు అనంతరం జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనిజ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు వలన ముంపు గురవుతున్న గ్రామాలను గుర్తించడానికి చేసిన సర్వే తప్పుడు తడకా అన్నారు కనీస అవగాహన లేని అధికారులతో సర్వే చేయించడం వలన నిర్వాసితులు నిండా మునిగారిని ఆగ్రహం వ్యక్తం చేశారు పదేళ్లగా జరిగిన తప్పును పదేపదే అధికారులకు ప్రజాప్రతినిధులకు తెలియజేస్తున్న సరిదిద్దలేని పరిస్థితిలో ప్రభుత్వాలు ఉన్నాయని ధ్వజమెత్తారు ఇప్పటికైనా ప్రభుత్వం క్షేత్రస్థాయిలో వాస్తవాలు తెలుసుకొని రాష్ట్ర అభివృద్ధికి సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసితులను అన్ని విధాల న్యాయం చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేగ ప్రభాకర్ మాట్లాడుతూ విలీన మండలాల్లో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పట్టనట్లుగా వ్యవహరిస్తున్న ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలని తెలిపారు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించి వేలకోట్ల రూపాయల దోపిడీకి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రపన్నాయని విమర్శించారు అరకొర ప్యాకేజీ అమలు చేసి పోలవరం నిర్వాసితులను నట్టేట ముంచి జల సమాధి చేస్తారా అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు పునరావాస కేంద్రాలు కూడా పీకలలోతు ముంపులో గురవుతున్నాయని నిర్వాసితుల గోడు ప్రభుత్వాలకు పట్టదని కృష్ణ చైతన్య గలమెత్తారు ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వర్లు ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ ఏపీ గిరిజన రాష్ట్ర సమాఖ్య అధ్యక్షుడు కారంధారయ్య జిల్లా సమితి సభ్యులు ఐతా సురేష్ బాబు ఏపీ మహిళా సమాఖ్య ఏలూరు అధ్యక్షురాలు వర్క శ్యామల వేలేరుపాడు మండల కార్యదర్శి బి రాము కుక్కునూరు మండల కార్యవర్గ సభ్యులు ఎం వెంకటాచారి కుక్కునూరు సహాయ కార్యదర్శి కూరం బాబురావు కుక్కునూరు మండల కార్యదర్శి కొన్నే లక్ష్మయ్య గిరిజన సంఘం నాయకులు పాపారావు ఏ సీతారామరెడ్డి ఎస్ నాగేష్ బిక్షం తదితరులు పాల్గొన్నారు

ప్రజాభూమి
జనరల్ 14
మంగళవారం 13, జనవరి 2026

## అన్నదాన సొమ్ము స్వామివారిదే... ఎవరి సొంతం కాదు!

### ప్రైవేటు క్యూఆర్ కోడ్‌లు, వ్యక్తుల చేతుల్లో నిధులు సహించం
### మేక వెంకట ప్రతాప్ అప్పారావు స్పష్టం



**ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి స్థానిక శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో ఈ నెల 25న జరగనున్న రథసప్తమి వేడుకల సందర్భంగా భక్తులకు ఏర్పాటు చేయనున్న అన్నదాన కార్యక్రమంపై నూజివీడు మాజీ ఎమ్మెల్యే మేక వెంకట ప్రతాప్ అప్పారావు మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలతో పార్టీలకతీతంగా సమావేశం నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు. స్వామివారి పేరుతో అన్నదానం కోసం వసూలు చేసే ప్రతి రూపాయి దేవస్థానానికే చెందుతుందని, అది ఎవరి వ్యక్తిగత సొమ్ము కాదని ఆయన స్పష్టం చేశారు. అన్నదాన నిధులను వ్యక్తుల వద్ద ఉంచుకోవడం లేదా ఇతర అవసరాలకు మళ్లించడం పూర్తిగా తప్పని తెలిపారు. ప్రైవేటు వ్యక్తుల క్యూఆర్ కోడ్‌ల ద్వారా చందాలు వసూలు చేయడాన్ని సహించబోమని, దేవస్థానానికి సంబంధించిన అధికారిక క్యూఆర్ కోడ్‌లను మాత్రమే వినియోగించాలని సూచించారు. అలాగే అన్నప్రసాదానికి వసూలు చేసే ప్రతి రూపాయికి తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని అన్నారు. ఇప్పటివరకు లెక్క చూపిన సుమారు రూ.28 లక్షల 50 వేల మొత్తాన్ని రెండు మూడు రోజుల్లోనే దేవస్థానం అన్నదాన అకౌంట్లో జమ చేసి, అదే అకౌంట్ పేరుతో ఎఫ్‌డీగా ఉంచాలని సూచించారు. భవిష్యత్తులో నిత్య అన్నదానం ప్రవేశపెట్టి, సుదూర ప్రాంతాల నుంచి స్వామివారిని దర్శించుకునే భక్తులకు నిరంతరం అన్నదానం అందే లా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ నెల 25న జరగబోయే అన్నదాన కార్యక్రమాన్ని గ్రామస్తులందరూ సమిష్టిగా ముందుకు వచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమ బరులు ధ్వంసం



**ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి మండల పరిధిలో అక్రమంగా కోడిపందాల బరులు ఏర్పాటు చేయడాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఎస్సై శుభ శేఖర్ స్పష్టం చేశారు. నెక్కలం గొల్లగూడెం, అడవి నెక్కలం గ్రామాలలో నిర్వహిస్తున్న అక్రమ కోడిపందాల బరుల పై సోమవారం ఎస్సై శుభ శేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమంగా ఏర్పాటు చేసిన బరులను పూర్తిగా ధ్వంసం చేసి, సంబంధిత సామగ్రిని తొలగించారు. ప్రజల ఆరోగ్యం, శాంతి భద్రతలకు భంగం కలిగించే ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు. మండలంలో ఎక్కడైనా కోడిపందాలు, పేకాట వంటి జూదాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందిస్తే, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. గ్రామస్థులు పోలీసులకు సహకరించాలని అధికారులు కోరారు.

## జాతీయ యువజన దినోత్సవం

**ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు.**



పాలకొల్లు పట్టణ పరిధిలో గల జీవీఎస్వీఆర్ మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ నందు స్వామి వివేకానంద జయంతి వేడుకలు (జనవరి 12 )ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠ శాల ప్రధానోపాధ్యాయుడు రాయపూడి భవానీ ప్రసాద్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉక్కు కండలు, ఇనుప నరాలు, వజ్ర సంకల్పం ఉన్న యువకులే దేశానికి నిజమైన ఆస్తి అని ప్రబోధించిన గొప్ప యోగి స్వామి వివేకానందుడు అని, ఆయన పుట్టినరోజునే జాతీయ యువజన దినోత్సవం జరుపుకుంటారనీ, వివేకానందుడి జీవితం ఏకాగ్రతకు, గొప్ప ఆలోచన సరళి. ధారణ శక్తి అమోఘం. జ్ఞాపకశక్తి కి మంచి సూచిక. ప్రతి మనిషిలోనూ ఈశ్వరుడు ఉన్నాడని తెలుసుకున్నాడు, వివేకానందుని జీవితం లో గొప్ప సంఘటన 1893 లో జరిగింది, సెప్టెంబర్ 11వ తేదీన చికాగోలో జరిగిన సర్వమత సమ్మేళనం లో వివేకానందుని ప్రసంగం హిందూ మతం యొక్క ఔన్నత్యాన్ని భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటి చెప్పింది. 1899లో తన గురువు పేరట స్థాపించిన రామకృష్ణ మఠం ఈరోజు కూడా ఎన్నో సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తుందని. భారతదేశం విశ్వ గురువుగా చేసిన వ్యక్తి స్వామి వివేకానందుడు. యువకులంతా ఆయనను ఆదర్శంగా తీసుకుని భారతదేశ అభివృద్ధికి పాటుపడాలని చెప్పారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. విద్యార్థిని విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేయడమైనది.

## భోగి సందర్భంగా శోభనాచల క్షేత్రంలో ఘనంగా గోదా కళ్యాణం

**ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి**



ఏలూరు జిల్లా ఆగిరిపల్లి స్థానిక శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీనరసింహ స్వామివారి దేవస్థానంలో కన్నుల పండుగగా సాగుతున్న ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా బుధవారం భోగి సందర్భంగా స్వామివారికి, అమ్మవారికి, పరివార దేవతలకు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి సిహెచ్ సాయి తెలిపారు. సాయంత్రం గోదా కళ్యాణం ఘనంగా నిర్వహించనున్నట్లు వెల్లడిస్తూ, ఈ పూజా కార్యక్రమాలు మరియు కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు. సోమవారం 28వ పాశురం సందర్భంగా స్వామివారికి సూర్యోదయం వేళ సుప్రభాత సేవ, స్నపన, విశేష అలంకరణ, నిత్య హోమం, తిరుప్పావై పారాయణం నిర్వహించారు. అనంతరం స్వామివారికి, అమ్మవార్లకు, పరివార దేవతలకు అష్టోత్తర శతనామావళి జరిపి, ఆలయ అర్చకులు వేదాంతం శేషబాబు, గుడిపూడి అనంత కష్ట లు నీరాజన, మంత్రపుష్ప, తీర్థ గోష్టి నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందారు.

# ఆటల పోటీలు నిర్వహించడం అభినందనీయం

- విజయవంతంగా ముగిసిన సంక్రాంతి 10వ యువజన ఉత్సవాలు
- 10వ తరగతిమండల టాపర్లకు మనీ ప్రైజ్





**ప్రజా భూమి ప్రతినిధి – కుక్కునూరు**

యువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తూ శారీరక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు మరియు విద్యార్థులను ప్రోత్సహించేందుకు శ్రీ మండవరామరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సౌజ న్యంతో వారి కుమారుడు శ్యాంసుందర్ రెడ్డి సహకారంతో వ్యవసాయ కార్మిక సంఘం డివై ఎఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించడం అభినందనీయమని ఎస్సై రాజారెడ్డి అన్నారు గత నాలుగు రోజులుగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల రామ్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యతో యువత కోసం నిర్వహిస్తున్న క్రికెట్ వాలీబాల్ షటిల్ కబడ్డీ మహిళల కోసం ముగ్గుల పోటీలు లెమన్ అండ్ స్పూన్ మ్యూజికల్ చైర్ ఆటలపోటీలు సోమవారంతో ముగిశాయి ముగింపు సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ ఎర్నం సాయికిరణ్ అధ్యక్షులుగా జరిగిన బహుమతుల ప్రధాన ఉత్సవం సభలో ఎస్ఐ రాజారెడ్డి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మరియు నాగమణి మాట్లాడుతూ సంక్రాంతి పండుగను పురస్కరించుకొని యువతి యువకులు కోడిపందాలు జూదం వంటి అసాంఘిక కార్యకలాపాల వైపు వెళ్లకుండా ఉండేందుకు ఇటువంటి ఆటలు పోటీలు నిర్వహిస్తూ విద్యలో సైతం పదవ తరగతిలో మండల టాపర్స్ ను ప్రోత్సహిస్తూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ భవిష్యత్తులో మండల రామ్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో వారి కుమారుడు శ్యాంసుందర్ రెడ్డి సహకారంతో ఇటువంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయం అని కొనియాడారు అనంతరం మండలంలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన లిటిల్ స్టార్ హై స్కూల్ విద్యార్థులకు మండల ప్రథమ స్థానం కె తరుణ్ మండల ద్వితీయ స్థానం కె అన్వేష్ రాజ్ లకు నగదు ప్రోత్సాహాన్ని అందించారు ముగ్గుల పోటీలో మొదటి బహుమతి మేఘనకు ద్వితీయ బహుమతి సాయి తేజకు వాలీబాల్ మొదట బహుమతి ఆసుపాక ద్వితీయ బహుమతి మద్దిగట్ల షటిల్ మొదట బహుమతి కుక్కునూరు ద్వితీయ బహుమతి వేలేరుపాడు కబడ్డీ మొదటి బహుమతి మాధవరం ద్వితీయ బహుమతి బంజరగూడెం క్రికెట్ మొదటి బహుమతి షాకీర్ కుక్కునూరు ద్వితీయ బహుమతి మోహిద్దీన్ కుకునూర్ గిరిజన రేలా డాన్స్ ముగ్గులు లెమన్ అండ్ స్పూన్ మ్యూజికల్ చైర్ తదితర పోటీల్లో గెలుపొందిన విజేతలకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రంశెట్టి నాగేంద్రరావు జనసేన మండల అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్ మరియు జయంత్ డివైఎఫ్ఐ నాయకులు పి రమేష్ గిరిజన సంఘం మండల ఉపాధ్యక్షులు ఆనంద్ సి ఐ టి యు సీనియర్ నాయకులు మహబూబ్ పాషా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎం బాబు సుజాత న్యాయవాది సత్యవాణి కోకో కంపెనీ ఉద్యోగి ప్రదీప్ చేతుల మీదుగా బహుమతులు నగదు అందజేశారు

## జిల్లా పరిషత్ కార్యాలయంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**ప్రజా భూమి ప్రతినిధి – ఏలూరు**



జిల్లా పరిషత్ కార్యాలయంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మ శ్రీ ప్రసాద్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏలూరు శాసనసభ్యులు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బడేటి రాధాకృష్ణయ్య హాజరై వేడుకలకు మరింత శోభ చేకూర్చారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సాంప్రదాయ పద్ధతిలో ముగ్గుల పోటీలు, భోగి మంట, పిల్లలకు భోగి పళ్ళు పోయడం వంటి కార్యక్రమాలను ఏర్పాటు చేసి సంక్రాంతి పండుగ ప్రత్యేకతను అందరికీ గుర్తు చేశారు. అదేవిధంగా గంగిరెద్దులు, హరిదాసులు, కోలాటం వంటి జానపద కళారూపాలను ప్రదర్శింపజేసి పండుగ వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మలిచారు.ఈ వేడుకల్లో ఏపీ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు, కో–ఆప్షన్ సభ్యులు పెదబాబు, ఏలూరు ఏఎంసీ చైర్మన్ మావిళ్లపల్లి పార్థసారధి, జడ్పీటీసీ సభ్యులు, జిల్లా పరిషత్ అధికారులు, సిబ్బంది మరియు ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.సంక్రాంతి పండుగ సమాజంలో ఐక్యత, స్నేహభావం, ఆనందాన్ని పెంపొందించే పండుగగా నిలుస్తుందని ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మ శ్రీ ప్రసాద్ పేర్కొన్నారు. ప్రజలంతా సంప్రదాయాలను కాపాడుకుంటూ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు.

## విప్రో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**ప్రజా భూమి ప్రతినిధి – కుకునూరు**



కుక్కునూరు మండలం ఉప్పేరు గ్రామంలో ఆదివారం నాడు విప్రో కంపెనీ మరియు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కుక్కునూరు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు ఈ ముగ్గుల పోటీల్లో మండలంలోని మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు పోటాపోటీగా అత్యంత ఉత్సాహంగా జరిగిన ఈ ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ఇవ్వటం జరిగింది. మొదట బహుమతి నిమ్మల సునీత రెండవ బహుమతి అల్లాడి జ్యోతి మూడవ బహుమతి కీర్తి మరియు పదిమందికి కన్సోలేషన్ బహుమతులు పాల్గొన్న ప్రతి ఒక్కరికి సంతూర్ కంపెనీ తరఫున గిఫ్ట్ ల అందజేసినారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఏలూరు రీజియన్ చైర్మన్ ఓలేటి కృష్ణకుమార్ మరియు విప్రో కంపెనీ సేల్స్ మేనేజర్ రవికుమార్ విచ్చేశారు ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్ సమయమంతుల లక్ష్మణస్వామి వాసవి క్లబ్ రీజనల్ సెక్రెటరీ చిన్ని చంద్రమోహన్ జోన్ చైర్మన్ సోంబాబు క్లబ్ ప్రెసిడెంట్ నిరంజన్ సెక్రెటరీ కిషోర్ ట్రెజరర్ శేషు క్లబ్ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## కోడి పందాలపై ఉక్కు పాదం మోపిన ఎస్ఐ రామకృష్ణ

**ప్రజా భూమి ప్రతినిధి–కూనవరం**



మండలంలోని పర్యటన చేసిన స్థానిక ఎస్ఐ రామకృష్ణ వివరాల్లోకి వెళితే అనేక గ్రామాలలో కోడిపందాలు విస్తృతంగా జరుగుతున్నాయని సమాచారం తెలుసుకున్న ఎస్ఐ తన సిబ్బందితో దాడులు నిర్వహించగా పెద్ద ఆర్కూరు గ్రామంలో రెండు కోళ్లు నలుగురు వ్యక్తులను అలాగే 2650 రూపాయలు నగదును 5 బైకులు మూడు కోడి కత్తులు స్వాధీన చేసుకోవడం జరిగింది అలాగే అటుగా వస్తున్న మ్యాజిక్ పై అధిక జనాభా ఉండటంతో మ్యాజిక్ పై కూడా కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది అలాగే కోడి పందాల్లో దొరికిన నలుగురిపై కేసు నమోదుచేసి గతంలో కోడిపందాలు ఆడినటు వంటి14 మందిపై బైండోర్ కేసులు పెట్టినట్టు ఎస్ఐ రామకృష్ణ తెలియజేశారు ఎవరైనా నిబంధనలకు వ్యతిరేకంగా కోడిపందాలు నిర్వహించిన పేకాట ఇతర అసంఘటిత కార్యక్రమాలు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎవరికైనా సమాచారం తెలిస్తే పోలీసు వారికి తెలియజేయాలని సమాచారం చెప్పిన వారికి పేరు గోప్యంగా ఉంచబడతారని వారు తెలియజేశారు.

## ఇల్లు కాలిపోయిన వారికి ఓంకార్ ట్రస్ట్ ద్వారా చేయూత

**ప్రజా భూమి ప్రతినిధి–కూనవరం**




మండలం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని జాలారి బజార్ లో జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన వేములపల్లి రామారావు కుటుంబానికి ఓంకార్ చారిటబుల్ ట్రస్ట్ వారు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం,బియ్యం బ్యాగ్ అందజేయడం జరిగింది.ఈ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేకమందికి లేక మారుమూల గ్రామాలైన కనీసం రోడ్డు సౌకర్యం కూడా లేని నీటి మీద వెళ్లి వైద్యం చేయించుకునే ప్రాంతంలోకి వెళ్లి ఉచిత వైద్యం ఉచితముగా మందులు పంపిణీ చేసి అనేక మందికి ఆదర్శంగా నిలుస్తున్నారు ఇంకా మంచి కార్యక్రమాలు చేయాలని గ్రామంలోని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారు ఈ కార్యక్రమంలో ఓంకార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎన్.బి స్వామి ,ట్రస్ట్ మెంబర్స్ చిచ్చడి రాజేష్, మీసాల మహేంద్ర, చిచ్చడి రాజు, పూనెం సోమరాజు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీల విజేతలకు బహుమతిలు అందజేత




**ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు**

జోగాడ ఉమామహేశ్వరరావు నిర్వహిస్తున్న రాహుల్ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో రాహుల్ వృద్ధాశ్రమం ప్రాంగణంలో జరిగిన మహిళలకు ముగ్గుల పోటీలు జరిగింది..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వైసిపి పట్టణ అధ్యక్షులు కోరాడ శ్రీనివాస రావు, వైసిపి మున్సిపల్ విభాగం అధ్యక్షులు శ్రీ జోగి వెంకటేశ్వరరావు, వైసిపి ప్రచార విభాగం అధ్యక్షులు కెల్లా పెద్ది రాజు, వైసిపి చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు వీరా మల్లి కార్జునుడు, వైసిపి పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు పెచ్చేటి లక్ష్మి విమల, పైలా వరలక్ష్మి, రొక్కాల మేరీ పాల్గొన్నారు.ప్రథమ బహుమతి పావని, ద్వితీయ బహుమతి వెంపటాపు దేవి, తృతీయ బహుమతి సెగ్గ మనోజ్ఞ పొందగా పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ చీరలు బహుమతులు ఇవ్వడం జరిగింది.

## దుప్పట్లు పంపిణీ చేసిన ఏ ఎస్ పి బొడ్డు హేమంత్..



**ప్రజా భూమి ప్రతినిధి కూనవరం..**

మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఉదయభాస్కర్ కాలనీలోని 150 కుటుంబాలకు ఏ.ఎస్.పి బొట్టు హేమంత్ తుప్పట్లు పంచిపెట్టడం జరిగింది అలాగే వారితో ముఖాముఖి చర్చ గోస్ట్ ఏర్పాటుచేసి వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు అలాగే మీ పిల్లలు చదువులో ముందు ఉండే విధంగా చూసుకోవాలని పోలవరం డబ్బులు అందరికీ అంది ఉంటే ఆ డబ్బుల్ని జాగ్రత్త చేసుకొని మీ పిల్లల భవిష్యత్తుకు ఉపయోగపడే విధంగా చూసుకోవాలని అసంఘటత కార్యక్రమాలకు దూరంగా ఉండాలని మద్యం గంజాయి వాటికి మీ కుటుంబం సభ్యులను దూరంగా ఉంచాలని ఎటువంటి సమస్య ఉన్న మీకు చెరువా లో మా పోలీస్ ఉంది మా సిబ్బంది ఎప్పుడూ ఉంటారని వారికి మీ సమాచారం అందించవచ్చని వారు వెంటనే స్పందించి మీ సమస్యను తీర్చే విధంగా చూస్తారని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ రామకృష్ణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రామచంద్రపురానికి సంక్రాంతి శోభ.

### కోనసీమ సంక్రాంతి ఉత్సవ్ సంబరాలకు సర్వం సిద్ధం.

**ప్రజాభూమి ప్రతినిధి –రామచంద్రపురం**

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురంలో వి ఎస్ ఎమ్ కళాశాల వేదికగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 13 నుంచి 15 వ తేదీ వరకు నిర్వహించనున్న కోనసీమ సంక్రాంతి ఉత్సవ్–2026 మహోత్సవాల ఏర్పాట్లు పూర్తయ్యాయి.మూడు రోజులపాటు నిర్వహించనున్న సంక్రాంతి సంబరాలు భారీ స్థాయిలో అత్యంత వైభవంగా జరగనున్నాయి. వి ఎస్ఎమ్ కళాశాల ప్రాంగణాన్ని మన సుభాష్–మన రామచంద్రపురం గా ప్రత్యేకంగా అలంకరించారు. గ్రామీణ వాతావరణం ప్రతిబింబించేలా చేసిన ఏర్పాట్లు ప్రత్యేకంగా వీనుల విందు చేయనున్నాయి. భారతీయ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా అక్కడ నిర్మించిన తాత్కాలిక కట్టడాలు రామచంద్రపురం రాజు గారి కోట, వెంకటేశ్వర స్వామి ఆలయం, శివాలయం, పూరేగుడిసెలు, మండువా లోగిలి, వరిచేలు, కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ నమూనా, కోటిపల్లి ముక్తేశ్వరం రోడ్డు బ్రిడ్జి నమూనా తదితర సెట్టింగ్లు సూపర్‌లు నాకట్టుకునేలా నిర్మించారు. నేటి తరానికి మన సంప్రదాయాలు కళ్లకు కట్టేలా ప్రతిబింబిస్తున్నాయి. మూడు రోజులపాటు సంక్రాంతి సంబరాలు చూపరులను అలరించనున్నాయి

**ఇవే సాంస్కృతిక కార్యక్రమాలు**

మూడు రోజుల కోనసీమ సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు జనవరి 13న సంక్రాంతి పేరు చెప్పగానే గుర్తుకు వచ్చే భోగి మంటలు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, జానపద గీతాలాపనలు,





నృత్యాలు, తప్పెట గుళ్లు, గరగు నృత్యాలు, లంబాడ నృత్యం, డప్పులు, కూచిపూడి, భరత నాట్యం తదితర శాస్త్రీయ నాట్య ప్రదర్శనలు, కోలాటాలు ఏర్పాటు చేశారు. రెండో రోజు జనవరి 14 న నృత్య పోటీలు, కల్చరల్ డాన్స్‌లు, స్కిట్స్, మ్యాజిక్ షో లు ఏర్పాటు చేశారు. అదేరోజు సాయంత్రం జీ తెలుగు సరిగమప విజేత యశస్వి కొండేపూడి లైవ్ మ్యూజిక్ కాన్సెర్ట్ ఏర్పాటు చేశారు.అలాగే చివరి రోజు జనవరి 15 న ఉదయం వంట పోటీలు, మెగా హౌసి ఏర్పాటు చేశారు. సాయంత్రం జబర్దస్త్ – హైపర్ ఆది టీం ప్రేక్షకులను అలరించనున్నారు. “ఢీ “ అభి మాస్టర్ ,భూమికలు తమ నృత్య ప్రదర్శనలతో అలరిస్తారు. అనంతరం మంత్రి సుభాష్, అమలాపురం ఎంపీ హరీష్ మాథుర్ ల సందేశం అనంతరం పలు పోటీల్లో విజేతలైన వారికి బహుమతుల ప్రధానం సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, మంత్రి సుభాష్, ఎంపీ హరీష్ చేతుల మీదుగా జరుగుతుంది.